ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
12-12-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 312, పేజీలు : 12 వెల : 6.50

20న 'యువగళం' జైత్రయాత్ర విజయోత్సవం 3లో

తెలుగు రాష్ట్రాలనుంచి శబరిమలైకి ప్రత్యేక రైళ్లు

### మంగళగిరి వైఎస్సార్సీ ఎమ్మెల్యే
## ఆర్కే రాజీనామా
### ఇంకా ఆమోదించలేదన్న స్పీకర్ తమ్మినేని



**విజయవాడ,డిసెంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** అధికార పార్టీకి చెందిన మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ళ రామకృష్ణారెడ్డి (ఆర్కే) రాజీనామా చేసారు.అధికార వైకాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసారు.ఆర్కే రాజీనామా వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో పెనుసంచలనంగా మారింది.గత కొంత కాలంనుంచి క్రీయాశీలక రాజకీయాలకుదూరంగా ఉంటున్నారు. దాంతో ఆయన పార్టీకి దూరమవుతున్నట్లు ప్రచారం జరిగినా వాటిని ఆర్కే ఖండించారు.ఈ నేపథ్యంలో ఆయన ఎమ్మెల్యే పదవికి సోమవారం రాజీనామా చేసి అధికార పార్టీ వర్గాలకు షాకిచ్చారు.ఎమ్మెల్యే పదవితో పాటు వైకాంగ్రెస్‌కు ఆయన రాజీనామా చేసారు. శాసనసభ్యత్వానికి తన రాజీనామాను ఆళ్ళ రామకృష్ణారెడ్డి శాసనసభాపతి కార్యాలయానికి వెళ్లి సభాపతి కార్యదర్శికి ఆ లేఖను అందజేసారు.వైకాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా ఇటీవల గంజి చిరంజీవికి పార్టీ బాధ్యతలను అప్పగించింది.2019లో అప్పటి రాష్ట్రమంత్రి టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌పై ఆర్కే విజయం సాధించారు.అప్పట్లో ఆయనకు మంత్రి పదవి లభిస్తోందని ఆర్కే ఆశపడ్డారు. ఈ క్రమంలో ఆయన పార్టీకార్యకలపాలకు దూరంగా ఉంటున్నారు. సిఎం జగన్‌కు అత్యంత సన్నిహితునిగా ఉండే గంజి చిరంజీవికి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించడంతో ≫2

### గాజువాక వైఎస్సార్సీ ఇన్‌ఛార్జి
## టి దేవన్‌రెడ్డి కూడా రాజీనామా

**గాజువాక, డిసెంబరు 11, ప్రభాతవార్త:** గాజువాకలో వైఎస్సార్సీకి భారీ షాక్ తగిలింది. విశాఖ జిల్లాలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తనయుడు, నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి తన పదవికి, పార్టీకి సోమవారం రాజీనామా చేసారు. దీంతో ఇన్నేళ్లుగా పార్టీ అభివృద్ధికి కృషి చేసిన తనను కాదని అధిష్ఠానం మరొకరికి గాజువాక సీటు కేటాయించినట్లు సంకేతం రావడంతో రాజీనామా చేసినట్లు దేవన్‌రెడ్డి తెలిపారు. 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఇక్కడ నుంచి పోటీచేసిన జనసేన పార్టీ అధ్యక్షుడు, హీరో పవన్ కళ్యాణ్‌పై నాగిరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆ ఎన్నికలలో నాగిరెడ్డికి 75,292 ఓట్లు రాగా, పవన్ కళ్యాణ్‌కు 58,539 ఓట్లు పోలయ్యాయి. దీంతో పవన్‌పై నాగిరెడ్డి సుమారు 17వేల పైచిలుకు ఓట్లమెజార్టీతో నాగిరెడి గెలిచారు. విశాఖ వైఎస్సార్సీలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కీలకమైననాయకుడు. అంతేకాకుండా జనసేనపార్టీ అధి ≫2



## ఆర్టికల్ 370 రద్దు సరైనదే

- కేంద్ర ఉత్తర్వులను సమర్థించిన ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం
- జమ్ము-కాశ్మీర్‌పై కేంద్రం నిర్ణయాన్ని సవాల్ చేయలేం
- ఆ రాష్ట్రం కూడా దేశంలో అంతర్భాగమే: సిజెఐ చంద్రచూడ్
- వచ్చే సెప్టెంబర్‌లోగా జమ్ము, కశ్మీర్, లడఖ్‌లో ఎన్నికలు జరపాలని ఆదేశం
- కేంద్రం తీసుకునే ప్రతి చర్యను వ్యతిరేకించడం సబబు కాదని హితవు

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** జమ్ముకాశ్మీర్‌కు సంబంధించి రాజ్యాంగంలోని 370వ అధికరణం రద్దుచేయం రాజ్యాంగ బద్ధమేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చీఫ్‌జస్టిస్ డా.డివై చంద్రచూడ్ అధ్యక్షతన ఉన్న ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం రాష్ట్రపతి ఆగస్టు 2019లో జారీచేసిన ఉత్తర్వులు రాజ్యాంగపరిధిలో ఉన్నవేనని అన్నారు. 370వ అధికరణం రద్దును సవాల్ చేస్తూ దాఖలయిన పిటిషన్లను విచారించిన ధర్మాసనం పిటిషనర్ల వాదనను తోసిపుచ్చింది. జమ్ముకాశ్మీర్‌పై కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్‌చేయలేమని, భారత్‌లో విలీనం తర్వాత జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక సార్వభౌమాధికారం లేదని, అప్పట్లో యుద్ధపరిస్థితుల దృష్ట్యా 370వ అధికరణాన్ని ప్రవేశపెట్టారు. అది తాత్కాలిక ఏర్పాటుమాత్రమే కానీ శాశ్వతం కాదని దాన్ని రద్దుచేసే అధికారం రాష్ట్రపతికి ఉందని,హక్కుల విషయంలో జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేకత ఏమీ లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. మిగిలిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో కూడా ఆ రాష్ట్రం సమానమే, 370వ అధికరణంలోని ఒకటవ అంశం ప్రకారం జమ్ముకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమేనని ఛీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ తీర్పును వెలువరించారు. అంతేకాకుండా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో ≫2

### అది ప్రజల ఐక్యతను ప్రతిధ్వనించే తీర్పు - ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమేనంటూ సర్వోన్నత న్యాయస్థానం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై ప్రధాని నరేంద్రమోడీ ≫2



సోమవారం 'లా నేస్తం' నిధులను బటన్ నొక్కి విడుదల చేస్తున్న సిఎం జగన్

## లాయర్లకు సర్కార్ అండ

### 'లా'నేస్తం నిధులు విడుదల చేసిన సిఎం జగన్
### రాష్ట్ర వ్యాప్తంగా 2807 జూ. లాయర్లకు రూ. 7.99 కోట్లు విడుదల

**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్త ప్రతినిధి:** పేదలను సామాజికంగా,ఆర్థికంగా అణచివేయాలని ప్రయత్నిస్తున్న పెత్తందారులకు దుశ్చర్యలకు చట్టపరంగా,రాజ్యాంగపరంగా రక్షణ కల్పించేందుకు న్యాయవాదులు అండగా నిలవాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.."లా నేస్తం" కార్యక్రమం కింద ప్రభుత్వం న్యాయవాదులకు అండగా నిలబడుతుంది.రాష్ట్ర వ్యాప్తంగా 2,677 మంది అర్హులైన జూనియర్ న్యాయవాదులకు లబ్దిని కలిగించారు.వారి తన పాదయాత్ర సమయంలో వాగ్దానం చేసిన మేరకు జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.5000 చొప్పున ఉపకారవేతనంగా ఇస్తున్నారు.జూలై2023 నుంచి డిసెంబరు వరకు వారికి ఆరునెలలకు రూ.30వేలు చొప్పున ఆర్థిక సహాయం సోమవారం సిఎం జగన్ విడుదల చేసారు. తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయం నుంచి బటన్ నొక్కి ఇందుకు సంబంధించిన మొత్తాలను జూనియర్ న్యాయవాదుల ఖాతాలకు జమ చేసారు.మొత్తం రూ.7,98,95,000ల మొత్తాన్ని వర్చువల్‌గా లబ్దిదారుల ఖాతాల్లో జమచేసారు. ఇందుకు సంబంధించిన నగదు మొత్తానికిగాను భారీ నకలు చెక్కును సిఎం జగన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ కొత్తగా న్యాయ శాస్త్రంలో పట్టభద్రులైన యువ న్యాయవాదులు వృత్తిలో మూడేళ్ల పాటు నిలదొక్కుకునే విధంగా 'లా నేస్తం"అమలు చేస్తున్నామన్నారు. వారికి నెలకు రూ.అయిదువేల చొప్పున ఏడాది రూ.60వేలు ఇస్తున్నామన్నారు.

2,807మంది అడ్వకేట్‌లకు రూ.7,98.95,000ల మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు.న్యాయవాద విద్య కోర్సు పూర్తి చేసిన, మొదటి మూడు సంవత్సరాల్లో ప్రాక్టీసు పరంగా నిలదొక్కుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ పరిస్ధితుల్లో వారి కాళ్ల మీద వాళ్లు నిలబడేందుకు, వారికి తోడుగా నిలుస్తూ ప్రతి నెలా రూ.5వేలు, ఏడాదిలో రూ.60వేలు ఇస్తున్నామన్నారు. మూడేళ్లలో ఇలా ఒక్కొక్కరికి రూ.1.8లక్షలు ఇస్తున్నామన్నారు. దీని వల్ల వృత్తిలో వాళ్లు నిలదొక్కుకుంటారన్నారు.జీవితంలో ముందుకు వెళ్తారన్న నమ్మకం తమదన్నారు. ఇప్పటి వరకు 6,069 మందికి మేలు చేసామన్నారు.తమ ప్రభుత్వపాలనలో గత నాలుగన్నరేళ్ల మొత్ _ంగా రూ.49.51 కోట్లు జూనియర్ లాయర్లకు ఇచ్చామన్నారు. ఇటువంటి పథకం,ఇలాంటి ఆలోచన దేశంలో ఏ రాష్ట్రంలో లేదన్నారు.కేవలం మనరాష్ట్రంలో మాత్రమే జరుగుతుందన్నారు.

అడ్వకేట్లకు మంచి జరగాలనే ఉద్దేశంతో రూ.100 కోట్లతో ఇప్పటికు న్యాయవాదుల సంక్షేమ ట్రస్టును పెట్టడం జరిగిందన్నారు,ఈ ఫండ్ నుంచి రూ.25 కోట్లు సాయం చేయడం జరిగిందని వివరించారు. న్యాయవాదులకు రాష్ట్ర ప్రభుత్వం తోడుగా నిలిచిందన్నారు,మెడిక్లెయిం కానీ,ఇతరత్రా అవసరాలకు రుణాలు కావొచ్చన్నారు. ఈ ఫండ్ నుంచి రూ.25కోట్ల సహాయం చేయడం జరిగిందన్నారు. న్యాయవాదులకు రాష్ట్ర ప్రభుత్వం తోడుగా నిలిచింది. ప్రభుత్వం తరపు నుంచి న్యాయవాదులను కోరేదొక్కటే,జూనియర్లుగా ఉన్న న్యాయవాదులకు దీని వల్ల మంచి జరిగితే, వీరు స్థిరపడ్డాక ఇదే మమకారం వీళ్ల పేదల పట్ల చూపిస్తారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసారన్నారు.ఒక ≫2



### మధ్యప్రదేశ్ సిఎంగా
## మోహన్ యాదవ్
### రెండు వారాల ఉత్కంఠకు తెర

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** మధ్యప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రిగా మోహన్‌యాదవ్‌ను బిజెపి కేంద్ర పరిశీలకుల సిఫారసుల మేరకు పార్టీ అధిష్ఠానం ఎంపిక చేసింది. ప్రత్యర్థి పార్టీ కాంగ్రెస్‌ను ఓడించి బిజెపి మళ్లీ అధికారాన్ని నిలుపుకుని రెండు వారాలకుపైగా అయింది. గత ప్రభుత్వ హయాంలో ఉన్నత విద్యాశాఖ మంత్రిగా ఉన్న మోహన్‌యాదవ్ ఉజ్జయిని దక్షిణ నియోజకవర్గం నుంచి గెలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను పార్టీలో ఓ సామాన్య కార్యకర్తనని, తనకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చినందుకు అధిష్టాన వర్గానికి కృతజ్ఞతలు తెయజేస్తున్నానని అన్నారు. అలాగే డిప్యూటీ సిఎంలుగా జగదీశ్ దియోర, రాజేశ్ శుక్లా పేర్లను బిజెపి పేర్కొన్నది. మల్హాగడ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జగదీశ్ డియోర 60వేల ఓట్ల మెజారిటీతో, రెవా ≫2

### విశాఖకు క్యాంప్ ఆఫీసులపై
## నేడు విచారణ

**విజయవాడ,డిసెంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖకు మజిలీ కార్యాలయాల ముసుగులో ప్రభుత్వ కార్యాలయాలను తరలించే అంశంపై హైకోర్టు అమరావతి ప్రాంతానికి చెందిన కొందరు రైతులు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది.ప్రభుత్వ మజిలీ కార్యాలయాల తరలింపుపై స్టే ఇవ్వాలని అమరావతి రైతుల తరపున న్యాయవాదులు హైకోర్టును కోరారు.ఈ పిటిషన్‌పై ప్రభుత్వం తరపున అడ్వోకేట్ జనరల్ రామ్ తీవ్రఅభ్యంతర చెప్పారు.పిటిషన్‌కు విచారణ అర్హత లేదన్నారు.రోస్టర్ ప్రకారం బెంచ్‌ముందుకు పిటిషన్ వచ్చిందని హైకోర్టు న్యాయమూర్తి తెలిపారు.విచారించిన తరువాతే ఆదేశాలు జారీచేసామని న్యాయమూర్తి తెలిపారు.దానిపై మధ్యంతర పిటిషన్ వేసుకోవచ్చునని చూసించారు.రాజధాని వ్యవహారాలను విచారించే త్రిసభ్య ధర్మాసనం,పాలనాపరంగా ఏంచేయాలనే అంశంపై ప్రభుత్వమే ఆలోచించుకోవా లన్నారు. ఒకవేళ ఇందుకు సంబంధించి ఎటువంటి ఆదేశాలు ఇవ్వకపోతే తానే విచారిస్తాని హైకోర్టు న్యాయమూర్తి సూచించారు.ప్రభుత్వం తరపు నుంచి రాజధానిని తరలించడం జరుగదని,కేవలం మజిలీ కార్యాలయాలు ఏర్పాటవుతాయన్నారు,ఒక వేళ రాజధానిని తరలించాలనుకుంటే ఆ దిశలో ప్రభుత్వం ఆదేశాల తీసుకోవాలని హైకోర్టు ప్రభుత్వం న్యామవాదికి ఆదేశించింది.దీంతో కేసు విచారణను హైకోర్టు 12కు వాయిదా వేసింది.



### 23నుంచి 8 రోజులు
## వైకుంఠద్వార దర్శనం
### ఎలాంటి సిఫార్సులు చెల్లవన్న టిటిడి

**తిరుమల, డిసెంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ ఏడాది కూడా పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు టిటిడి ఏర్పాట్లు చేస్తోంది. ధనుర్మాసంలో ఏకాదశి ఘడియలు వైకుంఠ ఏకాదశిగా వైష్ణవాలయాలలో అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఈఏడాది డిసెంబరు 23వతేదీ శనివారం వైకుంఠ ఏకాదశి, 24న ఆదివారం వైకుంఠద్వాదశి ఘడియలతో బాటు అదనంగా మరో ఎనిమిదిరోజులు పవిత్రమైన మోక్షమార్గం "వైకుంఠద్వారం"తెరచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. ఇందుకోసం 22వతేదీ శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత తిరుమలేశుని ఆలయంలో పవిత్రమైన వైకుంఠ ద్వారాలను ఆగమోక్తంగా ఆలయ అర్చకులు తెరిచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాజ్యాంగ పరిధిలోని ప్రముఖులను, విఐపిలను అనుమతినిస్తారు. ఉదయం 5గంటల నుండి సామాన్య భక్తులకు మోక్షమార్గంలో మూలవిరాట్టుతో బాటు వైకుంఠద్వారం దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ≫2

## మళ్లీ 'అన్న క్యాంటీన్లు'!



సోమవారం మూడువేల కి.మీ. మైలురాయి చేరుకున్న లోకేష్ వెంట బ్రాహ్మణి, దేవాన్ష్, మోక్షజ్ఞ

### అధికారంలోకి రాగానే ప్రారంభిస్తామన్న లోకేష్
### 'యువగళం' 3వేల కి.మీ పైలాన్ ప్రారంభం
### యువతకు స్థానికంగా ఉద్యోగాలిస్తామని హామీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబరు 11, ప్రభాతవార్త :** తుని నియోజకవర్గం తేటగుంట విడిది కేంద్రం నుండి 219వ రోజు యువగళం పాదయాత్రను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించారు. చారిత్రాత్మక మైలురాయి మూడు వేల కిలోమీటర్లు అధిగమించిన చారిత్రాత్మక ఘట్టానికి గుర్తుగా తుని యనమల గెస్ట్ హౌస్ వద్ద పైలాన్‌ను యువనేత లోకేష్, బ్రాహ్మణి, దేవాన్ష్, మోక్షజ్ఞ, భరత్, సీనియర్ టిడిపి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం లోకేష్‌తో కలిసి కుటుంబ సభ్యులు నారా బ్రాహ్మణి, దేవాన్ష్, మోక్షజ్ఞ, భరత్ యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు. దీంతో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉత్సాహంతో ముందుకు సాగారు. చారిత్రాత్మక మైలురాయి చేరుకున్న సందర్భంగా ఆనందంతో యువగళం బృందాలు కేరింతలు కొట్టారు. దీంతో జాతీయ రహదారిపై తునినియోజకవర్గం తేటగుంట వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

వైఎస్సార్సీ ప్రభుత్వం కల్పించిన అన్ని అడ్డంకులను అధిగమిస్తూ ప్రజలే సైన్యంగా యువగళం పాదయాత్ర 3వేలు కి.మీ మైలురాయికి చేరింది. తుని నియోజకవర్గం తేటగుంట పంచాయతీలో ఈ మజిలీకి గుర్తుగా వెఎస్సార్సీ సర్కారు మూసేసిన పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లు, మళ్లీ ప్రారంభిస్తామని హామీ ఇస్తూ శిలాఫలకం ఆవిష్కరించాను అని నారా లోకేష్ ప్రకటించారు. తేటగుంట పద్మనాభ పంక్షన్ హాలు వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక వైద్య సంఘాల సమాఖ్య ప్రతినిధులు (ఆర్ఎంపి డాక్టర్లు) యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆర్ఎంపి డాక్టర్లను కమ్యూనిటీ పారామెడిక్స్‌గా గుర్తిస్తూ 2017లో టిడిపి ప్రభుత్వం జీఓ నెంబర్ 465ను విడుదల చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ జీఓను అమలు చేయడం లేదని తెలిపారు. అధికారంలోకి వచ్చాక ఆర్ఎంపిలకు జీఓ 465ను అమలుచేయాలని కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్స్‌గా వైద్య,ఆరోగ్య శాఖలో ≫2

### క్రిమినల్ చట్టాల సవరణ బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం 9లో

### 23 నుంచి గుంటూరులో
## నంది నాటకోత్సవాలు

### వైఎస్సార్ పురస్కారానికి రూ.5లక్షలు నగదు, ప్రతిమ
### ఎన్టీఆర్ రంగస్థల పురస్కారానికి రూ.1.50లక్షల నగదు బహుమతి
### దరఖాస్తుల గడువు ఈ నెల 20వరకు పొడిగింపు: ఛైర్మన్ పోసాని



**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** రంగస్థలానికి పూర్వ వైభవం తీసుకొచ్చేలా ఆంధ్రప్రదేశ్‌లో నంది నాటకోత్సవాలు గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞానమందిరం (బలిజేపల్లి లక్ష్మీకాంతం)లో డిసెంబర్23 నుంచి 29వరకు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర చలనచిత్ర టివి, నాటకరంగం అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పోసాని కృష్ణ మురళి తెలిపారు. సోమవారం విజయవాడ ఆర్టీసీ కాన్ఫరెన్స్ హాలులో నంది అవార్డుల తుది పోటీల న్యాయనిర్ణేతల సమక్షంలో 22వనంది నాటకోత్సవం-2022కు సంబంధించిన వివరాలను పోసానికృష్ణమురళి మీడియాకు వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు నాటక రంగ విస్తరణకు ఎనలేని ప్రోత్సాహం అందించిందని తెలిపారు.నంది నాటకోత్సవాల్లో భాగంగా 115 ప్రదర్శనలకుగాను రాష్ట్రంనలుమూలల నుండి పద్య,.సాంఘిక నాటకాలు,నాటిలు,బాలల నాటిక, కళాశాల, విశ్వవిద్యాలయం నాటిక(ప్లేలెట్స్) అనే ఐదు విభాగాల్లో ఎంపిక చేసిన 38 నాటక సమాజాలు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయన్నారు. ఆయా విభాగాల్లో కలిపిమొత్తం 74 అవార్డులను ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.పూర్తి పార్శదర్శకంగా నంది అవార్డుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించినట్లు పోసాని కృష్ణమురళి స్పష్టం చేసారు. తెలుగు నాటక రంగం దేదీప్యమానం వెలగాలని, రంగస్థలానికి పూనర్వైభవం తీసుకునిరావాలన్న సత్సంకల్పంతో నంది నాటకోత్సవాలను ప్రతిష్టాత్మకంగా పారదర్శకంగా తీసుకురావాలన్న నిర్వహించేందుకు ప్రభుత్వం సంకల్పించిందని పోసాని తెలిపారు.

ఎంట్రీలు ప్రాథమిక ఎంపిక ఈ ఏడాది సెప్టెంబరు 6-18 మధ్య జరిగిందని, ఫలితాలను సంస్థ 19న వెల్లడించనుందని పేర్కొన్నారు.మూడు న్యాయనిర్ణేతలు బృందాల పోటీల్లో పాల్గొనడానికి ముందు వచ్చిన నాటక సమాజాల వద్దకు వెళ్లి వాళ్ల ప్రదర్శనలు తిలకించి ఎంపిక చేసాయన్నారు.

వీటిలో పద్యనాటకాల్లో 26కుగాను 10,సాంఘిక నాటకాల్లో 22కుగాను ఆరు, సాంఘిక నాటికల్లో 49కుగాను 12,కాలేజీ,విశ్వవిద్యాలయాల స్థాయిలో 9కుగాను 5,బాలల విభాగాల్లో 9కుగాను 5ఎంపిక చేయడం జరిగిందన్నారు.వారం రోజుల పోటీల్లో తుది ఎంపిక కోసం సంబంధిత సమాజాల సంస్థల ఛైర్మన్ సమక్షంలో జరిగిన 'లాటరీ'లో పాల్గొన్న అనంతరం ప్రదర్శనల షెడ్యూల్‌ను సంస్థ ఖరారు చేసిందన్నారు. ప్రతి రోజు ≫2




సోమవారం లా నేస్తం నమూనా చెక్కును విడుదల చేస్తున్న సిఎం జగన్

# లాయర్లకు సర్కార్ అండ

అన్నారు. ఒక స్నేహితుడిగా వారి దగ్గరనుంచి ఆశిస్తున్నది ఇదేనన్నారు. దీన్ని ఎప్పుడు మరిచిపోవద్దని సిఎం జగన్మోహన్‌రెడ్డి కోరారు. వ్యవస్థలో అన్యాయానికి గురవుతున్న వారి పక్షాన నిలవాలన్నారు. పేదలకు అవసరమైన విద్య, వైద్యం, ఉపాధి, నివాసం మనం కల్పించాలన్నారు. ఈ లక్ష్యంతో వేసే పనులకు కొందరు ఇబ్బంది కలిగించాలని ప్రయత్నిస్తారు. వారు పెత్తందారులై బాగుపడాలనే ఆశతో ఉంటారన్నారు. ఈ క్రమంలో న్యాయవాదులు వారికి అండగా నిలవాలన్నారు. వృత్తిరంగంలో రాణించేందుకు ఆయా ప్రాధాన్యతా రంగాల్లోని యువతకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. విద్యను పూర్తి చేసిన వెంటనే ఉపాధి కల్పించే విధంగా ఇతర విద్యాకోర్సుల వారికి అండించేందుకు అనేక చర్యలు చేపట్టిదన్నారు. ఉపాధి, ఉద్యోగ రంగాల్లో అనేక అవకాశాలను తాము అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. నైపుణ్యాభివృద్ధిరంగంలో అందరికి తాము శిక్షణను అందిస్తున్నామన్నారు. ప్రతి యువకుడు తమ సృజనాత్మక శక్తి, స్వయం ప్రతిభతో రాణించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రపంచస్థాయి విద్యను పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. న్యాయవాదులకు ప్రాక్టీస్‌లో రాణించుకు అధ్యయనం, అవగాహన అవసరమన్నారు. ఇందుకు వీలుగా వారు నిలద్రొక్కుకునేందుకు ప్రభుత్వం సహాయకారిగా నిలుస్తుందన్నారు. న్యాయవాదులు సామాజికంగా అణగారిన వర్గాలకు అండగా నిలవాలని సిఎం జగన్ పలు పర్యాయాలు విజ్ఞప్తి చేసారు. వైఎస్సార్ లా నేస్తం పథకానికి సంబంధించి ఎటువంటి ఇబ్బందులున్నా టోల్‌ఫ్రీ నెంబరు 1902కు ఫోన్ చేసే సమాచారం అందించవచ్చునన్నారు. మరింత సమర్ధవంతంగా ఈ పథకాన్ని వర్తింపజేసే విధంగా ఏకకాలంలో యువ న్యాయవాదులు పెద్ద మొత్తం సొమ్మును అందుకుని వారి అవసరాలు తీర్చిదిద్దేందుకు మరింత ఉపయోగపడే విధంగా రూపొందించామన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒక సారి మీ జగనన్న ప్రభుత్వం బటన్ నొక్కి లబ్ధిని అందిస్తున్నందున అంశాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే యువన్యాయవాదులు సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. అందులోనే బ్యాంకు ఖాతా, ఆధార్ నెంబర్లను ఇవ్వా. విద్యార్హత ధృవీకరణ పత్రాలను జతపర్చాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, న్యాయశాఖ కార్యదర్శి జి.సత్యప్రభాకరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గుంటూరులో నంది నాటకోత్సవాలు

ఉదయం 9.30గంటల నుంచి రాత్రి 10గంటల వరకు నాటక ప్రదర్శనలు జరుగుతాయని తెలిపారు. 5 విభాగాల్లో స్వర్ణ, రజత, కాంస్య నంది బహుమతుల కోసం జరిగే పోటీల్లో ఒక్కోదానిలో ముగ్గురు చొప్పున మొత్తం 15 మంది న్యాయనిర్ణేతలు ఈ తుది ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేస్తారని పోసాని తెలిపారు. ఎన్టీఆర్ రంగస్థల, డాక్టర్ వైఎస్సార్ రంగస్థల పురస్కారాలకు దరఖాస్తుల గడువును ఈ నెల 20వరకు పొడిగించినట్లు సమాచార, పౌరసంబందాల శాఖ కమీషనర్, చలనచిత్ర, టీవీ, నాటకరంగ అభివృద్ధి సంస్థ ఎక్స్ అఫీషియో కార్యదర్శి, ఎండీ తుమ్మా విజయకుమార్‌రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ రంగస్థల పురస్కారం పేరిట రూ.1,50,00నగదు అవార్డును వ్యక్తిగత స్థాయిలో విశేష కృషిచేసిన నటులు, కళాకారులకు అందజేస్తామన్నారు. కళారంగంలో సమిష్టి కృషి(టీమ్) చేసిన సమాజాలు, పరిషత్తులకు రూ.5లక్షల నగదు, వైఎస్సార్ ప్రతిమ మెమోంటో అందిస్తామన్నారు.

# రద్దు సరైనదే

తాము జోక్యంచేసుకోలేమని స్పష్టంచేసింది. ధర్మాసనంలోని ఐదుగురు న్యాయమూర్తులుమూడు విభిన్న తీర్పులు వెలువరించారు. దీనితో రాజ్యాంగ ధర్మాసనంలోనే విభిన్న తీర్పులు వెల్లడి అయినట్లు యింది. 370వ అధికరణం రద్దుపై కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ భారత్‌లో అంతర్భాగం అయిపుడు ప్రత్యేక హక్కులు ఉండవని స్పష్టంచేసింది. ఆరోజు ఉన్న ప్రత్యేకపరిస్థితులు, యుద్ధం కారణంగా 370వ అధికరణాన్ని తీసుకురావాల్సి వచ్చిందని పేర్కొంది. తాత్కాలిక అవసరాలకోసమే 370వ అధికరణాన్ని ప్రవేశపెట్టారని ఈసందర్భంగా సుప్రీంకోర్టు వెల్లడించింది. కేంద్రం తీసుకునే ప్రతిచర్యను సవాలోచేయకూడదని 370వ అధికరణం రద్దును వ్యతిరేకించే పక్షాలకు హితవు పలికింది. ఈసందర్భంగా 370వ అధికరణం రద్దుచేసేనిర్ణయాన్ని సరైనదేనని వెల్లడించింది. బెంచ్‌పై చంద్రచూడ్‌తోపాటు జస్టిస్ సంజయ్ కిషన్‌కౌల్, జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ సూర్యకాంత్‌లు ఉన్నారు. 16 రోజులపాటు సుదీర్ఘ విచారణచేసిన తర్వాత సుప్రీం కోర్టు తన తీర్పును గత సెప్టెంబరు ఐదో తేదీ రిజర్వులో ఉంచింది. పిటిషనర్లు 370వ అధికరణం ఏకపక్షంగా రద్దుచేయడానికి వీలులేదని, ఎన్నికైన అసెంబ్లీకిఅధికారాలుంటాయని, 1957లో జమ్మూకాశ్మీర్ శాసన వ్యవస్థను రద్దుచేసారని వాదించారు. గడచిన నాలుగేళ్లుగా రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి కొనసాగుతోందని ప్రభుత్వం వాదించింది. ఉగ్రమూలాలను ఏరివేయడంతోపాటు అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలతో సమాన అభివృద్ధిని కాంక్షించడం కోసమే అధికరణం రద్దు జరిగిందని కేంద్రం వాదించింది.

**సెప్టెంబరులోపు ఎన్నికలు**

ఐదుగురు సభ్యుల ధర్మాసనం జమ్మూకాశ్మీర్‌కు వచ్చే ఏడాది సెప్టెంబరు 30వ తేదీలోపు ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. 2019 ఆగస్టులో అధికరణం రద్దయి, రెండు కేంద్రపాలితప్రాంతాలుగా ఆవిర్భవించాయని, పరిస్థితులు చక్కబడుతున్నక్రమంలో అక్కడ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని సుప్రీం ఆదేశించింది. ఐదుగురుసభ్యుల ధర్మాసనం ఎదుట కేంద్రం తన వాదనలు వినిపించింది. న్యాయపరమైన వ్యవస్థపరిధిలోనే నిర్ణయాలు తీసుకున్నామని, జమ్మూకాశ్మీర్‌జనజీవన స్రవంతిలో కలవాలని, ఉగ్రవాదం నిర్మూలనద్వారా శాంతి వాతావరణం కల్పించేందుకే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 2019లో పిడిపి బిజెపి కూటమి సంకీర్ణ ప్రభుత్వం రద్దయిన తర్వాతనే జమ్ముకాశ్మీర్‌కు నిర్దేశించిన 370వ అధికరణాన్ని కేంద్రం రద్దుచేసింది.

**హక్కుల ఉల్లంఘనపైనా దర్యాప్తు జరగాలి**

370వ అధికరణం రద్దు అంశంపై రాజ్యాంగ ధర్మాసనం మొత్తంమూడు తీర్పులు వెలువరించింది. చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ గవాయి, జస్టిస్‌సూర్యకాంత్‌లు కలిసి ఒక తీర్పు వెలువరించగా, జస్టిస్ సంజయ్‌కిషన్‌కౌల్, జస్టిస్ సంజీవ్ ఖన్నా మరో రెండుతీర్పులు వెలువరించారు. జస్టిస్ కౌల్ తన తీర్పును వెలువరిస్తూ జమ్మూకాశ్మీర్‌లో చోటుచేసుకున్న మానవ హక్కుల ఉల్లంఘనలపైనా దర్యాప్తు జరగాలన్నారు. ఇందుకోసం ఒక కమిటీని ఏర్పాటుచేయాలని 1980 నుంచి జమ్మూకాశ్మీర్‌లో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలు, హింసాత్మక ఘటనలపై ఈ కమిషన్ దర్యాప్తు చేయాలని ఆదేశించారు. కాగా ఆగస్టు ఐదు 2019న జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే 370వ అధికరణం కేంద్రం రద్దుచేసింది. రెండు కేంద్రపాలితప్రాంతాలుగా విభజించింది. అసెంబ్లీతోకూడిన జమ్ముకాశ్మీర్ కేంద్రపాలితప్రాంతం, అసెంబ్లీ లేని కేంద్ర పాలితప్రాంతంగా లడక్‌ను ఏర్పాటుచేసింది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆరాష్ట్రానికి చెందిన పలు పార్టీలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలుచేసాయి. వాటిపై సుప్రీం చీఫ్‌జస్టిస్ చంద్రచూడ నేతృత్వంలోని ఐదుగురుసభ్యుల ధర్మాసనం ఈ ఏడాది ఆగస్టునుంచి సుదీర్ఘ విచారణచేసింది. సెప్టెంబరు ఐదున తీర్పు రిజర్వులో ఉంచి తాజాగా సోమవారం తన తీర్పును వెలువరించింది.

# మోహన్ యాదవ్

స్థానం నుంచి శుక్లా దాదాపు 21 వేల మెజారిటీతో తమ ప్రత్యర్థులపై విజయం సాధించారు. వచ్చే యేడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ అధిష్ఠానం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఈ నెల 3న వెలువడిన ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాలను గెలుచుకున్న బిజెపికి ముగ్గురు సిఎంల ఎంపికలో ఇద్దరిని ఎంపిక చేసి నియమించడంతో ఉత్కంఠకు తెరపడినట్టయింది. కాగా, ఆదివారమే విష్ణుదియో సాయిను చత్తీస్‌గఢ్‌కు ముఖ్యమంత్రిగా పార్టీ అధిష్ఠానం ప్రకటించిన విషయం విదితమే. గత నెలలో అయిదు రాష్ట్రాల అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో ప్రస్తుతం రాజస్థాన్‌కు మాత్రమే ఇంకా సిఎం ఎంపిక జరగలేదు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గెలిచి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డిని ఎంపిక చేయగా, మిజోరంలో జోరం పీపుల్స్ మూవ్‌మెంట్ (జడ్‌పిఎం)కు చెందిన లాల్దుహోమా అఖండ మెజారిటీతో గెలిచి ముఖ్యమంత్రి అయ్యారు. కాగా, మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని జిల్లా నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగాగెలిచిన మోహన్‌యాదవ్ (58)ను శివరాజ్‌సింగ్ చౌహాన్‌వారసుడిగా నియ మించారు. శివరాజ్‌సింగ్‌చౌహాన్ విస్తృతమైన రాజకీయ మార్గాన్ని దాటుకుని మోహన్‌యాదవ్ సిఎంగా నియమితులయ్యారు. ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయబోతున్న యాదవ్ రాజకీయ ప్రస్థానం 2013లో ఎన్నికలో ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో మొదలైంది. అలాగే 2018లో జరిగిన ఎన్నికల్లోనూ మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచారు. ఇటీవల మధ్యప్రదేశ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి గెలిచారు. ఈసారి ఉజ్జయిని దక్షిణ నియోజకర్గంలో తన సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతన్‌ప్రేమ్‌నారాయణ్‌యాదవ్‌పై 12,941 ఓట్ల మెజార్టీతో గెలిచారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:11/12/23

DAY - SINGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 561800
2nd Prize Rs.7000/- 39295
3rd Prize Rs.3500/-
14388 23559 35655 53416 56654
67528 80414 87420 97831 97849
4th Prize Rs.200/-
0829 2899 4276 7004 7022 8575 8691
8716 9503 9534
5th Prize Rs.100/-
1128 1925 2382 3616 4327 4462 4852
7453 8417 9180
6th Prize Rs.50/-
0095 1648 3529 5266 6244 7396 9099
0127 1727 3553 5316 6261 7438 9338
0280 1768 3626 5327 6404 7498 9476
0635 1794 3679 5398 6486 7702 9521
0841 1862 3935 5402 6490 7789 9524
0865 1943 4217 5522 6521 7852 9561
0866 2204 4228 5577 6533 8050 9638
1083 2299 4238 5632 6598 8080 9690
1155 2543 4247 5684 6656 8083 9721
1188 2676 4358 5693 6726 8105 9891
1220 2750 4385 5725 6789 8511
1319 2885 4408 6009 6931 8512
1422 3064 4444 6130 7007 8771
1432 3171 4729 6139 7080 8857
1492 3366 5120 6194 7349 8981

DAY - KUIL SERIES Dr No:217
1st Prize Rs.100000/- 943799
2nd Prize Rs.7000/- 21165
3rd Prize Rs.3500/-
00735 21206 44436 47917 53851
58918 59020 78410 93231 97703
4th Prize Rs.200/-
4706 4850 5055 5212 6908 7433 7874
8359 8613 9313
5th Prize Rs.100/-
0457 1810 4375 5174 6683 7477 7717
7760 9664 9920
6th Prize Rs.50/-
0040 0863 2373 3694 5523 6943 8049
0130 1286 2444 3737 5533 6982 8053
0148 1389 2523 3781 5623 7070 8185
0278 1554 2614 3802 5657 7098 8532
0304 1738 2628 4103 5713 7125 8568
0396 1768 2736 4474 5957 7173 8871
0421 1993 2777 4481 5970 7403 8894
0430 2025 3016 4484 6073 7617 9010
0592 2076 3156 4490 6129 7626 9622
0605 2134 3170 4491 6417 7627 9864
0640 2189 3185 4772 6611 7684
0690 2195 3379 4778 6744 7766
0710 2266 3413 5124 6758 7773
0744 2319 3510 5371 6863 7776
0837 2350 3691 5426 6885 7938

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:11/12/23

DAY - ROSA SERIES Dr No:217
1st Prize Rs.100000/- 441228
2nd Prize Rs.7000/- 48575
3rd Prize Rs.3500/-
14712 16948 25571 27435 28139
28530 56658 71255 86834 99348
4th Prize Rs.200/-
1496 2631 3539 5296 5536 8549 8630
9421 9474 9611
5th Prize Rs.100/-
0301 1928 3937 4074 5859 6613 7255
8645 9678 9859
6th Prize Rs.50/-
0075 1707 3444 4427 6056 7668 9417
0202 1773 3446 4569 6116 7887 9418
0303 2102 3554 4596 6187 8374 9669
0383 2124 3570 4822 6390 8499 9693
0482 2313 3626 4951 6519 8611 9708
0652 2358 3628 4975 6675 8680 9738
0788 2426 3858 5079 6781 8763 9770
0925 2577 3869 5130 6830 8799 9801
1040 2784 3893 5260 6930 8894 9943
1120 2897 4078 5496 6936 8960 9950
1220 2951 4100 5585 6945 9073
1241 3028 4148 5615 7060 9117
1261 3164 4157 5645 7192 9244
1539 3171 4183 5948 7217 9295
1657 3413 4326 6021 7388 9364

DAY - DEAR SERIES Dr No:217
1st Prize Rs.100000/- 255671
2nd Prize Rs.7000/- 32335
3rd Prize Rs.3500/-
32068 33860 39152 40831 41723
44458 52753 82917 85336 93098
4th Prize Rs.200/-
2018 2023 4051 4375 6221 6679 8824
9087 9449 9545
5th Prize Rs.100/-
3408 3597 4068 4410 5137 5432 7091
8826 9112 9366
6th Prize Rs.50/-
0077 1800 3428 5435 6930 8184 9292
0371 1838 3468 5483 7129 8288 9298
0377 2059 3534 5589 7317 8299 9299
0388 2109 3579 5610 7386 8311 9495
0514 2200 3823 5995 7441 8397 9566
0646 2459 3963 6026 7490 8496 9604
0709 2647 3965 6076 7525 8502 9756
0983 2659 4214 6161 7614 8530 9809
1027 2873 4220 6217 7652 8713 9926
1222 2914 4259 6256 7662 8831 9984
1286 2939 4266 6315 7960 8895
1352 3016 4367 6670 8094 8998
1561 3039 4578 6797 8095 9128
1696 3299 4582 6817 8114 9141
1700 3409 4708 6876 8126 9248

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:11/12/23

DAY - THANGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 368242
2nd Prize Rs.7000/- 42262
3rd Prize Rs.3500/-
14167 32716 43189 54971 64123
64401 72011 92059 93577 98964
4th Prize Rs.200/-
1196 2741 6374 7283 8048 8165 8507
8739 9069 9816
5th Prize Rs.100/-
2381 3651 3659 4009 4447 4670 6661
7372 7933 8412
6th Prize Rs.50/-
0055 1743 3064 4548 5406 7065 8887
0082 1774 3093 4599 5474 7142 8985
0286 1935 3163 4605 5524 7380 9077
0365 1967 3172 4623 5607 7404 9195
0426 1999 3440 4625 5687 7825 9257
0893 2007 3551 4626 5688 8083 9352
0917 2024 3585 4804 5852 8116 9464
0954 2075 3618 5020 6236 8192 9524
0995 2142 3846 5056 6394 8429 9823
1201 2326 3902 5061 6481 8501 9939
1499 2358 3905 5083 6651 8606
1574 2401 4150 5290 6660 8730
1617 2416 4255 5317 6725 8767
1643 2502 4375 5319 6733 8768
1682 2933 4446 5385 7053 8875

DAY - VAIRAM SERIES Dr No:76
1st Prize Rs.50000/- 126575
2nd Prize Rs.7000/- 50403
3rd Prize Rs.3500/-
04613 07293 10641 19235 33884
36789 61796 67719 85991 94497
4th Prize Rs.200/-
0432 0787 2875 3042 3230 4038 4536
7098 8703 9577
5th Prize Rs.100/-
0874 1371 1919 2305 2544 3974 6945
7287 9178 9909
6th Prize Rs.50/-
0209 2080 3424 4931 6306 7916 8875
0239 2104 3425 5019 6332 7921 9002
0309 2134 3451 5031 6460 8002 9183
0371 2180 3572 5255 6523 8010 9231
0453 2252 3751 5310 6677 8075 9246
0631 2396 3806 5420 6679 8116 9520
1079 2549 3875 5422 6741 8172 9567
1106 2607 4083 5482 7073 8177 9568
1177 2749 4120 5774 7281 8214 9625
1366 2973 4208 5823 7368 8237 9814
1514 3006 4223 5894 7377 8460
1588 3015 4280 5953 7409 8604
1885 3098 4299 6038 7600 8776
1992 3122 4670 6120 7730 8807
2006 3397 4914 6209 7776 8840

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:11/12/23

DAY - NALLANERAM SERIES Dr No:217
1st Prize Rs.50000/- 217334
2nd Prize Rs.7000/- 65472
3rd Prize Rs.3500/-
05142 12693 39528 43815 66049
66314 72382 82419 85750 97550
4th Prize Rs.200/-
0028 3034 5158 5989 6361 6961 7219
7645 8514 9578
5th Prize Rs.100/-
0150 0477 1078 1429 1785 2400 3502
5744 5954 9285
6th Prize Rs.50/-
0238 1775 3225 4793 6053 7667 8760
0278 1897 3341 4817 6404 7738 8765
0344 2278 3365 4823 6485 7766 8893
0422 2314 3473 5025 6564 7809 9063
0562 2337 3680 5053 6565 7850 9453
0595 2363 3809 5114 6793 7861 9523
0745 2387 4057 5151 6905 7885 9555
0932 2738 4075 5292 7034 7991 9624
0969 2742 4136 5526 7231 8101 9657
1042 2793 4195 5602 7234 8343 9943
1146 2824 4493 5704 7436 8420
1323 2867 4543 5782 7443 8454
1358 2889 4568 5936 7460 8559
1570 2951 4618 6009 7503 8593
1612 3058 4672 6045 7520 8629

DAY - MANI SERIES Dr No:76
1st Prize Rs.50000/- 672710
2nd Prize Rs.7000/- 82899
3rd Prize Rs.3500/-
07977 08026 20095 20432 43403
64865 83434 94952 96042 98487
4th Prize Rs.200/-
1634 2278 2452 3691 4003 5615 6757
7415 8813 9216
5th Prize Rs.100/-
0639 1034 1633 2173 3252 6205 6464
7390 7954 9732
6th Prize Rs.50/-
0090 1364 3441 4863 6738 7914 9089
0145 1461 3548 4918 6796 8028 9190
0329 1543 3561 5071 6804 8068 9287
0486 1960 3590 5166 6872 8267 9480
0561 2268 3822 5225 6957 8315 9595
0600 2282 3855 5247 7020 8545 9597
0820 2345 3915 5375 7033 8604 9687
0896 2559 3947 5577 7084 8680 9769
0921 2662 4062 5589 7187 8795 9883
0934 2766 4177 5744 7205 8898 9973
0982 3084 4530 5951 7379 8901
1086 3098 4555 6003 7618 8955
1090 3273 4712 6199 7673 8997
1197 3308 4809 6291 7875 9029
1273 3309 4826 6690 7881 9041

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:11/12/23

DAY - KUMARAN SERIES Dr No:217
1st Prize Rs.50000/- 867142
2nd Prize Rs.7000/- 85907
3rd Prize Rs.3500/-
25097 27836 46094 46427 48245
54926 65409 76495 87004 87799
4th Prize Rs.200/-
0211 0513 1875 3379 3422 4150 4216
6007 7154 7471
5th Prize Rs.100/-
0408 0844 1411 2299 5032 5070 5414
6838 9340 9691
6th Prize Rs.50/-
0190 1772 3468 5330 6364 7806 9254
0290 1810 3472 5332 6383 7857 9332
0482 1835 3535 5359 6392 7866 9362
0622 2019 3651 5444 6606 7913 9473
0758 2302 3929 5544 6640 8093 9503
0859 2470 3978 5751 6961 8286 9586
0959 2539 3999 5808 7059 8312 9634
1132 2542 4012 5895 7082 8361 9642
1138 2688 4178 6000 7120 8647 9668
1195 2830 4276 6044 7167 8753 9919
1247 3002 4468 6066 7361 8870
1338 3123 4789 6068 7392 9016
1363 3129 4977 6097 7595 9110
1645 3305 5139 6165 7640 9132
1653 3355 5241 6325 7708 9215

DAY - VISHNU SERIES Dr No:217
1st Prize Rs.50000/- 743249
2nd Prize Rs.7000/- 37711
3rd Prize Rs.3500/-
08458 17613 18423 69062 71051
79611 81202 84919 90258 96204
4th Prize Rs.200/-
0042 2462 2998 3628 5964 6076 6982
7324 8899 9304
5th Prize Rs.100/-
0146 2200 3091 4330 6126 6724 6999
7636 8456 8642
6th Prize Rs.50/-
0068 1383 2218 3848 4974 6902 8649
0129 1387 2322 3974 5054 6941 8803
0136 1617 2391 3991 5349 7220 8833
0175 1691 2453 4021 5396 7448 9013
0250 1807 2670 4102 5437 7536 9115
0432 1861 2783 4114 5610 7655 9215
0488 1882 2850 4341 5691 7748 9337
0534 1917 2912 4356 5785 7755 9638
0558 1972 2934 4376 6050 7884 9642
0670 1988 3012 4542 6329 8089 9871
0671 2045 3496 4680 6351 8199
0708 2047 3506 4781 6361 8286
1000 2130 3638 4782 6428 8321
1043 2131 3643 4815 6565 8619
1309 2201 3717 4838 6574 8623

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:11/12/23

DAY - SWARNALAXMI SERIES Dr No:217
1st Prize Rs.50000/- 351105
2nd Prize Rs.7000/- 73892
3rd Prize Rs.3500/-
16375 16890 27487 27768 49589
51975 62632 73246 84559 95733
4th Prize Rs.200/-
0551 2075 2148 4057 4444 6583 7001
7093 7358 9425
5th Prize Rs.100/-
2685 3210 3411 4079 4614 5927 6124
6243 7483 9535
6th Prize Rs.50/-
0140 2333 3140 4441 5734 7361 8899
0209 2364 3207 4551 5784 7380 8952
0390 2417 3236 4599 6035 7494 9230
0823 2429 3471 4604 6172 7520 9273
0998 2430 3491 4801 6313 7702 9314
1022 2558 3722 4919 6742 7885 9389
1132 2572 3729 5048 6780 7931 9473
1698 2604 3746 5068 6803 7967 9654
1821 2683 3752 5176 6852 8101 9700
1833 2699 3775 5190 6914 8108 9713
1931 2762 3871 5220 6935 8217
1962 2763 3899 5278 7043 8291
2021 3032 3973 5369 7208 8355
2131 3035 4023 5544 7281 8511
2133 3096 4064 5672 7305 8713

DAY - LION SERIES Dr No:76
1st Prize Rs.50000/- 761169
2nd Prize Rs.7000/- 61640
3rd Prize Rs.3500/-
15861 26725 37411 48504 59106
61458 72341 83405 83964 94922
4th Prize Rs.200/-
1447 1719 2009 2822 4079 4511 6085
7729 7950 9891
5th Prize Rs.100/-
0021 2799 6499 6840 6919 7022 8016
8850 9349 9735
6th Prize Rs.50/-
0175 2409 3846 5252 6603 8138 9009
0260 2694 3860 5341 6696 8139 9125
0422 2797 3922 5655 6809 8190 9147
0529 2967 3984 5663 6848 8372 9248
0681 2995 4098 5711 6950 8411 9328
0686 3052 4313 5776 7027 8461 9384
0714 3136 4400 5806 7166 8531 9621
0836 3269 4708 5919 7218 8653 9690
0892 3459 4811 5969 7269 8674 9769
1012 3518 4815 6018 7319 8718 9857
1668 3767 4840 6400 7799 8721
1767 3777 4955 6417 7894 8784
2017 3812 4966 6446 7973 8839
2049 3823 5053 6478 8109 8898
2085 3837 5135 6555 8110 9002



మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ఆర్కే రాజీనామా

మనస్తాపానికి గురై ఆర్కే రాజీనామా చేసినట్లు సమాచారం. అయితే రాజీనామా అనంతరం ఆర్కే మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే పదవికి, వైకాంగ్రెస్ పార్టీకి తాను రాజీనామా చేసానన్నారు. స్పీకరు కార్యాలయంలో ఆ లేఖను అందజేసానని తెలిపారు. దీన్ని ఆమోదించాలని స్పీకర్‌కు కోరినట్లు తెలిపారు. త్వరలోనే తన రాజీనామాకు గల కారణాలను తెలియజేస్తానన్నారు. 1995 నుంచి రాజకీయాల్లో ఉన్నానన్నారు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్ కోసం పనిచేసానన్నారు. 2004లో కాంగ్రెస్ నుంచి సత్తుపల్లి సీటు ఆశించానన్నారు, కాంగ్రెస్ అధిష్టానం ఇవ్వలేదన్నారు. 2009లో పెదకూరపాడు సీటు ఆశించాను. అది దక్కలేదన్నారు. రెండుసార్లు సీటు రాకపోయినా కాంగ్రెస్ కోసం పనిచేసానన్నారు. ఇప్పటి వరకు ఇసిఎం జగన్, వైకాంగ్రెస్ కోసం పనిచేసానన్నారు. కేవలం వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసినట్లు ఆర్కే వెల్లడించారు

**ఆర్కే రాజీనామా లేఖను ఇంకా చూడలేదు: స్పీకరు తమ్మినేని**

ఆళ్ళ రామకృష్ణారెడ్డి శాసనసభ్యత్వానికి చేసిన రాజీనామా తమ కార్యాలయానికి చేరిందని శాసన సభా స్పీకరు తమ్మినేని సీతారామ్ తెలిపారు. ఆయన అంశాన్ని పరిశీలించాల్సి ఉందన్నారు. ఆయనతో వ్యక్తిగతంగాను మాట్లాడాల్సి ఉందన్నారు. ఆపై రాజీనామా లేఖ సరైన ఫార్మట్‌ల ఉందా? లేదా! అన్నది పరిశీలించాలన్నారు. ఆ తరువాతనే నిర్ణయం తీసుకుంటామని స్పీకరు తెలిపారు. అసంతృప్తితో ఆర్కే రాజీనామా చేసారన్న విషయాన్ని ఆయన ఖండించారు. ఆయన అసంతృప్తితో ఉంటే ఎందుకు సిఎం జగన్‌తో సన్నిహితంగా ఉంటారన్నారు.

# ప్రతిధ్వనించే తీర్పు

హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రజల ఐక్యత, ఆశలు, పురోగతిని ప్రతిధ్వనించే చారిత్రక తీర్పు అని కొనియాడారు. ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టు నేడు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం. 2019 ఆగస్టు 5న భారత పార్లమెంట్ తీసుకున్న నిర్ణయాన్ని కోర్టు రాజ్యాంగబద్ధంగా సమర్ధించింది. జమ్మూకశ్మీర్, లద్ధాఖ్ సోదర సోదరీమణుల ఆశలు, ఐక్యత, పురోగతిని ప్రతిధ్వనించే ప్రకటన ఇది. భారతీయులుగా మనమెంతో గర్వపడే ఐక్యతను కోర్టు మరోసారి బలపరిచింది. జమ్మూకశ్మీర్, లద్ధాఖ్ ప్రజల కలలను నెరవేర్చేందుకు మేం నిబద్ధతతో ఉన్నాం. ఆర్టికల్ 370తో నష్టపోయిన వారందరికీ అభివృద్ధి ఫలాలను అందిస్తాం. ఈ రోజు తీర్పు కేవలం చట్టపరమైనది మాత్రమే కాదు. రానున్న తరాలకు ఇదో ఆశాకిరణం. ఉజ్వల భవిష్యత్తుకు వాగ్దానం. బలమైన ఐక్యభారతాన్ని నిర్మించాలనే మన సంకల్పానికి నిదర్శనం అని మోడీ ఆనందం వ్యక్తం చేశారు.

ఆర్టికల్ 370 రద్దు పూర్తిగా రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు తీర్పు స్పష్టం చేసింది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత పేదలు, అణగారిన వర్గాల హక్కులను పునరుద్ధరించగలిగాం. వేర్పాటువాదం, రాళ్లు రువ్వే ఘటనలు ఇక గతమే. దేశ ఐక్యత, సమగ్రత నేడు మరింత బలపడిందని కేంద్ర హోంమంత్రి మిత్‌షా అన్నారు.

# దేవన్‌రెడ్డి కూడా రాజీనామా

నేత, సినీహీరో పవన్ కల్యాణ్‌ను భారీ మెజార్టీతో ఓడించి రాష్ట్ర రాజకీయాలనే తిరగరాసిన నేతగా ఎమ్మెల్యే నాగిరెడ్డి గుర్తింపు పొందారు. వాస్తవానికి నాగిరెడ్డికి మంత్రి పదవి కూడా ఇస్తారని అప్పట్లో పెద్ద టాక్. మంత్రిపదవి ఇవ్వకపోయినా పార్టీకి విధేయులుగా తిప్పల కుటుంబం ప్రస్థానం నడుస్తుంది. అటువంటి చరిత్ర, రాజకీయ అనుభవం గల్గిన ఎమ్మెల్యే తనయుడు రానున్న ఎన్నికలలో గెలుపు గుర్రం అయిన తిప్పల దేవన్‌రెడ్డిని చేజార్చుకోవడంతో పార్టీకి పెద్ద షాక్ తగిలినట్లయింది.

**వారం - వర్జ్యం**

12-12-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
అమావాస్య తె.5.01, అనూరాధ ఉ.11.56,
వ.సా.5.20-6.53, దు.ఉ.8.40-9.25,
2) రా.10.43-12.39
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

**వార్తాఫలం**

**మేషం :** నిష్ణాతుల నుండి సలహాలను తీసుకుంటారు. ప్రకటనలు లాభిస్తాయి.

**వృషభం :** విద్యా, వైద్యరంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. అధిక ధన వ్యయం చేస్తారు.

**మిథునం :** మీ శక్తి సామర్థ్యాలకు తగినటువంటి అవకాశాలు కలిసి వస్తాయి. విందు, వినోదాలు.

**కర్కాటకం :** నూతనమైన ఫైనాన్షియల్ స్కీమ్స్‌లో సభ్యత్వాన్ని తీసుకుంటారు. దైవదర్శనం.

**సింహం :** మనస్సులోని భావాలను మిత్ర వర్గంతో పంచుకుంటారు. గృహాలంకరణకు ప్రాముఖ్యతనిస్తారు.

**కన్య :** భూమి, గృహసంబంధమైన విషయాలు సానుకూల పడతాయి. వ్యాపార దక్షతను కనబరుస్తారు.

**తుల :** ఖర్చులు అధికంగా ఉంటాయి. వ్యాపార విస్తరణకు సమాయత్తమవుతారు.

**వృశ్చికం :** మీ ఆలోచనలు చురుగ్గా సాగుతాయి. సంగీత, సాహిత్యాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు.

**ధనుస్సు :** దూరప్రాంతాల నుండి శుభవార్తలను అందుకుంటారు. రాజకీయ పరపతిని పెంచుకుంటారు.

**మకరం :** ఇతర భాషలలో ప్రావీణ్యతను సాధించాలని నిర్ణయించుకుంటారు.

**కుంభం :** నూతన ఉద్యోగ ప్రయత్నాలలో సానుకూల ఫలితాలు సాధిస్తారు. వస్తు లాభం.

**మీనం :** అదనపు ఆదాయ మార్గాలను అన్వేషించడంలో సఫలమవుతారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోల, హైదరాబాద్

# వైకుంఠద్వార దర్శనం

టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయడిప్యూటీ ఇఒ లోకనాథం కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే తిరుమల ఆలయం పరిసరాల్లో శుభ్రంచేసి గేట్లను ముస్తాబు చేస్తు న్నారు. వైకుంఠద్వార దర్శనాలను ఈ ఏడాది కూడా ప్రముఖులకు హారతి లేని లఘు దర్శనం అమలుచేసి తదనంతరం భక్తులకు మహాలఘు దర్శనం చేయించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో సామాన్యభక్తులకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం 2.25లక్షలు టిక్కెట్లు, శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలను రోజుకు 2వేల టిక్కెట్లు పదిరోజులకు 20వేల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. భక్తులు శ్రీవాణి ట్రస్ట్‌కు 10వేల రూపాయలువిరాళమిచ్చినా 300 రూపాయలు దర్శన టిక్కెట్లు కొనుగోలుచేయాల్సి ఉంటుంది.

**23న స్వర్ణరథం, 24న చక్రస్నానం:**

పవిత్రమైన దనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన తిరుమలలో ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం ఊరేగుతుంది. శ్రీదేవిభూదేవి సమేతంగా మలయప్పస్వామివారు విశేష అలంకరణలో స్వర్ణరధాన్ని అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో ఊరేగనున్నారు. కాగా 24వతేదీ ద్వాదశిరోజు పవిత్ర పుష్కరిణిలో స్వామివారి చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం జరిపిస్తారు.

**22నుండి ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ టోకెన్లు:**

డిసెంబర్ 23వ తేదీ నుండి 2024 జనవరి 1వతేదీ వరకు వైకుంఠద్వారదర్శనం కల్పించేందుకు సామాన్యభక్తులకు వీలుగా తిరుపతి, తిరుమలలో 9కేంద్రాలలో 94 కౌంటర్లలో డిసెంబర్ 22వతేదీ నుండి 10రోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు రోజుకు 50వేల లెక్కన 4.25లక్షలు విడుదల చేస్తారు. తిరుపతి, తిరుమల పరిసరాల భక్తులతో బాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు ఆధార్‌కార్డుతో క్యూలైన్లలో నిలబడితే టోకెన్లు తీసుకునేలా ఏర్పాట్లు చేశారు.

**ఆ పదిరోజులు సిఫార్సులకు చెక్:**

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన మోక్షమార్గం వైకుంఠద్వారం తెరచి ఉంచే పదిరోజులు పాటు సిఫార్సు లేఖలు స్వీకరించడం లేదని టిటిడి ప్రకటించింది. తదనుగుణంగా సామాన్యభక్తులకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తున్నారు. అంతేగాక టిక్కెట్, టోకెన్లు లేని భక్తులను ఆలయంలోపలకు అనుమతించరు.

# మళ్లీ 'అన్న క్యాంటిన్లు'!

అవకాశం కల్పించాలని సీనియర్ ఆర్‌ఎంపీలకు జీవిత భీమా, ఆరోగ్య భీమా, పెన్షన్ సదుపాయం కల్పించాలని, కరోనా సమయంలో మృతిచెందిన ఆర్‌ఎంపిల కుటుంబాలకు పరిహారం ఇప్పించాలని కోరారు. లోకేష్ స్పందిస్తూ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగాన్ని నిర్వీర్యం చేసిందని కరోనా సమయంలో ఆర్‌ఎంపీ వైద్యులు సేవలందిస్తూ చనిపోవడం బాధాకరమని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రత్యేక మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి ఆర్‌ఎంపిలను కమ్యూనిటీ మెడిక్స్‌గా గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామని వైద్య, నిపుణులు ఆరోగ్య శాఖలో కమ్యూనిటీ హెల్త్ ప్రోవైడర్స్‌గా తీసుకునే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

**యువనేత లోకేష్‌కు విద్యార్థుల అపూర్వ స్వాగతం**

తుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద యువనేత లోకేష్‌కు వందలాది మంది విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. యువనేతకు సంఘీభావం తెలియజేస్తూ ... సెల్ఫీ కోసం విద్యార్థినీ విద్యార్థులు పోటీపడ్డారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను యువనేత లోకేష్ అడిగి తెల్సుకున్నారు. మా ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి ఇక్కడే ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాబోయే ప్రజాస్వామ్యం పరిశ్రమల ఏర్పాటుకు అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని చెప్పిన యువనేత టిడిపి- జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఉద్యోగాల కోసం పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన అవసరం ఉండదని లోకేష్ భరోసా ఇచ్చారు.

# విజయనగరం జిల్లాలో 18న ముగియనున్న లోకేష్ పాదయాత్ర

## 20న బహిరంగ సభ

### పాల్గొననున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్, బాలకృష్ణ

**విజయనగరం,డిసెంబర్11 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయనగరం జిల్లాలో ముగియనుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పారు. ఈనెల 18వ తేదీన పాదయాత్ర ముగియనుందని, ఒక రోజు విరామం తర్వాత ఈనెల 20వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని తెలిపారు. లోకేష్ పాదయాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లకు సంబంధించి భోగాపురం మండలంలోని పోలిపల్లిలో ఆయన ఈరోజు లాంఛనంగా భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర ముగింపు, అనంతరం నిర్వహించే బహిరంగ సభకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సోమవారం ఉత్తరాంధ్రాలో ప్రవేశించిన లోకేష్ పాదయాత్ర ఈనెల 18వ తేదీతో ముగుస్తుందన్నారు. నిజానికి పాదయాత్ర శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో



సోమవారం పోలేపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

ముగియాల్సి ఉందని, అయితే సమయాభావం వల్ల విజయనగరం జిల్లా భోగాపురంలో ముగించాల్సి వస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని యువతీ యువకులను మోసం చేసి, దగా చేసి జగన్ అధికారంలోకి వచ్చారని దుయ్యబట్టారు. ప్రతీ ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ఇస్తానన్న జగన్ మాటలు నమ్మిన యువత ఆశలన్నీ జగన్ అడియాశలు చేశారని విమర్శించారు. ఈ తరుణంలో యువతలో స్ఫూర్తినిచ్చేందుకు లోకేష్ యువగళం పేరిట పాదయాత్ర చేపట్టారన్నారు. యువగళం ప్రారంభించిన తొలి రోజుల్లో పాదయాత్రను వైసీపీ హేళన చేసిందని, అయితే ప్రజల నుంచి లభించిన అనూహ్యమైన స్పందన చూసి అడుగడుగునా ఆటంకాలు సృష్టించిందని, అనేక ఇబ్బందులు పెట్టిందని అచ్చెన్నాయుడు విమర్శించారు. యువగళం పాదయాత్రలో లోకేష్ ఆచరణ సాధ్యమైన హామీలనే ఇస్తూ అన్ని వర్గాల వారికీ భరోసా కల్పించారన్నారు. ఇది చూడలేక వైసీపీ ప్రభుత్వం తమ పార్టీ అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టించిందని ఆరోపించారు. తదనుగుణంగా లోకేష్ పాదయాత్రకు బ్రేక్ పడిందన్నారు. యువగళం ముగింపు సభ విశాఖలోని ఏయూ ప్రాంగణంలో నిర్వహిద్దామని తొలుత నిర్ణయించామని, ఇందుకు ఏయూ ఉన్నతాధికారులు కూడా సానుకూలంగానే స్పందించారని చెప్పారు. కానీ ఆ తర్వాత ఉన్నత స్థాయిలో వత్తిడులు రావడంతో ఆర్గానిక్ డే పేరిట ఏయూలో సభ నిర్వహించేందుకు అనుమతి నిరాకరించారని, ఇలాంటిది ఇంతకు మునుపెన్నడూ లేదని ఆయన ఆక్షేపించారు. ఈ నేపథ్యంలో విజయనగరం జిల్లా భోగాపురం మండలంలోని పోలిపల్లి గ్రామంలో ఈనెల 20 వ తేదీన సుమారు ఐదు లక్షల మందితో లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సభ నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సభలో చంద్రబాబు నాయుడుతో పాటు జనసేనాని పవన్ కళ్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పాల్గొంటారని చెప్పారు. ఈ సభకు సంబంధించి బస్సులు ఇవ్వాలని ఇప్పటికే ఆర్టీసీ అధికారులను కోరామని, ఒకవేళ ఇప్పటికే వెంటిలేటర్ మీదున్న వైసీపీ ప్రభుత్వం చెప్పిన మాటలు విని నిరాకరిస్తే మాత్రం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అచ్చెన్నాయుడు ఈ సందర్భంగా హెచ్చరించారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, కిమిడి కళా వెంకటరావుతో పాటు పార్టీ నాయకులు బండారు సత్యనారాయణ మూర్తి, కోండ్రు మురళి, కిమిడి నాగార్జున తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

**అమరావతి: సలహా కమిటీ:** సీనియర్ నేతలు యనమల రామ కృష్ణుడు, అశోకగజపతిరాజు, అయ్యన్న పాత్రుడు, కళా వెంకట్రావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కావలి ప్రతిభా భారవతి ఉన్నారు. సమ న్వయ కమిటీలో కింజరాపు అచ్చెన్నాయుడు, దామర్ల సత్య, రవికుమార్, మంతెన సత్యనా రాయణ రాజు, రాంగోపాల్‌రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్ ఉన్నారు. మీడియా కమిటీలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడి జనార్ధన్, బివి వెంకట్రాయుడు, ఆలూరి రమేష్, సభా ప్రాంగణ కమిటీలో నిమ్మకాయల చినరాజప్ప, పల్లా శ్రీనివాసరావు, బండారుసత్యనారాయణ, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ, గణబాబు, భరత్, కూన రవికుమార్, ఫుడ్ అండ్ వాటర్ కమిటీలో అయ్యన్నపాత్రుడు, దేవినేని ఉమ, పీలా గోవింద్, కెఎస్‌ఎన్‌ఎస్ రాజు, జ్యోతుల నెహ్రూ, వసతి కమిటీలో గంటా శ్రీనివాసరావు, బుద్ధా వెంకన్న, దీపక్‌రెడ్డి, గండి బాబ్జి, వీరంకి గురుమూర్తి, వాసు , పార్కింగ్ కమిటీలో రామరాజు (ఉండి ఎమ్మెల్యే), చిం తమనేని ప్రభాకర్, వెలగపూడి రామకృష్ణ, నజీర్, వేదిక నిర్వహణ కమిటీలో నిమ్మల రామానాయుడు, దీపక్‌రెడ్డి, రవినాయుడు, వలంటీర్స్ కోఆర్డినేషన్ కమిటీలో గణబాబు, రాంగోపాల్‌రెడ్డి, ప్రణవ్ గోపాల్, బ్రహ్మం చౌదరి, రవాణా కమిటీలో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, పెందుర్తి వెంకటేష్, ఎమ్మెల్సీ వేసాడ చిరంజీవి, ఆర్థిక వనరుల కమిటీలో అనగాని సత్యప్రసాద్, ప్రత్తిపాటి పుల్లారావు, బిసి జనార్ధన్‌రెడ్డి, మెటీరియల్ కమిటీలో శ్రీకాంత్ (పార్టీ కార్యాలయం), మలిశెట్టి వెంకటేశ్వర్లు, విశాఖ బ్రాండింగ్ కమిటీలో వెలగపూడి రామకృష్ణ, గణబాబు, గండి బాబ్జీ, మాస్టర్ ఆఫ్ సెర్మనీలో కింజరాపు అచ్చెన్నాయుడు, పయ్యా వుల కేశవ్, ఎంఎస్ రాజును పార్టీ అధిష్ఠానం నియమించింది.

## నార్మల్ రూట్‌లోనే హంపీ ఎక్స్‌ప్రెస్

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే హంపి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఇకపై నార్మల్ రూట్ లోనే నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతీ రైల్వే, బెంగుళూరు డివిజన్ పరిధిలోని సత్య సాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)-బాసంపల్లే రైల్వే స్టేషన్ల మధ్య జరుగుతున్న రైల్వే భద్రతా పరమైన పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే అనేక రైళ్లను రైల్వే శాఖ ఈ నెల 08 శుక్రవారం నుంచి 2024 ఫిబ్రవరి 08 వరకు రద్దు చేయడంతోపాటు, మరికొన్ని రైళ్లను పాక్షికంగా, ఇంకొన్ని రైళ్లను దారిమళ్లించి నడుపుతున్న విషయం పాఠకులకు విధితమే. ఇందులో భాగంగా, హుబ్లీ-మైసూర్-హుబ్లీ మధ్య తిరిగే నెంబర్ 16591/92 హంపి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను కూడా రెండు మాసాలపాటు ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలతోపాటు, రైల్వే యంత్రాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోనే అవకాశాలున్న విషయాన్ని పరిగణలోకి తీసుకొని అంశాలను పరిశీలించిన నైరుతీ రైల్వే అధికార యంత్రాంగం హంపీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జనరల్ రూటులోనే నడపాలని రైల్వే వర్గాలు ఎట్టకేలకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో హుబ్లీ-మైసూర్-హుబ్లీ మధ్య తిరిగే నెంబర్ 16591/92 హంపి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను యధావిధిగా నార్మల్ రూట్‌లోనే నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు వెల్లడించాయి.



## తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలైకి మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డివిజన్ 11 ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రంలోని శబరిమలైలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వాముల వారి దర్శనార్థం తెలుగు రాష్ట్రాల నుంచి భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ మరికొన్ని ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**కాచిగూడ-కొల్లాం-కాచిగూడ ప్రత్యేక రైళ్లు :** కాచిగూడ నుంచి కొల్లాం వ ఎళ్లే నెంబర్ 07109 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 18, 25, జనవరి 01, 08, 15 తేదీల్లోప్రతి సోమవారం రాత్రి 11:45 గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి, బుధవారం త ఎల్లవారుజామున 5:30 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07110 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 20, 27, జనవరి 03, 10, 17 తేదీల్లో ప్రతి బుధవారం ఉదయం 10:45 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి, గురువారం మధ్యాహ్నం 03 :45 గంటలకు కాచిగడ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్, శ్రీరాంనగర్, గద్వాల, కర్నూలు, డోన్, గుత్తి, తాడిపర్తఇ, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట, తిరుపతి, పాకాల, చిత్తూరు, కాట్పాడి, జోలార్ పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పోదనూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం టౌన్, కొట్టయాం, చెంగనశేరి, తిరువళ్ల, చెంగనూరు, మవళికెర, కన్యాకులం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

## లాండ్ టైట్లింగ్ చట్టంపై హైకోర్టులో సవాల్ చేస్తాం

### బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాతవార్త:** ప్రభుత్వం ఈ మధ్య ప్రవేశపెట్టిన ఎపి లాండ్ టైట్లింగ్ చట్టం చెల్లుబాటుపై హైకోర్టులో రిట్ పిటీషన్‌ను దాఖలుచేస్తామని రాష్ట్రబార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు తెలిపారు. ఈ చట్టం గురించి సుదీర్ఘంగా బార్ కౌన్సిల్‌లో చర్చించామని, ఇది ప్రజా ప్రయోజనాలకు ప్రత్యేకించి పేద, ఆర్థికంగా బలహీన వర్గాల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందన్నారు. కాబట్టి దానిని రద్దుచేయడానికి చర్యలు తీసుకోవాలని సిఎంకు విజ్ఞప్తి చేయాలని బార్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించిందని ఆయన తెలిపారు. ఇదేఅంశంపై న్యాయవాదులు తమ విధులను బహిష్కరిస్తున్నట్లు తెలియవచ్చిందని, విధులను బహిష్కరించకుండా ప్రత్యామ్నాయమార్గాలలో తెలియచేయాలని ఆయనఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## టిడిపి జాతీయ కార్యాలయంలో 'యువగళం' విజయోత్సవం



లోకేష్ 'యువగళం' 3వేల కి.మీ పాదయాత్ర విజయోత్సవ వేడుకలో పార్టీసీనియర్ నేతలు

**అమరావతి, డిసెంబర్ 11,ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర సోమవారం 3వేల కిలోమీటర్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఇక్కడి పార్టీ జాతీయ కార్యాయంలో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ శ్రవణ్ కిలారు ఆధ్వర్యంలో భారీకేక్‌ను కట్ చేసి వేడుక జరిపారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మండలి మాజీ చైర్మన్ షరీఫ్, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి, మీడియా కోఆర్డినే టర్ దారపనేని నరేంద్ర, పార్టీనాయకులు బొద్దు లూరి వెంకటేశ్వరరావు, కట్ట జనార్ధన్, పంతగాని నరసింహ ప్రసాద్, దారు నాయక్, పాతర్ల రమేష్, హసన్‌రావు, దేవినేని శంర్ నాయుడు, తెలుగు యువత సభ్యులు గద్దిసుశీల్ ,పెద్ది శరత్, బండి సాయి, కందెల శివరామ్, వర్ధన్, బసవయ్య, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనోహర్ అరెస్టు అప్రజాస్వామికం: అచ్చెన్నాయుడు

**అమరావతి, డిసెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌తోపాటు జనసేన నాయకులను విశాఖలో అరెస్టు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. విశాఖలో అత్యంత రద్దీగా ఉండే టైకూన్ జంక్షన్‌ను వైకాపా నేతలు స్వప్రయోజనాల కోసం మూసేసి ప్రజలను ఇబ్బంది పెట్టటం దుర్మా ర్గం అని అన్నారు. శాంతియుతంగా నిరసన తెలి యజేస్తున్న ప్రతిపక్ష నేతలపై పోలీసులు దౌర్జన్యం చేయటం సరికాదన్నారు. వైకాపా నేతల ఆస్తులకు వాస్తుదోషం ఉందంటూ ప్రజా రహదారిని మూసి వేయటం వైకాపా అరాచకాలకు అద్ధం పడుతోం దన్నారు. నాలుగున్నరేళ్లలో కొత్తగా ఒక్కరహదారి నిర్మించకుండా ఉన్న రహదారులను వాస్తు పేరుతో మూసేస్తారా? అని ప్రశించారు. కేంద్ర ప్రభుత్వం రహదారుల నిర్మాణం కోసం కేటాయించిన నిధు లను కూడా దారిమళ్లించి అక్రమాలకు పాల్పడ తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అసలు రూల్ ఆఫ్ లా' అమలవుతుందా? అని ప్రశ్నించారు. ప్రజాప్రయోజనాల కోసం ఉపాయోగించాల్సి న చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని, వెంటనే టైకూన్ జంక్షన్‌ను తెరిచి రహదారిని పునరుద్ధరించాలని, అరెస్టు చేసిన జనసేన నేతలను వెంటనే విడిచిపెట్టాలని టిడిపి డిమాండ్ చేస్తోందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

### మనోహర్ అరెస్టును ఖండిస్తున్నాం: లోకేష్

ప్రజాసమస్యలపై శాంతియుతంగా విశాఖలో నిరసన తెలుపుతున్న జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, జనసేన నేతల అక్రమ అరెస్టును ఖండిస్తున్నానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. నిరసన తెలిపే హక్కు కూడ లేకుండా చేసిన నియంత పాలనకు చరమగీతం పాడుదామని ఆయన పిలుపునిచ్చారు.

## పడవల ద్వారా గట్టుకు చేరుతున్న వరి

**వరి చేలల్లోనే పడవలు**
**వర్షం లేకపోయినా తగ్గని నీరు**
**మళ్లీ తుఫాను**

తుఫా నుతో నీట మునిగింది. తుఫాను వెళ్ళాక వర్షం తగ్గిపోయింది. గత నాలుగు రోజుల నుండి వర్షం లేదు. కానీ చేలల్లో నీరు మాత్రం ఏమాత్రం తగ్గలేదు. పల్లాలు మెరకలు అనే తేడా లేకుండా దాళ్వా ఆకు కోసం వేసిన నారుమడులు నామరూపాల్లేకుండా పో యాయి. నరసాపురం, మొగల్తూరు, యలమం చిలి, ఆచంట, పెనుగొండ, పోడూరు, వీరవాసరం మండలాల్లో



సరిపల్లిలో పడవలో నుండి కోసిన వరిని దించుతున్న రైతులు, రంగు మారిన ధాన్యాన్ని వబ్బిడి చేస్తున్న రైతు

### ముప్పుతో ఆందోళన

**ప్రభాతవార్త - ఏలూరు, పశ్చిమ:** కాయకష్టం చేసి అప్పులు తెచ్చి పండించిన వరి మిచౌంగ్ వరి చేలపై నీరు అలాగే నిలిచి వుంది. తుఫానుకు నేలకు వరిగిన వరి దాదాపు అన్నీ చోట్ల మొక్కలు వచ్చింది. దీంతో రైతులు వాటిని వదులుకున్నారు. మరో వైపు అత్యధికంగా వరికి చేటు కల్గింది. మిగతా మండలాల్లో నష్టం పాక్షికంగా వుంది. మునిగిన చేలల్లో నుండి వరిని కోసి పడవల్లో తెచ్చుకుంటున్నారు

## తెలుగు రాష్ట్రాల్లో కార్తీక శోభ: నదుల్లో పుణ్యస్నానాలు..శివాలయాల్లో ప్రత్యేక పూజలు

**నందిగామ, డిసెంబరు11 ప్రభాతవార్త ప్రతినిధి :** కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో వేకువ జామునే శైవాలయాలు, నదీ తీరాలు దీప శోభతో వెల్లివిరి సాయి. దాదాపు అన్నిన ప్రముఖ పుణ్య క్షేత్రాల్లోని శివాలయాలు కిటకిలాడాయి. వేకువ జాము నుంచే గోదావరి, కృష్ణా నదుల్లో పుణ్య స్నానాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజమహేం ద్రవరం, విజయవాడ, శ్రీశైలం, శ్రీకాళహస్తి, తదితర ప్రాంతాల్లో భక్తుల రద్దీ నెల కొంది. నదుల్లో పుణ్యస్నానాల అనంతరం మహిళలు దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. రాజ మహేంద్రవరంలో పుష్కరఘాట్, కోటిలింగాలఘాట్‌కు వేకు వజాము నుంచే భక్తులు తరలి వచ్చి శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఇక కృష్ణానదిలో అయితే నది ఉత్తర వాహినిగా ప్రవహించే ముక్త్యాల నుంచి విజయవాడ వరకు దాదాపు మూడు, నాలుగు కిలో మీటర్లు దూరంలో ఉండే పర వ్వత శ్రేణులపై వేంచేసియున్న ప్రాచీన శివాల యాలకు భక్తులు భారీగా తరలి వచ్చా రు. గుడిమెట్ల, రామన్న పేట ,కాసరబాదా, ముక్త్యాల్లో శివాలయాల్లో భక్తులు నదుల్లో పుణ్యస్నానాల అనంతరం ప్రత్యేక పూజల చేసారు

# తిరుమల సమాచారం



## భక్తిమార్గంతోనే ముక్తి: విద్యాదీశ తీర్థస్వామి

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం భగవంతుని నామస్మరణ చేయడంతోనే ప్రజలు ముక్తికి చేరువవుతారని ఉడిపి పాలిమర్ మఠం మఠాధిపతి విద్యాదీశ తీర్థస్వామి తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామిని సోమవారం ఉదయం విద్యాదీశతీర్థస్వామి శిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఇఒ ధర్మారెడ్డి ,అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## భక్తులసేవలో తరించండి

### అసౌకర్యం లేకుండా స్వామిదర్శనం చేయించాలి

### చెన్నై ఎల్‌ఎసి సభ్యుడు రాధాకృష్ణకు ఛైర్మన్ భూమన హితవు

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తమిళనాడు చెన్నైనగరంలోని శ్రీవేంకటేశ్వర స్వామిఆలయంలో భక్తులకు స్వామివారి దర్శనం సంతృప్తికరంగా చేయించాలని, భక్తుల సేవలో స్థానిక సలహామండలి సేవలందించాలని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి హితవు చేశారు. చెన్నై స్థానిక ఆలయ సలహామండలి సభ్యుడిగా నియమితులైన రాధాకృష్ణ సోమవారం సాయంత్రం తిరుపతికి చేరుకున్నారు. ఇక్కడ ఛైర్మన్ నివాసంలో నియామకపత్రం అందుకున్నారు.

## 17నుండి పెద్దజీయంగారి మఠంలో తిరుప్పావై పారాయణం

### సుప్రభాతసేవ రద్దు

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారుజామున వైఖానస ఆగమోక్తంగా నిద్రనుండి మేల్కొలిపేందుకు నిర్వహించే సుప్రభాతసేవ ధనుర్మాసం ఆరంభంతో రద్దవుతుంది. సుప్రభాతం స్థానంలో పవిత్రమైన ధనుర్మాసంలో గోదాదేవి తిరుప్పావై పాశురాళ్ళ ప్రవచనంతో ఆలయ అర్చకులు,జీయంగార్లు మేల్కొలపడం ఆనవాయితీ. ఈనెల 16వతేదీ వరకు వెంకన్న ఆలయంలో సుప్రభాతసేవ నిర్వహిస్తారు. 17వతేదీ నుండి ధనుర్మాసం ఆరంభం కానుండటంతో తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. నెలరోజులపాటు రోజుకో తిరుప్పావై ప్రవచనంతో స్వామివారిని మేల్కొలపనున్నారు. ఉదయం గంటల నుండి 8గంటల వరకు తిరుప్పావై పాశురాలను పారాయణం చేస్తారు. 2024 జనవరి 14వరకు తిరుమలేశుని ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేస్తారు. తిరుమలలోని పెద్దజీయంగారి మఠంలో తిరుప్పావై పాశురాల పారాయణం నిర్వహించి, భక్తులందరూ పఠించేలా ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తారు.


**డైరెక్టరేట్ జనరల్ రీసెటిల్‌మెంట్**
రక్షణ మంత్రిత్వ శాఖ
ఉద్యోగాలు కావలసినవారిని మరియు ఉద్యోగాలు ఇచ్చేవారిని ఒకే వేదికపైకి తెస్తోంది

**విశాఖపట్నం వద్ద, DGR మాజీ సైనికోద్యోగుల ఉద్యోగ మేళా**
**మాజీ-సైనికోద్యోగులకు రెండవ ఇన్నింగ్స్‌కు**
**సదవకాశం ఏర్పాటు చేస్తోంది**

17 డిసెంబర్ 2023న HADR గ్రౌండ్స్, INS శాతవాహన విశాఖపట్నం వద్ద
సమయాలు : ఉ॥ 09:00 గం॥ నుండి
సమావేశ స్థలం వద్దనే మాజీ-సైనికోద్యోగులు అందరికీ
రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేయబడుతుంది

- తీసుకు రావలసిన డాక్యుమెంట్‌లు: ESM ESM I కార్డ్ తేవడం మరియు ఫొటోగ్రాఫ్‌తోసహా తాజా అయిన CV/బయోడేటా యొక్క ఐదు కాపీలు
- మొదట వచ్చిన వారికి మొదట సర్వీస్ పద్ధతిపై ప్రవేశం
- ఉ॥ 11.30 గం॥లకు రిజిస్ట్రేషన్ ముగించబడుతుంది

ESM ఉద్యోగాలు పొందాలనుకొనేవారికి ప్రయోజనాలు
పలుసార్లు ఉద్యోగ అవకాశాలైనా ధర ఏమీ ఉండదు
నియామక విధానం అత్యంత సరళం, సౌకర్యవంతం
ఉన్నత స్థాయి PSUలు/కార్పొరేట్‌లతో రిక్రూటర్‌లు ఇంటర్‌యాక్ట్

తదుపరి విచారణలకు మరియు సహాయానికి దయచేసి సంప్రదించండి
**జాయింట్ డైరెక్టర్ (SE & CI) డైరెక్టరేట్**
**జనరల్ రీసెటిల్‌మెంట్**
వెస్ట్ బ్లాక్: IV, RK పురం, న్యూ ఢిల్లీ-110066
ఇ-మెయిల్: seopadgr@desw.gov.in
**సంప్రదించండి**
Cdr Rahil Rai drzspne@desw.gov.in
టెలి: 020-26102838, 020-26334319
వెబ్‌సైట్: http://www.dgrindia.gov.in
INS శాతవాహన విశాఖపట్నం వద్ద సంప్రదించండి
MSCPO SP YADAV +91 9137715795, 0891 - 2812164
CBC 10401/11/0011/2324

# గుంటూరు వార్త

## ఎమ్మెల్యే పదవికి, పార్టీకి రాజీనామా

### --ఆళ్ల రామకృష్ణారెడ్డి సంచలన ప్రకటన

మంగళగిరి,డిసెంబర్ 11,ప్రభాతవార్త : ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నట్లు మంగళగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి సోమవారం ఉదయం ఐటిఐస్ క్లెక్స్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు.వైసిపి కూడా రాజీనామా చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆర్కే తెలిపారు.స్పీకర్ ఓమ్పీకర్ రాజీనామా పత్రాన్ని



సమర్పించినట్లు చెప్పారు.తన రాజీనామాకు గల కారణాలను త్వరలో పూర్తిగా తెలియజేస్తానని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆర్కే అధిష్ఠానంపై తీవ్ర మనస్తాపానికి గురై రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.ఎమ్మెల్యే కు వ్యతిరేక వర్గీయులుగా ఉన్న నాయకులంతా సమావేశమైన మరుసటి రోజు రాజీనామా నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.2014,2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఆళ్ల రామకృష్ణారెడ్డి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందారు.టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ముఖ్యమంత్రి తనయుడు నారా లోకేష్ పై గెలుపొందిన నేపధ్యంలో ఆయకు ఖచ్చితంగా మంత్రి పదవి ఇస్తారని అందరూ ఊహించారు.మంత్రి పదవి రాకపోవడం ఎమ్మెల్యే ఆర్కేను కొంత మనస్తాపానికి గురిచేసింది.త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆర్ కె అసెంబ్లీ సీటు లేదని సమాచారం.ఎమ్మెల్యే సీటు బిసి సామాజిక వర్గానికి చెందిన గంజి చిరంజీవికి సీటు ఖాయం అనే వార్త ప్రచారంలో నడుస్తున్న క్రమంలో ఎమ్మెల్యే ఆర్కే రాజీనామాకు సిద్ధపడటం మంగళగిరి రాజకీయాల్లో హీట్ పుట్టించినట్లు అయింది.ఇదే ఆయన రాజీనామాకు ప్రధాన కారణమని స్థానికంగా చర్చ జరుగుతుంది.ఏదేమైనా ఎమ్మెల్యే ఆర్కే ప్రకటన రాష్ట్రంలో పొలిటికల్ హీట్ ను ఒక్కసారిగా పెంచేసింది.

## 'బాబు ష్యూరిటీ' బాండ్లు పంపిణీ

తెనాలి, డిసెంబర్ 11, ప్రభాత వార్త : రాష్ట్రంలో అధికార పార్టీ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ఎజెండా తెలుగుదేశం పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని సోమవారం 2వ వార్డులో పార్టీ వాణిజ్య విభాగం నాయకులు ఈదర వెంకట పూర్ణచంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి ఉమ్మడి ఏజెండా అంశాలను ప్రజలకు వివరిస్తూ రానున్న రోజుల్లో జనసేన, తెలుగుదేశం పార్టీల ద్వారా ప్రజలకు అందించే సంక్షేమ కార్యక్రమాల ఆజెండాను ప్రజలకు వివరిస్తూ షూరిటీ బాండ్లను ప్రతి ఇంటికి పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమంలో కాకుమాను సత్యం, వంపుగళ్ళ రమేష్, మహేష్, కె.యోహాను, దత్తు (బ్రదర్), కన్సెంట్ కార్తీక్ తదితర వార్డు నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా 14వ వార్డులో పార్టీ ఇన్‌ఛార్జి దొప్పలపూడి శ్యామ్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు మాజీ కౌన్సిలర్ గొలియా బేగం, మల్లవరపు విజయ , యసమంద్రి శివ, వెంకటేశ్వరరావు, రమ్య, మసంతం అశోక్, గోపి, బెల్లంకొండ రాము తదితరులు పాల్గొని ప్రతి ఇంటికి వెళ్ళి కార్యక్రమ ప్రాధాన్యతను వివరిస్తూ భవిష్యత్ షూరిటీ బాండ్లను పంపిణీ చేశారు.

## వివిఐటి బాలోత్సవ్ 2023

పెదకాకాని,డిసెంబర్11ప్రభాతవార్త: ప్రపంచ తెలుగుబాలల పండుగ వివిఐటిబాలోత్సవ్ 2023వేడుకలు వివిఐటిప్రాంగణంలో ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీహీరోవెంకటేష్ పాల్గొన్నారు.వద్దాలుగు వేలకుపైగా పోటీదారులతో ప్రారంభమైన



బాలోత్సవ్20అంశాలు 61విభాగాలలో మూడురోజులపాటు 30వేదికలపై వేడుకగా నిర్వహించనున్నారు.ఈవేడుకలనువివిఐటిఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్,కొత్తగూడెంబాలోత్సవ్ వ్యవస్థాపకుడు వాసిరెడ్డి రమేష్‌బాబు,నాగార్జునవిశ్వవిద్యాలయం విశ్రాంత రిజిస్ట్రార్ డా॥రావెలసాంబశివరావు మరియు అమెరికన్ ప్రొఫెసర్ ఎ.ఎస్.ఆర్.టి.ఎస్(ప్రతినిధి)డా॥ దండుశివరామరాజు పోటీలను గాలిలోనికి బెలూన్లను ఎగురవేసి ప్రారంభించారు.వివిఐటి విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్ధులు అందరూ ఆనందంగా ఉండాలని, మట్టుబట్టలు వారు ఆనందంగా ఉంటే మనందరం ఆనందంగా ఉంటామని చిన్నారుల ఆనందం కొరకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడుతాయని తెలిపారు.రమేష్‌బాబు మాట్లాడుతూ విద్యార్ధులలోని నైపుణ్యాలను, సృజనాత్మకతను,ఆలోచనలను పెంపొందించేందుకు బాలోత్సవ్ పోటీలు దోహదపడతాయని జీవితంలో ఇతరఅంశాలపై అవగాహనను బాలోత్సవ్ వంటిపోటీలలోపాల్గొనటంద్వారా పెంచుకోవచ్చని అన్నారు.

## వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీకి రాజీనామా: వరికుంట రోశయ్య

పెదకాకాని,డిసెంబర్11ప్రభాతవార్త: వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలో సముచితస్థానం కల్పించడంలో విఫలమైన పొన్నూరుశాసనసభ్యులు జెండామోసిన కార్యకర్తలను పట్టించుకోని ఎమ్మెల్యే వైఎస్ఆర్



కాంగ్రెస్‌పార్టీలో చేరమని ఆహ్వానించి సముచితస్థానం కల్పించకపోవటమే కాకుండా గతమూడు సంవత్సరాలుగా పలకరించుకూడా దూరంపెట్టి రాజకీయాలు తెలియనటువంటి కొందరిని స్వార్థపరులను అడ్డుపెట్టుకొని మాదిగల పట్ల ఆయన మాదిగలపట్లలో ఆశించిన మేరకు అభివృద్ధి చేయకపోవడం మరియు ముఖ్యంగా పెదకాకాని అంబేద్కర్ నగర్లో గత టిడిపి ప్రభుత్వంలో అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేసినప్పటికీ వైఎస్ఆర్ పార్టీ అభిమానులంగా టిడిపి ప్రభుత్వాసై తిరుగుబాటు జెండా ఎగరవేయటమే కాకుండా నిరసనగా జన్మభూమి కార్యక్రమాలు అడివేయాలని ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయంలో ఉద్యమం చేసి జైలు పాలై వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ గెలవటంలో క్రియాశీలకంగా నియోజకవర్గ మొత్తం మాదిగ పల్లెలో ప్రచారంచేసామని.పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జెండామోసిన కార్యకర్తలను ఇబ్బందిపెట్టె ప్రయత్నం రోజు ఒక్కొక్క వార్త వస్తూనే ఉంది.ఇతరపార్టీలనుంచి వచ్చినవారికి సముచితస్థానం కల్పిస్తూ అవమానించిన ఎమ్మెల్యే వైఖరికి నిరసనగా వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేస్తున్నానని మాజీ యమ్.ఆర్.పి.ఎస్ అధ్యక్షుడు వరికుంట రోశయ్య తెలిపారు.

## వైఖానస సంఘం సేవలు ప్రశంసనీయం

తెనాలి, డిసెంబర్ 11, ప్రభాత వార్త : వైఖానస సంఘీయులు ఆద్యాత్మిక చింతన సమాజానికి పంచడంతో పాటుగా సేవా కార్యక్రమాలను కూడా సామాజిక బాధ్యతగా కొనసాగించే తీరు ప్రశంసనీయమని రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ సలహాదారు జ్వాలపురం శ్రీకాంత్ పేర్కొన్నారు. మండలంలోని పెదరావూరు గ్రామ శివారులో గల మహావిద్యాపీఠం అభయహస్తం సుబ్రమణేశ్వరస్వామి క్షేత్ర ప్రాంగణంలో వైఖానస సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనసమారాధన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమాని సంఘ అధ్యక్షులు మేడూరి శ్రీనివాసమూర్తి అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా పాల్గొన్న దేవాదాయ, ధర్మదాయ శాఖ సలహాదారు శ్రీకాంత్ వైఖానస సంఘీయుల సేవలను తమ ప్రసంగంలో కొనియాడారు. అదే విధంగా



సంఘీయుల ప్రయోజనం కోసం వివాహ పరిచయ వేదిక, నవ వైఖానస రక్షావాహిని ద్వారా సంఘ సభ్యులకే కాకుండా బ్రాహ్మణ సంఘీయులందరికి ప్రయోజనకరమైన కార్యక్రమంగా అభివర్ణించారు. రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణులకు రాజకీయ పరంగా తగు స్థానం కల్పించడంతో పాటు అనేక శాఖల్లో పదవులను కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. అర్చకుల సంక్షేమ పథకాలు అమలు చేయడంలో తమ వంతుగా సహకరిస్తున్నట్లు వివరించారు. అర్చకుల వంశపారంపర్య హక్కును కల్పించడంతో పాటు దేవాదాయశాఖ పరిధిలో ఆలయాల్లో వైఖానస పాంచరాత్ర, ఆదిశైవ, ఆఘమశాస్త్రాల ప్రచారం విఖనస ఆచార్య రామానుజచార్య, ఆదిశంకరుల జయంతులను దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే విధంగా ప్రత్యేక జీవోను జారీ చేసినట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో తెనాలి ప్రాంత బ్రాహ్మణ సమాఖ్యత సంఘ సేవలు వ్యాపించడం అభినందనీయమన్నారు. రక్షావాహిని వ్యవస్థాపకులు రత్నాకరం రామ్‌మనోహర్, దివి యోగానంద చక్రవర్తిలను సంఘం పక్షాన శ్రీకాంత్ సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘీయులు శ్రీకాంత్‌ను ఘనంగా సత్కరించారు. తొలుత ఆధ్యాత్మిక సేవగా సత్యనారాయణ స్వామి వ్రతం, గోపూజ, కార్తీక దామోదరపూజ, విష్ణుసహస్రనామ పారాయణం, వికనస స్తోత్ర పారాయణం కార్యక్రమాలు ఆధ్యంతం భక్తులను సంఘీయులను అలరించాయి. ఈ కార్యక్రమంలో బాష్యం జోగినాధ్, పవన్‌కుమార్‌ల ఆధ్వర్యంలో తదియారాధన కొనసాగింది. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి వేదాంతం మాధవకుమార్, కార్యదర్శి రఘు, కోశాధికారి యోగనంద చక్రవర్తి, నారాయణం వేణుగోపాల్, బ్రాహ్మణ పరిషత్ ప్రధాన కార్యదర్శి పురుషోత్తమశర్మ, టి.ఉషారాణి, తదితర సంఘీయులు వైఖానసలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాకాని శివాలయంలో భక్తుల సందడి

పెదకాకాని. డిసెంబర్11ప్రభాతవార్త: పెదకాకాని శివాలయంలో వేకువజామునే భక్తులుయజ్ఞాలబావి వద్ద పుణ్యస్నానములు అచరించి భక్తిశ్రద్ధలతో ఆలయప్రాం గణములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు నిర్వహించినా రు. అనంతరము శ్రీస్వామివారిని



అమ్మవారిని ప్రత్యేక అభిషేకములు జరిపించుకు న్నారు. భక్తులకు అసౌకర్యములు కలుగకుండ ఆలయ అధికారులు,పాలకమండలి వారుప్రత్యేకచర్యలుతీసుకున్నారు.ప్రత్యేకముగా ఏర్పాటుచేసిన క్యూలైనులుద్వారా భక్తులకుస్వామి వారి దర్శనము తర్వితగతిన అయ్యేవిధముగా క్యూలైనులు నడిపారు.కార్తీకమాస చివరి సోమవారము భక్తులతోఆలయ కార్తీకమాస సందడి నెలకొంది.ఆలయ సహాయకమీషనరు యస్.శ్రీనివాసరెడ్డి,పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు,సభ్యులు భక్తులకు ఏవిధమైన అసౌకర్యములు లేకుండా దగ్గరుండిపర్యవేక్షించినారు.

## విశాఖలో నాదెండ్ల మనోహర్ అరెస్టుకు నిరసనగా రాస్తారోకో

తెనాలి, డిసెంబర్ 11, ప్రభాత వార్త : అధికార పక్షం ప్రజాప్రతినిధుల అక్రమమైన నిర్ణయాలను ప్రశి ్నంచే ప్రతిపక్షం గొంతు నొక్కే విధానం ఇందుకు కొమ్ము కాసే పోలీసుశాఖ అనుసరిస్తున్న దోరిణి ప్రజలు గమనిస్తున్నారని, మరో మూడు నెలలు మాత్రమే అధికారంలో ఉండే ప్రభుత్వానికి కొమ్ము కాస్తూ ప్రజల పక్షాన ప్రశి ్నంచే నేతల పట్ల దురుసుగా వ్యవహరిస్తూ వారిని ఇబ్బంది పెట్టే విధానాలను ప్రజలు హర్షించరని జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పట్ల వైజాక్‌లో పోలీసులు అనుసరించిన తీరును నిరశిస్తూ తెనాలి మార్కెట్ వంతెన సెంటర్‌లో జనసేన నాయకులు తమ ఆందోళనను తీవ్రస్థాయిలో వ్యక్తం చేశారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక జనసేన నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిన రాస్తారోకో వాస్తవ పరిస్థితులను వ్యక్తం చేసే కార్యచరణకు అద్దం పట్టింది. మనోహర్‌ను వెంటనే విడుదల చేయాలని జనసేన నాయకులు డిమండ్ చేశారు. ప్రజల పక్షాన, ప్రజాస్వామ్య రాష్ట్రంలో ప్రశ్నించే హక్కును హరించే పాలకుల తీరును నాయకులు తమ నినాదాలతో ఎండగట్టారు. వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు



భూ ఆక్రమణకు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, వాటిని ప్రశ్నించి నిరసన వ్యక్తం చేసే జనసేన నాయకుల పట్ల పోలీసులు అనుసరిస్తున్న తీరు అమానుషమన్నారు. జగన్ ప్రభుత్వం దొంగల ప్రభుత్వంగా మారిందన్నారు. వైజాక్‌లో అక్రమాలకు, దాడులకు, భూ కబ్జాలకు సెటిల్‌మెంట్‌లకు తెరతీశారని, ప్రతి అంశంలోను జనసేన ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని నాయకులు ప్రభుత్వ దుర్మార్గపు దోరణిని నిరశిస్తూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులకు జనసేన నాయకులకు మధ్య తీవ్ర వాగ్వివాదం తోపులాట స్థాయికి వెళ్ళింది. ఆందోళన కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి బండారు రవికాంత్, జిల్లా పార్టీ నాయకులు ఇస్మాయిల్ బేగ్, తెనాలి నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ పసుపులేటి మురళీకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు దివ్వెల మధుబాబు, పార్టీ నాయకులు తోటకూర వెంకట రమణరావు, షేక్ జాకీర్ హుస్సేన్, వల్లెం మురళి, నియోజకవర్గంలోని క్రియాశీలక జనసేన నాయకులు, కార్యకర్తలు ఆందోళనలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా తెలుగుదేశం పార్టీ నాయకులు నాదెండ్ల మనోహర్‌ను అడ్డుకున్న విషయం పట్ల పోలీసుల తీరును ఎండగడుతూ జనసేన నాయకులకు సంఘీభావం తెలిపారు.

## హామీలు ఇంకా నెరవేరలేదు: ఎంపి గల్లా

గుంటూరు టౌన్, డిసెంబర్ 11, ప్రభాతవార్త : ఆర్థిక మంత్రి ప్రతిపాదించిన గ్రాంట్లు, డిమాండ్లు అదనపు నిధులకు ,తెదేపా తరుపున మద్దతుతెలియజేస్తున్నామని గుంటూరు ఎంపి గల్లా జయదేవ్‌అన్నారు.పార్లమెంట్ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ, తుఫాన్ కారణంగా ఎపిలోని



ఇతర జిల్లాల్లో వేలాది ఎకరాల్లో పంట నాశనమైందన్నారు. రైతులు బాగా నష్టపోయారన్నారు.దీన్ని జాతీయ విపత్తుగా భావించి ఎపికి మధ్యంతర సాయంగా రూ.5వేలకోట్లు ఇవ్వాలని తాను గతంలో విజ్ఞప్తి చేసినప్పటికీ , ఇప్పటివరకు కేవలం రూ.500 కోట్ల కంటే తక్కువ మాత్రమే పంపిణీ చేశారన్నారు. దీన్నిజాతీయ విపత్తుగా పరిగణించాలని తమ నాయకుడు టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు కూడ ప్రధానిని కోరారన్నారు. . ఏపిలో 22లక్షల ఎకరాలకు పైగా పంటల దెబ్బతిన్నాయని తెలిపారు. 10 వేట కోట్లకు పైగా నష్టం వాటిల్లిందన్నారు.ఎన్యూమనేషన్‌ను వేగవంతం చేయాలన్నారు. కేంద్ర బృందాన్ని పంపి త్వరగా నిధులు విడుదలచేయాలని ఎంపి కోరారు. 2024 జూన్ గడువుకుముందే భారత ప్రభుత్వంయొక్క హామీలు అమలు చేయాలని పార్లమెంట్ సాక్షిగా తాను ప్రధాని కోరుతున్నానని ఎంపి గల్లాపేర్కొన్నారు.

## వైకాపా పాలనలో బిసిల సంక్షేమం తిరోగమనం: డాక్టర్ నిమ్మల

గుంటూరుటౌన్,డిసెంబర్ 11,ప్రభాతవార్త: వైకాపా పాలనలో వెనుకబడిన వర్గాలు మరింత పేదరికంలోకి జారిపోయాయని తెదేపా సీనియర్ నేత బిసి



సంక్షేమ శాఖ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు డాక్టర్ నిమ్మల శేషయ్య ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారంఆయన మీడియాతో మాట్లాడారు. బూటకపు హామీలతో బిసివర్గాలను మభ్యపెట్టి వైకాపా అధికారంలోకి వచ్చిందన్నారు. సబ్‌ప్లాన్ నిదులు దారిమళ్లంచి బిసిలకు తీవ్రఅన్యాయం చేసిందన్నారు. బిసి కార్పొరేషన్లను ఉత్సవవిగ్రహాలుగా మార్చి బిసిలకు అన్యాం చేసిందనిఆయన ధ్వజమెత్తారు.

## దేశ నాయకత్వానికి యువత సిద్ధంగా ఉండాలి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబరు11, ప్రభాతవార్త: వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో అంతే వేగంగా భారతదేశం కూడా అభివృద్ధిలో దూకుడును కొనసాగించడం గమనార్హం. భారత్ ఇప్పటి వరకు అభివృద్ధి చెందుతున్న దేశంగా మాత్రమే ఉంది. 2047 నాటికి దేశానికి స్వాత ంత్ర్యం వచ్చి 100ఏళ్ళు పూర్తవుతుంది. అప్పటికి భారతదేశానికి అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలని యువతకు పిలుపునిచ్చారు. ఇందుకు యువత చేసే ప్రతీ ప్రయోగం, ఇన్నోవేటివ్ ఆలోచనలు, సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి అన్ని రంగాలలో దేశాన్ని ముందుకు నడిపించాలన్నారు.





వికసిత్ భారత్ 2047/వాయిస్ ఆఫ్ యూత్ పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రధాని యువతే లక్ష్యంగా సందేశం ఇచ్చారు. సోమవారం యూనివర్సిటీల వైస్‌ఛాన్సలర్‌లు, విద్యా సంస్థల ప్రతినిధులు, అధ్యాపకులతో ప్రధాని వర్చువల్‌గా వికసిత్ భారత్ లక్ష్యాన్ని వెల్లడించారు. ఈసందర్భంగా ప్రధాని మట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా రూపుదిద్దేందుకు యువత సిద్ధంగా ఉండాలన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు సైతం భారత్ అభివృద్ధిని, యువత జ్ఞానాన్ని నిశితంగా పరిశీలిస్తున్నాయని గుర్తుచేశారు. ఇప్పటికే భారత యువత ప్రపంచ సంస్థల అధిపతులుగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో మార్పునకు యువతే ప్రధాన భూమిక పోషించాలన్నారు. అటువంటి మార్పుకు వారే లబ్దిదారులుగా నిలుస్తారని పేర్కొన్నారు. యువత సమయాన్ని వృధా చేయకుండా దేశాన్ని అభివృద్ధి చేసేందుకు ఖర్చు చేయాలని కోరారు. తద్వారా దేశానికి నాయకత్వం వహించేందుకు దేశ జాతీయ అంశాలను ప్రాధాన్యంగా యువతను, విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఆయా విద్యా సంస్థల నిర్వాహకులపై ఉందని సూచించారు. రానున్న 24ఏళ్ళలో దేశాన్ని ఆర్థిక, సామాజిక, పర్యావరణ, వృత్తినైపుణ్యాలు, సమతుల్యత, సుపరిపాలన వంటి ఆంశాలను పరిగణలోకి తీసుకుని అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్స్, అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పగ, ప్రతీకారాలే పల్నాటి పోరు!

### మహాభారతాన్ని పోలిన పల్నాటి యుద్ధం నేటి నుంచి వీరారాధనోత్సవాలు

కారంపూడి, డిసెంబరు 11 ప్రభాతవార్త: పదవీ వ్యామోహం.. దాయాదుల వైరం.. శైవ వైష్ణవ సంఘర్షణల నేపథ్యంలో క్రీస్తు శకం 12వ శతాబ్దంలో జరిగిన పల్నాటి చరిత్రకు ఓ విశిష్టత ఉంది. గతంలో ఎన్నో యుద్ధాలు జరిగాయి. ఎందరో రాజులు గతించారు. ఎన్నో రాజ్యాలు కాలగర్భంలో కలిసిపోయాయి. కానీ, కారంపూడిలో జరిగిన పల్నాటి యుద్ధం మాత్రం నేటికీ పల్నాటి ప్రజల హృదయాంతరాల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంది. ఆనాడు యుద్ధంలో అసువులు బాసిన వీరనాయకుల గుండె చప్పుళ్లు ఇప్పటికీ వినబడుతూనే ఉన్నాయి. ఇక్కడ జరిగే వీరారాధనోత్సవాల్లో కత్తులు నర్తిస్తాయి. పల్నాటి కథకు హృద్యమంగా ఆలపిస్తారు. ఇక్కడ ఏ రాయిని చూసినా పల్నాటి పౌరుషం కళ్లకు సాక్ష్యాత్కరిస్తుంది.

దాదాపు 900 సంవత్సరాలకు పూర్వం నాయకురాలు నాగమ్మకు, బ్రహ్మనాయుడు వర్గాలకు మధ్య జరిగిన భీకర పోరాటపు గుర్తులు నేటికీ చెరిగిపోలేదు. నాటి రాజులు వాడిన కత్తులు, నాటిన వీరనాయకుల శిలలు కారంపూడిలోని వీర్ల దేవాలయంలో పల్నాటి చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా పర్యటకులకు అలరిస్తున్నాయి. పల్నాటి రాజ్యాన్ని అనుగురాజు పరిపాలిస్తున్న రోజుల్లో ఒకసారి కారడవిలో నాగమ్మ ఆధిక్యాన్ని స్వీకరించి సంతృప్తి చెందిన అనుగురాజు నాగమ్మకు కొద్దికాలపు రాజ్యాధికారాన్ని వరంగా ఇవ్వడంతో పల్నాటి చరిత్రకు అంకురార్పణ జరిగింది. అనుగురాజు గతించి బ్రహ్మనాయుడు మంత్రిగా నలగామరాజు వద్ద పరిపాలనా బాధ్యతలు స్వీకరించిన సమయంలో తండ్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోమని నాగమ్మను కోరడంతో విధిలేని పరిస్థితిలో నలగాముడు నాగమ్మకు రాజ్యాధికారం అప్పగించాడు. దీంతో దాయాదుల వైరానికి తెరతీస్తుంది. నాగమ్మ తనకు ప్రాప్తించిన విశేష అధికారంతో బ్రహ్మనాయుడిని దోషిగా చిత్రీకరించి మలిదేవరాజును కారాగారాల్లో వేయించడంతో బ్రహ్మనాయుడు వారిని విడిపించి మాచర్ల రాజ్యం ఏర్పాటు చేసి మలిదేవాదుల పేరుతో బ్రహ్మనాయుడు సుభిక్షంగా పాలన చేస్తుంటాడు. దీంతో కన్ను కుట్టిన నాగమ్మ మాచర్ల రాజ్యాన్ని కైవసం చేసుకోవాలని కుయుక్తులు పన్నుతుంది. నాగమ్మ చెప్పుడు మాటలు విని ఆమె చేతుల్లో నలగామరాజు కీలుబొమ్మ అవుతాడు. కుయుక్తులతో






బ్రహ్మనాయుడిని, మలిదేవరాజులను అడవులకు పంపిస్తుంది. నాగమ్మ నిర్ణీతకాలం పిమ్మట తమ రాజ్యాన్ని అప్పగించమని బ్రహ్మన్న చేసిన విజ్ఞప్తిని మన్నించక దూతగా వచ్చిన అలరాజుని చంపటంతో ఆగ్రహోద్రుడైన బ్రహ్మనాయుడు యుద్ధం అనివార్యమని మలిదేవరాజు తరఫున యుద్ధం చేస్తాడు. యుద్ధంలో చావు తప్పి కన్ను లొట్టపోయి చేతికి దొరికిన నాయకురాలు నాగమ్మకు స్త్రీ అనే కారణంగా ప్రాణభిక్ష పెట్టడంతో నాగమ్మ పారిపోతుంది. యోధానుయోధులైన రాజులందరూ మరణిస్తారు. కన్నమదాసు, బాలచంద్రుడు, మలిదేవరాజులు యుద్ధంలో వీరమరణం చెందుతారు. దీంతో విరక్తి చెందిన బ్రహ్మనాయుడు రాజ్యాన్ని నలగామరాజుకు అప్పగించి గుత్తికొండ బిలంలోకి తపస్సుకై వెళ్లడంతో పల్నాటి యుద్ధం ముగుస్తుంది. ఆనాటి యుద్ధ విశేషాలను పల్నాటి వీరారాధనోత్సవాల పేరుతో అయిదు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తారు. తెలుగు రాష్ట్రాల్లోని 14 జిల్లాల నుంచి వీరాచారవంతులు, కన్నమనీయులు, పిన్నపెద్దలు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. నేటి (మంగళవారం) నుండి పల్నాటి వీరారాధనోత్సవాలు నిర్వహించడానికి పీఠాధిపతి పిడుగు తరుణ్‌చెన్నకేశవ అయ్యవారు, పీఠం నిర్వాహకులు బొగ్గరం విజయ్‌లు ఏర్పాటు చేశారు.

12వ తేదీన రాచగావు: పోతురాజుకు మేకపోతు నైవేద్యం సమర్పించడంతో ఉత్సవాల్లో మొదటి రోజైన రాచగావు ప్రారంభమవుతుంది. మేకపోతు గావు పెట్టడంతో రాచగావు ప్రారంభ మవుతుంది. ఈ కథాగానాన్ని వీర్ల దేవాలయం ప్రాంగణంలో ఆలపిస్తారు. 13వ తేదీన రాయబారం , 14వ తేదీన మందపోరునిర్వహించనున్నారు. 15వ తేదీన కోడిపోరు: జరుగుతుంది. 16వ తేదీన కల్లిపాడు నిర్వహించనున్నారు.

### ఉత్సవాలకు సర్వం సిద్ధం


కారంపూడి, డిసెంబరు 11 ప్రభాతవార్త: పల్నాటి వీరారాధనోత్సవాలకు సర్వం సిద్ధం చేసినట్లు పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యవారు సోమవారం తెలిపారు. 12వ తేదీన రాచగావు, 13న రాయబారం, 14న మందపోరు, 15న కోడిపోరు, 16న కల్లిపాడుతో ఉత్సవాలు జరుగుతాయని ఆయన



తెలిపారు. ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి వీరాచార వంతులు వస్తారని, ఉత్సవాలకు వచ్చేవారికి సౌకర్యాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. ఉత్సవాల ఏర్పాట్లను ఎంపీడీఓ జి.శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ ప్రమీలాబాయితేజానాయక్, ఈఓ కసిన్యానాయక్ పరిశీలించారు. ఆచారవంతులకు వసతి ఏర్పాట్లు, స్నానఘట్టాల పనులను ఏర్పాటు చేశారు.

### జిల్లా ఎస్పీకి ఆహ్వానం

కారంపూడి, డిసెంబరు 11 ప్రభాతవార్త: ప్రపంచ చరిత్ర కలిగిన పల్నాటి వీరారాధనోత్సవాలకు రావాలని పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ అయ్యవారు, పీఠం నిర్వాహకులు బొగ్గరం విజయ్‌లు ఆహ్వానాన్ని సోమవారం అందించారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం



ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాల ఆహ్వానాన్ని అందించారు.

# రాష్ట్ర రాజకీయాల్లో సంచలన మార్పులకు నాందిగా యువగళం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,డిసెంబర్11,ప్రభాతవార్త: రాష్ట్ర రాజకీయాలలో పెను సంచనాలకు నాందిగా లోకేష్ యువగళం పాదయాత్ర నిలవనుంది అని మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జోన్2 ఇన్‌చార్జి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సోమవారం టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌తో కలిసి యువగళం పాదయాత్రలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. అనంతరం తుని నియోజకవర్గంలోని రాజుల కొత్తూరు వద్ద యువగళం పాదయాత్ర 3వేల కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన పైలాన్‌ను నారా లోకేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లోకేష్‌తో పాటు ఆయన సతీమణి నారా బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్, నందమూరి బాలకృష్ణ చిన్నల్లుడు శ్రీభరత్, బాలకృష్ణ కుమారుడు మోక్షజ్ఞ, టిడిపి సీనియర్ నాయకులతో కలిసి ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 3వేల కిలోమీటర్లు పూర్తి చేసుకోవడంతో



రాష్ట్రంలో పండుగ వాతావరణం ఏర్పడిందన్నారు. వరుసగా 6సార్లు టిడిపి విజయం సాధించిన తుని నియోజకవర్గంలోనే యువగళం పాదయాత్ర 3వేల కిలోమీటర్లు పూర్తిచేసుకోవడం మరింత శుభశకునం అని తెలిపారు. 2014 ఎన్నికలకు ముందు పాదయాత్రలో చంద్రబాబు ఎలా టిడిపిని అధికారంలోకి తీసుకువచ్చారో అలానే 2024 ఎన్నికల్లో లోకేష్ యువగళం పాదయాత్ర పార్టీకి అధికారం అందించబోతుందని ప్రత్తిపాటి అన్నారు. యాత్రా క్రమంలో లోకేష్ మాస్ లీడర్‌గా అవతరించడం పార్టీకి మరింత మేలు చేయనుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి తరుపున పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా వెనుకంజ వేయడం కూడా ఖాయమని తెలిపారు. రాష్ట్రంలో అత్యధిక కిలోమీటర్లు పాదయాత్ర చేసిన నేతగా కూడా లోకేష్ నిలవబోతున్నారన్నారు. రైతులు, మహిళలు, యువతకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా జగన్‌రెడ్డి లాగా అభాసుపాలు కాకుండా, చేయగలిగే వాటినే లోకేష్ చెబుతున్నారన్నారు. లోకేష్ యువగళం పాదయాత్ర ప్రజలను మరింత చైతన్యవంతులుగా చేయడమే కాకుండా బయటకు వచ్చేలా చేసిందని అన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టే వైసిపి ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే చైతన్యం తీసుకువచ్చారని అన్నారు. ప్రజాసమస్యలపై అలుపెరగకుండా, సుదీర్ఘ పోరాటం చేస్తున్న లోకేష్‌కు, అరాచకాలకు మారుపేరుగా మారిన జగన్ మధ్య తేడా ఏంటో ప్రజలంతా నిశితంగా గమనిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత వైసిపి తరుపున ఎంతమంది పోటీలో ఉంటారో ఎంతమంది పారిపోతారో ఇప్పటికే ఆ పార్టీ నుంచి ఉన్న వలసలే చెబుతున్నాయని అన్నారు. లోకేష్ యువగళం 3వేల కిలోమీటర్లు సందర్భంగా తలపెట్టిన కార్యక్రమాలన్ని విజయవంతం కావడంతో ప్రత్తిపాటి సోమవారం అన్నవరంలోని సత్యనారాయణ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనాలిచ్చారు.

## పేదల కడుపు నింపుతోన్న అన్నా క్యాంటీన్

చిలకలూరిపేట,డిసెంబర్11,ప్రభాతవార్త: పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నక్యాంటిన్ ద్వారా ఎంతోమంది పేదలకు, యాచకులకు, కార్మికులకు ప్రతి రోజు పరిశుభ్రమైన, రుచికరమైన భోజనం అందిస్తూ వారి కడుపు నింపుతున్నారు. సోమవారం కళ్యాణి సెంటర్‌లో 650 మంది పేదలకు మంచి రుచికరమైన భోజనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉదయ్‌శంకర్‌సింగ్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు తదితర టిడిపి నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని తమ సేవలను అందించారు.

## నాదెండ్ల మనోహర్ అరెస్ట్‌ను ఖండించిన జనసేన నాయకులు

చిలకలూరిపేట,డిసెంబర్11,ప్రభాతవార్త: విశాఖపట్నంలో జనసేన పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను, జనసేన పార్టీ నాయకులకు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ ఖండించారు. సోమవారం జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం పార్లమెంట్ సభ్యుడు సత్యనారాయణ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో భాగంగా నిర్మిస్తున్న కట్టడానికి వాస్తుదోషం ఉందని రోడ్డు మూసివేయడాన్ని నిరసిస్తూ జనసేన పార్టీ నాయకులు నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడాన్ని వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకానికి నిదర్శనం అని రాజారమేష్ మండిపడ్డారు. ప్రజల కోసం విశాఖ టైకూన్ జంక్షన్ తెరవాలి అని నిరసన తెలపటానికి వెళుతున్న నాదెండ్ల మనోహర్‌ను నోవాటెల్‌లో అడ్డుకోవడం వైసిపి నీచ రాజకీయం అని అన్నారు. ఈ సమావేశంలో షేక్ మునీర్ హసన్ తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.



## 33వ వార్డులో సిమెంట్ రోడ్ నిర్మాణ పనుల పరిశీలన



చిలకలూరిపేట టౌన్, డిసెంబర్ 11, ప్రభాతవార్త: పట్టణంలోని 33వ వార్డు సంజీవనగర్ నందు రూ20లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణపనులను సోమవారం మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చక్కల గోవిందరావులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఈ తోట వెంకటరమణ, మాజీ సొసైటీ ఛైర్మన్ తోట బ్రహ్మస్వాములు, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాథం, వార్డ్ ఇన్‌చార్జి కిషోర్, మరియు వార్డు నాయకులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

చిలకలూరిపేట,డిసెంబర్11,ప్రభాతవార్త: మండలంలోని గంగన్నపాలెం శివారులో సోమవారం తెల్లవారుఝామున పల్నాడు జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మెరుపు దాడులు చేశారు. అధికారులకు అందిన విశ్వసనీయమైన సమాచారం మేరకు ఈ మెరుపు దాడులను వారు నిర్వహించారు. ఈ దాడులలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యపు లోడుతో వెళుతున్న వాహనాన్ని నిఘావేసి పట్టుకొన్నారు. ఈ సందర్భంగా అధికారులు తెలిపిన వివరాల ప్రకారం వాహనంలో పిడిఎస్ బియ్యం 112 సంచులు, మరియు తెలుపు ప్లాస్టిక్ 21 సంచులు మొత్తం 133 సంచులుగా గుర్తించామన్నారు. అనంతరం వాహన డ్రైవర్ మరియు యజమాని అయిన ఇళవరపు నాగేశ్వరరావును అరెస్ట్ చేశారు. ముసాయిదా మధ్యవర్తిత్వాన్ని రూపొందించి నేరస్థులపై క్రిమినల్ కేసులు,6ఎ కేసులు నమోదు చేయాలని చిలకలూరిపేట సిఎస్‌డిటిని జిల్లా అధికారులు ఆదేశించారు. షుమారు 66.5 క్వింటాళ్ల బరువున్న 133 బస్తాలను సీజ్‌చేసి ఎంఎల్ఎస్ పాయంట్ చిలకలూరిపేట స్టాక్‌పాయింట్‌కు అధికారులు తరలించారు. అదుపులోకి తీసుకున్న అశోక్ లేలాండ్ వాహనాన్ని ఎస్‌హెచ్ఓ చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ రూ 2,32,750గా, వాహనపు విలువ రూ 2,00,000గా అధికారులు తెలిపారు.



## క్రోసూరులో పంట కోత ప్రయోగం

క్రోసూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త : మండల కేంద్రమైన క్రోసూరులో పంట కోత ప్రయోగం నంద్యాల పెద ఏడుకొండలు పొలంలో అధికారులు సోమవారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి వేణుగోపాల్ ఈ సందర్భంగా మాట్లాడారు. పంటకోత ప్రయోగాల ద్వారా దిగుబడి అంచనా



వేయడం జరుగుతుందన్నారు. పంటల భీమా పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రైతు భరోసా కేంద్ర సిబ్బంది అలసత్వం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్‌లో వరి, పత్తి, మిరప పంటలలో నాలుగు పంటకోత ప్రయోగాలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. వరి దుబ్బులను కోసి, నూర్చి తూకం వేయగా 25 చ.మీ. వైశాల్యంలో 17,350 కిలోల పచ్చి ధాన్యం వచ్చిందన్నారు. అంటే ఎకరాకు 37 బస్తాల దిగుబడితో సమానమని అధికారి వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సిబ్బంది ప్రదీప్, గోపి పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ఖోఖో టోర్నమెంట్ విజేతలకు బహుమతులు

నరసరావుపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త : ఖోఖో పోటీలలో విజేతలైన వారికి బహుమతులను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం అందజేశారు. స్థానిక విక్టరీ డిగ్రీ కళాశాలలో నాగార్జున యూనివర్శిటీ అంతర్ కళాశాల ఖోఖో టోర్నమెంట్ నిర్వహించారు. ఎనిమిది కళాశాలలకు



చెందిన ఖోఖో జట్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. విక్టరీ డిగ్రీ కళాశాల విజేతగా నిలిచింది. కార్యక్రమానికి పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, కళాశాల సెక్రటరీ ఒద్దుల సుబ్బారెడ్డి, డైరెక్టర్లు మైనీడి శ్రీనివాసరావు, యేరువ కోటిరెడ్డి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ యూనివర్శిటీ స్థాయిలో ఖోఖో పోటీలను విక్టరీ డిగ్రీ కళాశాలలో నిర్వహించడం సంతోషమన్నారు. అదే విధంగా పోటీలలో విక్టరీ డిగ్రీ కళాశాల ప్రథమ స్థానంలోనూ, ఇంకొల్లు కళాశాల జట్టు ద్వితీయ, కృష్ణవేణి డిగ్రీ కళాశాల జట్టు తృతీయ స్థానం సాధించాయని వారికి అభినందనలు తెలిపారు. విజేతలకు బహుమతులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ అధికారులు, వివిధ కళాశాలల పిడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో పేదలకు టార్పలిన్ పట్టలు అందజేత

నరసరావుపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త : ఇటీవల కురిసిన తుఫాన్ వర్షాలకు దెబ్బతిన్న ఇళ్ళకు సంబంధించి టార్పలిన్ పరదాల పంపిణీ కార్యక్రమాన్ని పల్నాడు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక కోటప్పకొండరోడ్డులో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 కుటుంబాలకు నాణ్యమైన టార్పలిన్ పరదాలను అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అదే విధంగా సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దెబ్బతిన్న పది ఇళ్ళకు ఇంటికి రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే ఇళ్ళ పట్టాలను వార్డులో 280 మందికి అందజేయడం జరిగిందన్నారు. మిగిలిన వారికి త్వరలోనే రెండవ విడతలో అందిస్తామన్నారు. రూ.5.50 కోట్లతో స్థానిక వార్డులో సి.సి.రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సదుపాయం కల్పించినట్లు తెలియజేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. రూ.3.50 కోట్లతో రక్తనిధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వలన ఎంతో ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాము, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

## 'రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి'

నరసరావుపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. సోమవారం వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను టిడిపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని లక్ష్మీపురం, ఉప్పలపాడు, పెట్లూరివారిపాలెం తదితర ప్రాంతాల్లో తమ పార్టీ కేంద్ర బృందం పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించడం జరిగిందన్నారు. పంట చేతికి వచ్చే



దశలో పంట మొత్తం పాడైపోయిందన్నారు. రైతులు ఒక పక్క ఆవేదనలో ఉంటే ప్రభుత్వం మాత్రం పరిశీలిస్తాం, సర్వే చేస్తామంటూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. ముఖ్యమంత్రి పొలాలను పరిశీలించకుండా రెడ్‌కార్పెట్ వేసుకొని వెళ్ళి రావడం విడ్డూరంగా ఉందన్నారు. కనీసం రైతుల బాధలు ఏ విధంగా ఉంటాయో తెలియని ప్రభుత్వం వారికి న్యాయం ఎలా చేస్తుందని డాక్టర్ అరవింద్‌బాబు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు మన్నవ మోహన్‌కృష్ణ, దాసరి ఉషారాణి, మద్దూరి వీరారెడ్డి, కొల్లి బ్రహ్మయ్య, కడియం కోటి సుబ్బారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'డయల్ యువర్ ఆర్టీసీ డిఎం'

నరసరావుపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త : నరసరావుపేట ఆర్టీసీ డిపో పరిధిలో మంగళవారం డయల్‌యువర్ ఆర్టీసీ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి సోమవారం తెలియజేశారు. కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ డిపో పరిధిలోని సమస్యలపై 9959225428 అనే నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలపాలన్నారు. ప్రయాణికులు తమ ఫిర్యాదులను ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రయాణికుల ఫిర్యాదులు, వారి సలహాలను స్వీకరిస్తామన్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను కల్పించేందుకై ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని డిపో మేనేజర్ వీరాస్వామి తెలియజేశారు.

## కార్తీక వన సమారాధనలు ఆనందం...ఆరోగ్యం

నరసరావుపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త : కార్తీక వన సమారాధనలు ఆనందంతో పాటు ఆరోగ్యాన్ని అందిస్తాయని విశ్వజనని ఫౌండేషన్ ఆర్యవైశ్య వ్యవస్థాపక అధ్యక్షులు బొగ్గారపు బ్రహ్మానందం అన్నారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తి, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో కార్తీక వన సమారాధనను ఘనంగా నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ జూలుగంటి మురళీమోహన్‌గుప్తా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సాంప్రదాయాల పరిరక్షణ, సమాజ మంచి కోసం ఆర్యవైశ్యులు ముందుండి నడిపిస్తారని తెలియజేశారు. బ్రహ్మానందం మాట్లాడుతూ సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం, కార్తీక వన సమారాధన తదితర కార్యక్రమాలు విజయవంతంగా జరిపేందుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కాకుమాను సత్యనారాయణ, జి.సీతారామాంజనేయులు, డాక్టర్ గాయత్రి సురేష్, రెడ్డి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్ అరెస్ట్‌కు ఖండన

నరసరావుపేట టౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త : జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అరెస్ట్‌ను నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ సోమవారం ఖండించారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విశాఖలో మనోహర్‌తో పాటు వీర మహిళలను, జన సైనికులను అరెస్ట్ చేయడం శోచనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో పోలీసులు ఇటువంటి అక్రమ అరెస్ట్‌లకు పాల్పడటం దారుణమన్నారు. జనసేన పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రజాస్వామ్యయుత పద్ధతిలో నిరసన తెలియజేయడం ఎటువంటి తప్పు కాదన్నారు. సమస్యలు ప్రజలకు తెలియజేయడం, ప్రభుత్వానికి చెప్పడం ప్రతిపక్షాల బాధ్యత అన్నారు. పోలీసులను అడ్డు పెట్టుకొని ప్రభుత్వాన్ని ఎక్కువకాలం నడపలేరని నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ అన్నారు.

## తెదేపా ఓట్ల తొలగింపుపై తహశీల్దార్‌కు ఫిర్యాదు



నూజెండ్ల,డిసెంబర్11,ప్రభాతవార్త: మండలంలోని కమ్మవారిపాలెం గ్రామంలో తెదేపా సానుభూతిపరుల ఓట్లను వైకాపా అక్రమంగా తొలగిస్తుందని జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. సోమవారం ఈ మేరకు మండల తహశీల్ధార్‌కు వినతిపత్రం అందజేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ ఛారిటి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం



బొల్లాపల్లి, డిసెంబర్ 11,ప్రభాత వార్త: ఎస్వీ ఛారిటి ఛైర్మన్ పోక వెంకట్రావు అధ్యక్షతన మండలకేంద్రమైన బొల్లాపల్లిలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు సోమవారం నిర్వహించారు. కాటూరి మెడికల్ కాలేజి హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది పాల్గొని ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. చుట్టు పక్కల గ్రామాలకు చెందిన పెద్ద సంఖ్యలో హాజరుకాగా పోక వెంకట్రావు భోజన వసతి కల్పించారు.

## భక్తిశ్రద్ధలతో కోటి దీపోత్సవం



వినుకొండ,డిసెంబర్11,ప్రభాతవార్త: పట్టణంలోని బోసుబొమ్మ సెంటర్ నందు సాయిబాబా మందిర ఆవరణలో కార్తీక సోమవారం పురస్కరించుకొని కోటి దీపోత్సవం కార్యక్రమం 6వేల ప్రమిదలతో నిర్వహించారు. ఆలయ కమిటితో పాటుగా అర్చకులు పోతుకూచి వెంకట శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో పరమేశ్వరుడికి ప్రత్యేక అభిషే కాలు, పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## 'విద్యార్థి మేలుకో-భవిష్యత్ కాపాడుకో' పోస్టర్ల ఆవిష్కరణ

వినుకొండ,డిసెంబర్11,ప్రభాతవార్త: పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు చేతుల మీదుగా టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి మేలుకో భవిష్యత్తు కాపాడుకో అనేక పోస్టర్లు సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత విద్యారంగం భ్రష్టుపట్టిందన్నారు. విద్యాలయాలను వైకాపా కార్యాలయాలుగా మార్చేశారన్నారు. విద్యార్థులు, యువతకు అవగాహన కలిగేలా టిఎన్ఎస్ఎఫ్ నాయకులు కార్యక్రమాలు నిర్వహించి చైతన్యపరచాలని దిశ నిర్ధేశం చేశారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు, నియోజకవర్గ అధ్యక్షులు నర్రా కిషోర్, అధికార ప్రతినిథి వీరగంధం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## జీతాలు చెల్లించాలని సమ్మె నోటీసు అందజేత



నూజెండ్ల,డిసెంబర్11,ప్రభాతవార్త: మండలకేంద్రమైన నూజెండ్ల ఎంఈవో కార్యాలయంలో సమగ్ర శిక్ష అభియాన్‌లో కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న మండల సిబ్బంది గత 4నెలల నుంచి జీతాలు చెల్లించడం లేదని తక్షణమే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21 నుంచి సమ్మెకు వెళ్తున్నట్లు ఎంఈవో సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌టి యు నాయకులు కె. బాలకృష్ణ, గంటా నాగేశ్వరరావు, యుటిఎఫ్ నాయకులు అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రొంపిచర్లలో సెమీ క్రిస్మస్ వేడుకలు

రొంపిచర్ల, డిసెంబర్ 11 ప్రభాతవార్త : మండల కేంద్రమైన రొంపిచర్లలో సెమీ క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కుల పెద్దలు, పాస్టర్లు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ప్రత్యేక ప్రార్ధనలను నిర్వహించారు. మత పెద్దలకు నూతన



వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. శాంతి, సహనం, ప్రేమ అలవర్చుకోవాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు

నకరికల్లు, డిసెంబర్ 11 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాల ఆవరణలోని స్విమ్మింగ్ ఫూల్‌లో పోటీలను నిర్వహించారు. వివరాలను అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వై.వి.సుబ్బారెడ్డి తెలియజేశారు. ముఖ్యఅతిథిగా అధ్యక్షులు డాక్టర్ ఏఎవి రామలింగారెడ్డి హాజరయ్యారు. పోటీలలో 14 మంది స్విమ్మర్లను ఎంపిక చేశారు. విజేతలైన వారు రాబోయే ఈవెంట్‌కు పల్నాడు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తారని తెలియజేశారు. అదే విధంగా డిసెంబర్ 16,17 తేదీలలో పట్టణంలో 9వ సబ్ జూనియర్, జూనియర్ వింటర్ ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరుగుతాయని ఈ సందర్భంగా కార్యదర్శి వై.వి.సుబ్బారెడ్డి తెలియజేశారు.

## అఖిలపక్షం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం

రొంపిచర్ల, డిసెంబర్ 11 ప్రభాతవార్త : రాష్ట్రంలోని రైతాంగ సమస్యలపై సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, విజయ్‌కుమార్, కాసా రాంబాబు, రామారావు, గూడూరు శేఖర్, ఉలవలపూడి రాము, టి.బాబురావు, షేక్.అద్రూఫ్, ఎస్ఎం బాషా, మస్తాన్‌వలి, జాన్‌పాల్, వై.వెంకటేశ్వరరావు, సుభాని, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14న కలెక్టర్ కార్యాలయం వద్ద తుఫాన్ బాధిత రైతుల సమస్యలపై జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తుఫాన్‌తో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. పంటలు చేతికి వచ్చే సమయంలో ఇటువంటి తుఫాన్ రావడం బాధాకరమన్నారు. రైతులు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పూర్తిగా నష్టపోయారని ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు.

## స్పందన పిర్యాదులపై సత్వరం స్పందించాలి

బాపట్లరూరల్, డిసెంబర్11, ప్రభాతవార్త : స్పందన పిర్యాదులపై అధికారులు సత్వరం స్పందించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో జిల్లాలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన పిర్యాదు దారుల అర్జీలను పరిశీలించి చట్ట పరిదిలో పరిష్కరిస్తామన్నారు. స్పందన కార్యక్రమంలో 60 పిర్యాదులువచ్చాయన్నారు. వీటన్నింటిని సంబందిత పోలీస్‌స్టేషన్‌కు పంపించటం జరిగిందన్నారు. స ్పందన పిర్యాదులపై తక్షణమే అధికారులు విచారణ చెపట్టిచట్ట ప్రకారం తగినచర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. స్పందన పిర్యాదులపై అలసత్వం వహిస్తే సహించేదిలేదన్నారు. అందువలన జిల్లా లో ని అధికారులందరూ స ్పందన పిర్యాదులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధిషనల్ ఎస్పీ పి. మహేష్, స్పందన ఇన్స్‌పెక్టర్ మాలకొండయ ,సిబ్బ ందితదితరులు పాల్గొన్నారు.



## మాడా సుబ్రమణ్యం ఉచిత అన్న సంతర్పణ

బాపట్లరూరల్, డిసెంబర్11, ప్రభాతవార్త : ప్రజా సేవలో తానెప్పుడూ ముందజలో ఉంటానని అందులో భాగంగానే కార్తీక మాసంలో నాల్గు సోమవారాలు తీరానికి వచ్చేటువంటి భక్తులకు, పర్యాటకులకు ఉచిత అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని టిడిపిసీనియర్‌నాయకులు, నల్లమోతువారిపాలెం సర్పంచ్ మాడా సుబ్రమణ్యం అన్నారు. కార్తీకపౌర్ణమి సందర్భంగా బాపట్ల నియోజవకర్గం లోని బాపట్ల మండలపరిదిలో సూర్యలంక సముద్రతీరంలో కార్తీక మాసం చివరి సోమవారం కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం సర్పంచ్ అధ్వర్యంలో భారీగా ఉచిత అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో సూర్యలంక సముద్రతీరంలో స్నానాలు అచరించడానికి వచ్చేటువంటి భక్తులు, పర్యాటకులకు మానవ సేవే మాధవ సేవ అని భావించి రాజకీయాలతో సంభందం లేకుండా కార్తీక మాసంలో వచ్చేటువంటి నాల్గు సోమవారాలు ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చెపట్టామని ఆయన తెలిపారు. అనేక శక్తులు తనను ఉచిత అన్న ప్రసాద వితరణకార్యక్రమానికి అడ్డంకులు పెట్టారన్నారు. కాని ఒంటిరిగా అనేక శక్తులను ఎదుర్కొంటూ తానుఅనుకున్న కార్యక్రమాన్ని నిర్విరామంగా అ భగవంతుడి కృపతో పూర్తి చేయగలిగానన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయానికి తాను కృషి చేస్తానన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసి గెలుపు విధంగా పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, భక్తులు, పర్యాటకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పుష్పయాగమహేశ్వరునిగా భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు

బాపట్ల, డిసెంబర్11, ప్రభాతవార్త : పట్టణంలోని ఎస్‌ఎస్పీ అగ్రహారం శ్రీ గంగాపార్వతీవర్ధనీ సమేత రామలింగేశ్వరస్వామి వారి దేవాలయంలో సోమవారం స్వామివారు పుష్పయాగమహేశ్వరునిగా భక్తులకుదర్శనమిచ్చారు. కార్తీక మాసం మొదటి సోమవారం ప్రాతకాల అభిషేక అనంతరం శోభాయమానంగా భక్తజన నేత్రపర్వంగా పుష్పయాగ మహోత్సం అత్యంత వైభవంగా జరిగింది. అలయ అర్చకులు కొల్లిపర వెంకటశివవరప్రసాద్ స్వామి అధ్వర్య ంలో స్వామివారికి ప్రత్యేక పజలు నిర్వహించి అలంకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులుఅ ధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలయఅర్చకులు గూడూరు చిట్టిబాబు, కృష్ణ భాస్కర్, వంగులూరి కౌండిన్య, నెమలికంతి హనుమంతరావు, అలయ దర్మకర ్త అదూరిహరినారాయణ, యల్లాప్రగడ రమణ, భక్తులు తదితరలు పాల్గొన్నారు. అఖరి సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు ,దీపార్చనలు చేశారు.



## భగవంతుని సేవ విశేష ఫలితాన్నిస్తుంది

పొన్నూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త: భగవంతుని సేవ విశేష ఫలితాన్నిస్తుందని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయంలో గత నెల రోజుల నుంచి జరిగిన అన్న సంతర్పణ కార్యక్రమం సోమవారంతో ముగిసింది. ఈ సందర్భంగా నెల రోజులపాటు ఈ కార్యక్రమంలో పాల్గొని వడ్డ చేసిన వాలంటీర్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆకుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్తీక మాసంలో అన్ని దేవాలయాల్లో భక్తులకు అన్న సంతర్పణ ఏర్పాటు చేస్తారని, అదే విధంగా ఇక్కడ



కూడా ఏర్పాటు చేయాలని తలంచిన వట్టిప్రోలు రంగారావు, ఆకుల రామమోహన్, అమిరినేని సాంబశివరావుల కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమాన్ని రానున్న రోజుల్లో కూడా కొనసాగించే విధంగా చూడాలని, అందుకు వారికి భగవంతుడు ఆశీస్సులు అందించాలని కోరారు. అన్ని దానముల కన్న అన్నదానమె మిన్న అన్న ఆర్యోక్తిని అనుసరించి కార్తీక మాసంలో ఇలాంటి మంచి సేవా కార్యక్రమాన్ని సహృదయంతో నిర్వహించిన వీరు ధన్యులన్నారు. ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరినారాయణరావు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని, కార్తీక మాసంలో ఇలాంటి అన్న సంతర్పణ కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తాయన్నారు. ఎమ్మెల్యే సహకారంతో తాము చేసే కార్యక్రమంలో 40శాతం భారం తగ్గినట్లయిందన్నారు. ఈ కార్యక్రమానికి పరోక్షంగా, ప్రత్యేక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుకుదుటి రఘురాం విద్యాసాగర్, తాళ్ళూరి ఉమ, బొద్దులూరి రంగారావు, కందుల వెంకట సుబ్బారావు, రుద్రపాటి ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారితే నాట్స్ లక్ష్యం

పొన్నూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త: మహిళా సాధికారతే లక్ష్యంగా నాట్స్ (ఉత్తర అమెరికా తెలుగు సంఘం) సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని చింతలపూడి ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి కళ్యాణ మండపంలో సోమవారం జరిగిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళలు చేతి వృత్తుల ద్వారా ఆర్థిక స్వాలంభన సాధించాలన్నారు. మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడినప్పుడే దేశ, రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. దాతలు అందించిన సహకారాన్ని సద్వినియోగం



చేసుకోవాలన్నారు. నాట్స్ సంస్థ డైరెక్టర్ మంచికలపూడి శ్రీనివాసబాబు మాట్లాడుతూ వంద మంది సభ్యులతో ఏర్పడిన సంస్థ నేడు దాదాపు 20వేల మంది సభ్యులతో ముందుకు సాగుతుందన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో తాగునీరు, వైద్యం, విద్యపై ఖర్చు చేస్తూ నాట్స్ సంస్థ ముందుకు సాగుతుందన్నారు. అవసరమైన మహిళలకు శిక్షణ ఇస్తామని చెప్పారు. మరో అతిథి మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ నాట్స్ సంస్థ పేదలకు చేయూతనిచ్చేందుకు ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ రోజు 34మంది మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మూడు దశాబ్దాలకు పైగా ఈ ప్రాంతంలో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారన్నారు. నరేంద్రకుమార్‌ను తామంతా ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తోట ప్రసాద్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, చలమశెట్టి సీతారామయ్య, పిన్నమనేని కోటేశ్వరరావు, లక్ష్మీనారాయణచౌదరి, బండ్లమూడి బాబూరావు, మొవ్వా వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన యువత ఓటు హక్కు పొందాలి

పొన్నూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త: అర్హులైన యువత ఓటు హక్కు పొందడంతో పాటు ఓటు హక్కును వినియోగించాలని తహశీల్దార్ ఎస్. శ్రీకాంత్ కేదార్‌నాథ్ కోరారు. స్థానిక వివిఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం స్వీప్(సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమంలో భాగంగా కళాశాలలోని యువతకు అవగాహన కల్గించారు. ఓటు




# బాపట్ల జిల్లా వార్త



## ఘనంగా అన్నం జన్మదినోత్సవ వేడుకలు

బాపట్ల, డిసెంబర్11, ప్రభాతవార్త : మాజి శాసన మండలి సభ్యులు, బిజేపి నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ జన ్మదిన వేడుకలను సోమవారం పట్టనంలోని కాపు కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నంకు జన్మదినోత్సవ శుభాకాం క్షలు తెలిపారు. ఉదయం నుంచి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయడానికి అన్నం అభిమానులు ఆయన స్వగృహం వద్దకు వెల్లి శుభాకాంక్షలు



తెలియజేశారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద బాపట్ల మీడియా సభ్యుల అధ్వర్యంలో ఆయన జన ్మదినాన్ని పురస్కరించుకుని భాణా సంచా కాల్చారు. అనంతరం ఏర్పాటు చేసిన భారి కేక్ ను కట్ చేశారు. అక్కడి నుంచి స్థానిక కాపు కళ్యాణ మండపంలో అభిమానులు ఎర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్‌చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. నా పై అభిమానంతో తనకు శుభాకాంక్షలు



తెలియజేసిన ప్రతి ఒక్కరికి తాను రుణ పడి ఉంటానని ఆయన తెలిపారు. తాను ఎప్పుడూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటానన్నారు. అనంతరం కాపు సేవా సమితి అధ్వర్యంలో గజమాలతో ఆయనను ఘనంగా సన్మానించారు. అభిమానులు అయనను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఢీల్లిలో ఆంధ్రప్రదేశ్ భాజాపా కో ఆర్డినేటర్ పూరిగళ్ళ రఘురాం, భాజాపా మాజి జాతీయ కార్యదర్శి రామేశ్వర ప్రసాద్ చౌరాంయా(భీహార్) మాజి ఎమ్మెల్యే అన ంత వర్మ, మాజి మున్సిపల్ చైర్మన్ నరాలశెట్టి ప్రకాషరావు, కాపు సేవా సంఘం అద్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.

## వేగేశన అధ్వర్యంలో 47 యానాది కుటుంబాలకు రూ.5 వేలు నగదు పంపిణి

బాపట్ల, డిసెంబర్11, ప్రభాతవార్త : పట్టణంలోని 3వ వార్డు యానాది కాలనీకి చెందిన 47 కుటుంబాలకు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేం ద్రవర్మ సోమవారం



ఆర్దిక సహాయాన్ని అందించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బాధితులకు నగదు పంపిణి కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత మాజి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు బాపట్ల పట్టణ పర్యటనలో తుఫాను బాధితులకు ప్రకటించిన ఆర్దిక సహాయాన్ని అందించటం జరిగిందన్నారు. దీనిలో భాగంగా పట్టణంలోని యానాది కాలనీ పూర్తిగా నీట మునిగి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బ ందులు పడుతున్నారన్నారు. పరిస్థితిని స్వయంగా పరిశీలించిన చంద్రబాబు స్పందించి బాధితులకు ఒక్కొక్క కుటుంబానికి రూ. 5వేల నగదును పంపిణి చేయాలని సూచించారన్నారు. నారా చంద్రబాబు నాయుడు మౌంచింగ్ తుఫాను విపత్తును జాతీయ విపత్తుగా పరిగణించి బాధితులను ఆధుకోవాలని దేశ ప్రధాని నరేంద్రమోడికి లేఖ రాసారన్నారు. బాపట్ల జిల్లా అయినప్పటికి ఇంకా కొన్ని ప్రాంతాలు వర్షం వస్తే జలాశయాలుగా మారుతున్నాయన్నారు. జిల్లా కేంద్రంలోని ఇటువంటి దుస్ధితి ఉండటం భాదాకరం అన్నారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్ టు రిచ్ పదకాన్ని ఫైలెట్ ప్రాజెక్టుగా ఇక్కడి నుంచి ప్రారంబిస్తామన్నారు. వీరదరికి పక్కా ఇళ్లు కట్టించి రోడ్లు వేసి నివేశ పట్టాలను మంజూరు చేస్తానని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబాలు, తదితరులు

## శివ..శివ నామంతో హోరెత్తిన శివాలయాలు

కొల్లిపర, డిసెంబరు 11 ప్రభాతవార్త: కార్తీకమాసం..కృష్ణానదిలో స్నానాలు..ఆలయాలలో ప్రత్యేక పూజలు...వంటివి చేస్తూ మహిళలు శివన్నామస్మరణలో పూర్తిగా లీనమై భక్తిపారవశ ్యంలో మునిగితేలారు. ఆఖరు కార్తీక సోమవారం కావటంతో శివాలయాల్లో భక్తులు స్వామివారిని





దర్శించుకునేందుకు పోటెత్తారు. శివ..శివ..అనుకుంటూ ఆలయం అంతా హోరెత్తించారు. ఉదయాన్నే కృష్ణానదిలో స్నానమాచరించి శివాలయంలో ధీపాలు వెలిగించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా మండల కేంద్రం కొల్లిపర శ్రీగంగా పార్వతీ సమేత శ్రీముక్తేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక సోమవారం పురస్కరించుకుని భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసారు. అర్చకులు కొల్లిపర కుటుంబరావు స్వామి వార్లకు ఆకాశధీపం పూజ, పల్లకీసేవ జరిగింది. మహన్యాసపూర్వక ఏకదశ రుద్రాభిషేకాలు, పంచామృతాలు, 12 ఫలాల రసాలతో స్వామి వారికి అభిషేకం చేయటం, అమ్మవారికి అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమం, శ్రీభద్రకాళీ, శ్రీవీరభద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం బిల్వపత్రాలతో స్వామి వారికి అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమాలు జరిగాయి. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. కొందరు ఉదయం సమయాల్లో..మరి కొందరు మహిళలు సాయంత్రం వేళల్లో అభిషేకం చేయించుకున్నారు. ఉపవాసంతో సాయసంధ్యావేళ కొందరు భక్తులు వత్తులతో ధీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా అర్చకులు కుటుంబరావు మాట్లాడుతూ ఈ కార్తీకమాసంలో స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేయటం వలన సర్వసౌభాగ్యములు, మారేడు ధలాళతో శివ అష్టోత్తరం వల్ల భోగభాగ్యాలు, వీరభద్రస్వామి పాలాభిషేకం వలన నరఘోష నివారణ జరుగునని తెలియజేసారు. అర్చకులు చిలుకూరు వెంకటేశ్వరశర్మ కార్తీకమాసం విశిష్టతపై వివరిస్తుంటే భక్తులు శ్రద్ధగా ఆలకించారు. శ్రీజనార్ధనస్వామి ఆలయంలో అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేసారు. ఇదే విధంగా కార్తీకమాసం పురస్కరించుకుని మండలంలోని అత్తోట, తూములూరు, మున్నంగి, వల్లభాపురంతో పాటు పలు గ్రామాలలోని శివాలయాలలో ఘనంగా పూజలు నిర్వహించారు. గ్రామం చల్లగా ఉండాలని..ఆయురాగ్యోగాలతో తమ కుటుంబం చల్లగా ఉండాలని భక్తులు స్వామివారిని వేడుకున్నారు. మహిళలు సాయంత్రం వరకు ఉపవాసం ఉండి ఇంట్లో

---

హక్కును ఆయుధంగా ఉపయోగించుకొని యువత దేశానికి, రాష్ట్రానికి మంచి నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. ఓటు హక్కు కలిగిన వారు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు ఎలా పొందాలి..? అందుకు సంబంధించిన వివరాలను విద్యార్థులకు తెలియజేశారు. నేటి యువత సమాజంలోని ఓటర్లను కూడా చైతన్య వంతులుగా చేసి ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కు న్యాయబద్ధంగా ఉపయోగించుకొనేందుకు తమ వంతు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్ తదితరులున్నారు.

## రాష్ట్రంలో సంక్షేమ ప్రభుత్వం నడుస్తోంది

పొన్నూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో ప్రజా సంక్షేమ ప్రభుత్వం నడుస్తుందని ఎంపిపి భవనం పద్మలీల అన్నారు. మండల పరిధిలోని నండూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే....కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజా సంకల్పయాత్రలో ప్రజల కష్టాలను దగ్గర చూసిన జగన్‌బాబు నవరత్నాలను ప్రవేశపెట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. గత ప్రభుత్వాలు పేదలను ఓటు బ్యాంకుగా వాడుకొన్నారే తప్ప వారి సంక్షేమాన్ని పక్కన పెట్టారన్నారు. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తొలినాటి నుంచే ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా ఆలోచన చేశారన్నారు. గత పాలకులు ఎన్నికల ముందు మాత్రమే పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తే జగన్మోహనరెడ్డి మాత్రం అధికారాన్ని చేపట్టిన నాటి నుంచే అమలు చేశారన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా జగన్మోహనరెడ్డి పనిచేస్తున్నారన్నారు. ప్రజలు కూడా ఎవరిది సంక్షేమ ప్రభుత్వమో, ఎవరు మోసం చేసే మాటలు చెప్తున్నారో...న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా ఉండే మాటలు చెప్తున్నారో గ్రహించి మంచి చేసే జగన్‌కు మరొక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. అనంతరం ఈ నాలుగున్నరేళ్ళలో గ్రామానికి జరిగిన లబ్ధిని తెలియజేసే బోర్డులను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అడిగోపుల శ్రీనివాసరావు, నాయకులు రుద్రపాటి ఆదిశేషు, సర్పంచి నాగరాజు, ఎంపిటిసి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎకరాకు 41బస్తాలు దిగుబడి

పొన్నూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త: ఈ ఏడాది వరిపంటలో ఎకరాకు 41బస్తాల దిగుబడి వచ్చిందని జిల్లా వ్యవసాయాధికారి నున్న వెంకటేశ్వర్లు చెప్పారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో సోమవారం వరిపంటలో పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి నున్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల తుఫాను మూలంగా కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతుల పొలాలను ఎన్యుమరేషన్ టీములు పరిశీలించి నమోదు చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఎవరూ అధైర్యపడాల్సిన పనిలేదన్నారు. 25 చదరపు మీటర్లలో వరి కోసి నూర్పిడి చేయడం ద్వారా 20.030కిలోలుగా నమోదైందన్నారు. దీనికి ప్రకార ఒక ఎకరానికి సుమారు 41బస్తాలు దిగుబడి వస్తుందని అంచనా వేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్. శ్రీకాంత్ కేదార్‌నాథ్, జిల్లా డివైఎస్‌ఓ శ్రీనివాసరావు, ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ అబ్జర్వర్ రాజేష్, ఎడిఎ వి. రామకోటేశ్వరి, వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, రైతు బొద్దులూరి సురేష్, గ్రామ వ్యవసాయ సహాయకుడు డివి సుబ్బారావు తదితరులున్నారు.



## రహీంసాహెబ్‌కు పురస్కారం

పొన్నూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త: స్థానిక ఆర్టీసి డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న షేక్ రహీంసాహెబ్‌కు కణిక దసరా పురస్కారం లభించింది. హైదరాబాదులోని రవీంద్రభారతిలో తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన సాహిత్య సామాజిక విద్యారంగ వేదిక సభలో పురస్కారాన్ని అందజేశారు. వివిధ సాహిత్య పోటీలలో ద్వితీయస్థానంలో నిలిచిన రహీంసాహెబ్‌కు కణిక సమూహ వ్యవస్థాపకురాలు రమాదేవి కులకర్ణి చేతుల మీదుగా అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమం లోమేడ్చల్ జిల్లా కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, ప్రతికా సంపాదకుడు దేవదాసు, తదితరులు పాల్గొన్నారు. రహీంసాహెబ్‌ను డిపో మేనేజర్‌తోపాటు సిబ్బంది, సహోద్యోగులు అభినందించారు.



## టిడ్కో గృహాలకు తాగునీరు అందించాలి

పొన్నూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త: నిడుబ్రోలులోని టిడ్కో గృహాల్లో నివసిస్తున్న వారి ఇబ్బందులను, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం మునిసిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, కమిషనర్ నయీం అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. టిడ్కో గృహాల్లో నివసిస్తున్న వారికి తాగునీరు, వాడుకునే నీటికి చాలా ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. కాలనీలో వీధి లైట్లు కూడా వెలగడం లేదన్నారు. చుట్టు పొలాలు ఉండడంతో రాత్రి వేళల్లో పురుగు పుట్రా కూడా రోడ్లపై తిరుగుతున్నాయన్నారు. కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు, టైలరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకుడు షేక్ బాబు, గోగినేని పరశురామయ్య, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి క్రిష్టకుమారి, భవాని, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

పొన్నూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త: అంగన్‌వాడీల సమస్యలు, డిమాండ్లను తక్షణమే పరిష్కరించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని సిఐటియు నాయకుడు నిమ్మకూరి రమేష్‌బాబు డిమాండ్ చేశారు. సాక్షి శ్రీ భావనారాయణస్వామి రథశాల ముందు డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ నెల 12వ తేదీ నుంచి అంగన్‌వాడీలు సమ్మెకు దిగుతున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన కార్యాచరణపై చర్చించారు. అంగన్‌వాడీలకు తెలంగాణా కన్నా అదనంగా వేతనం ఇవ్వాలి. తక్షణమే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ అమలు చేయాలి. సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్‌వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. బీమా అమలు చేయాలి. ప్రమోషన్ల విషయంలో రాజకీయ జోక్యం అరికట్టాలని తదితర డిమాండ్లతో సమ్మెకు దిగుతున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు అధ్యక్షురాలు ఎంవి సుకన్య, కార్యదర్శి డి. పద్మజ, ప్రాజెక్టు లీడర్ పిడి విజయలక్ష్మి, సెక్టార్ అధ్యక్షురాలు సౌమ్య, మన్నవ సెక్టార్ అధ్యక్షురాలు కె. రమాదేవి తదితరులున్నారు.



## శాంతి కమిటీ ఏర్పాటు చేయాలి

### -సమస్యకు పరిష్కారం చూపాలి- సెక్షన్ 144 వెంటనే తొలగించాలి

పొన్నూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఓ వ్యక్తి చేసిన సంఘటనకు దళితుల మనోభావాలు దెబ్బతిన్నాయని మానవ హక్కుల వేదిక కన్వీనర్ జియస్ రాయెల్ అన్నారు. స్థానిక కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితుల, ప్రజల, ప్రజాస్వామిక వాదుల భావోద్వేగాలను రెచ్చగొట్టిన శ్రీనివాసరావు యొక్క చర్యను ఖండిస్తున్నట్లు చెప్పారు. దళితుల మనోభావాలు దెబ్బతినడంతో పొన్నూరు చుట్టు ప్రక్కల నుంచి దళిత సంఘాలు, పౌరులు, ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో ఖండిస్తూ తమ నిరసను తెలియజేయడం జరిగిందన్నారు. అందుకు తహశీల్దార్, ఎగ్జిక్యూటీవ్ మెజిస్ట్రేటు వెంటనే సెక్షన్-144 విధిస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు ప్రచారం జరిగిందన్నారు. సంఘాలు ఆదివారం బంద్‌కు పిలుపునిచ్చినా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. అయినా పొన్నూరులో 400మంది పోలీసులను మోహరింపచేసి చుట్టు ప్రక్కల ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం సరైన విధానం కాదన్నారు. అంబేద్కర్ చిత్రపటం వాహనాలపై ఉండే యువకులను ఆపడం, పోలీసు స్టేషన్‌లో నిర్భందించడం, అక్రమ కేసులు బనాయిస్తామని యువకులను, పౌరులను భయభ్రాంతులకు గురి చేయడం మానవ హక్కుల ఉల్లంఘన అవుతుందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో పౌరులు తమ నిరసన తెలియజేసే హక్కు భారతరాజ్యాంగం కల్పించిందన్నారు. ప్రాథమిక హక్కును ఉల్లంఘించే హక్కు పోలీసులకు ఏ చట్టం కింద లేదన్నారు. ఒక సంఘటనను అదుపు చేసేందుకు పోలీసులు మరో నేరం చేయడం అమానుష చర్య అని చెప్పారు. పోలీసుల దర్యాప్తు ప్రాథమిక దశలో ఉండగానే నిందితుడు శ్రీనివాసరావు ఉద్దేశపూర్వకంగా ఏ నేరం చేయలేదనే నిర్ణయానికి రావడం పోలీసుల పక్షపాత వైఖరికి నిదర్శనమన్నారు. పొన్నూరు తహశీల్దార్, మండల ఎగ్జిక్యూటీవ్ మెజిస్ట్రేటు యొక్క విధి కేవలం 144సిఆర్‌పిసి విధించడం మాత్రమే కాదు. ఆ సమస్యను పరిష్కరించే దిశలో భాగంగా ఒక శాంతి కమిటీని ఏర్పాటు చేసి, సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. 144సెక్షన్ తీసివేసి ప్రజల మధ్య శాంతి నెలకొల్పే బాధ్యత ఉండాలన్నారు. ఆ విధంగా చేయకుండా కేవలం యాంత్రీకంగా 144సెక్షన్ విధించి ఊరుకోవడం తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వహించడమేనన్నారు. సమావేశంలో ఎపిసియల్‌సి డాక్టర్ టి. రాజారావు, కెవిపిఎస్ టి. శ్రీనివాస్, ప్రజాస్వామికవాది జి. లజపతిరాయ్, గుడిసెవాసుల సంఘం బి. వెంకటేశ్వర్లు, ఎటియుసి ఆరేటి రామారావు, ప్రజాస్వామికవాది షేక్ సుబాని, కె. రామకృష్ణ, బి. ప్రకాష్ తదితరులున్నారు.

## పంట పొలాలను పరిశీలించిన కన్నా

సత్తెనపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త : ముప్పాళ్ళ మండలం మాదల గ్రామంలో సోమవారం తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను మాజీమంత్రి, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ, నియోజకవర్గ పరిశీలకులు సత్యనారాయణలు పరిశీలించారు. రామకృష్ణాపురం వెళ్ళే రహదారిలో భారీ వర్షాల కారణంగా మిర్చి, శనగపంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఏ మాత్రం స్పందించడం లేదని విమర్శించారు. రైతులు ధైర్యంగా ఉండాలన్నారు. ప్రభుత్వపరంగా సహాయం అందేవరకు తాము పోరాటం



చేస్తామన్నారు. ప్రభుత్వం చెప్తున్న మాటకు చేతల్లో ఏ మాత్రం కనిపించడం లేదన్నారు. అకాల వర్షాలు రైతులను పూర్తిగా ముంచివేశాయని కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, భీమవరపు సుబ్బారావు, ఎస్.రాజశేఖర్, బి.వందనాదేవి, కె.శ్రీనివాసరావు, రావిపాటి నానయ్య, బత్తుల నాగేశ్వరరావు, మధు, నరేంద్ర పాల్గొన్నారు.

## ఔట్ పేషెంట్ విభాగంలో భోజనం ప్యాకెట్ల పంపిణీ

సత్తెనపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త : భరతమాత అన్నప్రసాద వితరణ పథకంలో భాగంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఔట్ పేషెంట్లకు సోమవారం భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ పాల్గొని మాట్లాడారు. మాదల గ్రామానికి చెందిన తల్లపనేని నరేష్ – పావని ఆర్థిక సహాయంతో భోజన ప్యాకెట్లను పంపిణీ చేశామ న్నారు. నిరుపేదలకు భోజన సదుపాయం కల్పించడాన్ని దివ్వెల శ్రీనివాసరావు అభినం దించారు. ఫిజియోథెరపిస్ట్‌లు జీవన జ్యోతి, కరుణాకర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## 'గోవులను సంరక్షించాలి'



సత్తెనపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త : ఆవులను సంరక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. సత్తెనపల్లిలోని స్టేషన్‌రోడ్డు మీసేవ వెనుక ఖాళీ ప్రదేశంలో ఒక ఆవు ఉదయం దూడను ఈనింది. గర్భసంచి బయటకు వచ్చి ఆవు కదలలేని స్థితిలో ఉంది. ఆవు యజమానులు ఇంతవరకు పట్టించుకునే పరిస్థితి లేదు. స్థానికులు వెటర్నరీ సహాయకులను పిలిచి వైద్యం చేయించారు. ప్రభుత్వం ఆవులను వదిలివేసిన యజమానులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## బిఎల్ఓలతో తహశీల్దార్ సమావేశం



సత్తెనపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో సున్నా డోర్ నెంబర్ల క్లైమ్స్, పది కన్నా ఎక్కువ ఓటర్లు కలిగిన డోర్ నెంబర్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. బిఎల్ఓలు డైరీ, ఇపి రేషియో, జండర్ రేషియో, పెండింగ్ క్లైమ్స్, ఓటర్ల జాబితా ప్యూరిఫికేషన్‌ను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఆయా బూత్‌ల వారీగా సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు, బూత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరుసులో పాల్గొన్న 'కన్నా'



సత్తెనపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త : సత్తెనపల్లి మండలంలోని కొమెరపూడి గ్రామంలో నూర్‌బాబా 65వ ఉరుసు గంధం మహోత్సవ కార్యక్రమంలో మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి రోజూ క్రమం తప్పకుండా ఉరుసు గంధం మహోత్సవాలు నిర్వహించడం సంతోషమని ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆళ్ళ అమరేశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలి



పెదకూరపాడు, డిసెంబర్ 11 ప్రభాతవార్త : మండల పరిధిలోని కుంతపురం గ్రామంలో వరి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, మొలకలు వచ్చినా సాకులు చెప్పకుండా తీసుకోవాలని, న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు. వ్యవసాయ అధికారులు ఇంతవరకు తమ పంట పొలాలను పరిశీలించలేదని రైతులు వాపోయారు. తుఫాన్ కారణంగా జరిగిన నష్టానికి ప్రభుత్వం తరపున పరిహారం అందించాలన్నారు. రైతు కాశిమాల చిన్నచెంచు మాట్లాడుతూ రెండు ఎకరాల వరి పూర్తిగా నీట మునిగిందన్నారు. మరో రైతు గంగోలు రమేష్ మాట్లాడుతూ ఎకరాకు రూ.30-40 వేలు నష్టపోయామన్నారు. కాగా ముంపు ప్రాంతాల్లో పంట నష్టం అంచనాలను అధికారులు ఇంతవరకు వేయకపోవడం దారుణమని రైతులు చెప్పున్నారు.

## శ్రీ మద్భవగవద్గీత ఆరాధనలు

అమరావతి, డిసెంబర్ 11 ప్రభాతవార్త : అమరావతి మండలం వైకుంఠపురంలో పుణ్యమార్గశిర మాసంలో ప్రతి రోజూ సామూహికంగా శ్రీమద్భవద్గీత ఆరాధన మహోత్సవాలు జరుగుతున్నాయి. ప్రపంచంలో అతి పెద్దదైన భగవాన్ వేదవ్యాస సనాతన ధర్మక్షేత్రం కార్యక్రమాలను





నిర్వహిస్తుందన్నారు. డిసెంబర్ 13 నుండి జనవరి 11వతేదీ వరకు 30 రోజుల పాటు ఈ కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలియజేశారు. ఆరాధన కార్యక్రమాలు ప్రతి రోజూ రెండు బ్యాచ్‌లుగా ఉదయం 9 గంటలకు ఒక బ్యాచ్, మధ్యాహ్నం 2.30కు రెండవ బ్యాచ్ పాల్గొంటాయని వారు తెలియజేశారు.

## కెఎల్‌యు లో హీరో వెంకటేష్ సందడి

తాడేపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త : కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో సైంధవ్ చిత్రం హీరో వెంకటేష్, నటి శ్రద్ధా శ్రీకాంత్‌లు సోమవారం సందడి చేశారు. టాలివుడ్ చిత్రం సైంధవ్‌లోని సరదా సరదాగా అనే పాటను విద్యార్థుల కేరింతల మధ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్రం టీజర్‌ను కూడా ప్రదర్శించి విద్యార్థులను అలరించారు. చిత్రం దర్శకుడు హిట్ ఫేం శైలేష్ కొలను మాట్లాడుతూ



హీరో వెంకటేష్ కాంపౌండ్ నుంచి వస్తున్న చిత్రం సైంధవ్ చిత్రం 2024జనవరి 13న సంక్రాంతి కానుకగా తెలుగు, తమిళం, మళయాళం కన్నడ, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని తెలిపారు. ఈ సందర్భంగా నటుడు వెంకటేష్ మాట్లాడుతూ సైందవ్ చిత్రం తనకు 75వ సినిమాగా చెప్పారు. విద్యార్థులతో హీరో వెంకటేష్ ముచ్చటించారు. విద్యార్థులు బాగా చదువుకోవాలంటూ సూచనలు చేశారు. విద్యార్థి దశ నుండి జీవితంలో సర్దుకు పోవడం నేర్చుకోవాలన్నారు. ప్రతి ఒక్కరిని గౌరవించడం తెలుసుకున్నప్పుడే అన్ని రంగాల్లో రాణిస్తారని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. నటన తనకు సంతృప్తి నిచ్చిందన్నారు. కుటుంబ నేపధ్యం కలిగిన చిత్రాల్లో నటించి మీరు యాక్షన్ థ్రిల్లర్ చిత్రంలో ఎందుకు నటించారంటూ విద్యార్థులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కొన్నిసార్లు అలా జరిగిపోతూ ఉంటాయని సైంధవ్ చిత్రంలో తాను విలక్షణమైన పాత్ర పోషించినట్లు పేర్కొన్నారు. ఇటీవలే మేకర్స్ లాంచ్ చేసిన సైంధవ్ ఫస్ట్ సింగిల ట్రాక్‌ను చంద్రప్రస్థ ఫిక్షనల్ పోర్టు ఏరియా బ్యాక్‌డ్రాప్‌లో సాగే మిషన్ నేపధ్యంలో తెరకెక్కుతున్న సైంధవ్ లో జెర్సీ ఫేం శ్రద్ధా శ్రీనాథ్ పీమేల్ లీడ్ రోల్ పోషిస్తుంది. ఈ మూవీలో బాలివుడ్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్ధిఖీ, ఆర్య, రుహానీ శర్మ, ఆండ్రియా జెర్మియా కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీతో బాలివుడ్ యాక్టర్ నవాజుదీన్ సిద్ధిఖీ టాలివుడ్ ఎంట్రి ఇస్తున్నట్లు చిత్రబృందం తెలిపారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత వెంకట్ బోయినపల్లి, వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు, సాక్ డైరెక్టర్ సాయి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ మార్కెట్ యార్డుకు రూ.5 కోట్లు మంజూరు



కొల్లిపర, డిసెంబరు 11 ప్రభాతవార్త: మినీ మార్కెట్ యార్డుకు రూ.5 కోట్లు మంజూరు కావటంతో సోమవారం సబ్‌కలెక్టర్ గీతాంజలీశర్మ స్థలాన్ని అధికారులతో కలసి మండల కేంద్రం కొల్లిపరలో పరిశీలించారు. అధికారులను, రైతులను స్థలం యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ నాంచారయ్య, మండల వ్యవసాయాధికారి వెంకట్రావు, ఆర్‌డబ్ల్యుఎస్‌ఏఈ సుధాకర్, ఆర్‌ఐ శ్రీనివాసరావు, సర్వేయర్ శివప్రసాద్, వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన ప్రతి రైతు పంట నమోదు చేయాలి

కొల్లిపర, డిసెంబరు 11 ప్రభాతవార్త: తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతు పంట నమోదు చేయాలని ఏడిఏ ఉషారాణి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విఆర్‌ఓలకు..పంచాయతీ కార్యదర్శులకు, రైతు భరోసా కేంద్రాల సిబ్బందితో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ పంట నష్టం నమోదు చేసేటప్పుడు ఈ క్రాప్‌ను తప్పనిసరిగా ఉండేవిధంగా చూచుకుంటూ ఒక్కోక్క రైతుకు 2 హెక్టార్ల వరకు పంట నష్టం నమోదు చేయవచ్చున్నారు. పంట నష్టం నమోదును ప్రారంభించాలని, రైతులు కూడా పంట నష్టం నమోదు చేసేటప్పుడు తగిన వివరాలు ఇవ్వాలన్నారు. సమావేశంలో తహశీల్దార్ నాంచారయ్య, మండల వ్యవసాయాధికారి వెంకట్రావు, పరిపాలనాధికారి చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం: వంగా


కొల్లిపర, డిసెంబరు 11 ప్రభాతవార్త: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అత్తోటలో టీడీపీ నాయకులు భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికీ తిరుగుతూ చంద్రబాబు తీసుకొచ్చిన మెనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే ఆడబిడ్డలకు జిల్లా పరిధిలో ఉచితంగా బస్సు ప్రయాణం ఉంటుందన్నారు. దీపం పథకం క్రింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, టీడీపీ నాయకులు గుడిబండి గోవర్ధనరెడ్డి, దాసరి నర్సయ్య, కొఠారు అంజనేయులు, యర్రు కృష్ణార్జున, అల్లాభక్షులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో పంట నష్టం అంచనా ప్రారంభం

అమర్తలూరు, డిసెంబర్ 11, ప్రభాత వార్త : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఈనెల 11నుండి తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరి పంటల నష్టం అంచనా ప్రారంభించడం జరిగిందని తహశీల్దార్ పి.మెహక్‌కుమార్, ఎ.ఓ.వి.లోకేశ్వరి తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం విఆర్‌ఓ, విఎఎలతో తుఫాన్‌కు దెబ్బతిన్న పంట నష్టం అంచనాలపై ససమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎఓ లోకేశ్వరి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈనెల 11నుండి 17వ తేది వరకు దెబ్బతిన్న వరి పంటలను నష్టం అంచనా వేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో విఆర్‌ఓలు, విఎఎలు రైతులకు అందుబాటులో ఉండాలని, సిబ్బంది పొలం దగ్గరకు వచ్చినప్పుడు రైతులు ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్సు, ఈ పంట నమోదు రసీదులను సిబ్బందికి అందజేయాలని తెలిపారు. కౌలు రైతులు కౌలు కార్డులతో పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈనెల 18నుండి 22వ తేది వరకు గ్రామ సచివాలయాల్లో పంట నష్టం జాబితాను రైతులకు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. రైతులు అభ్యంతరాలను నమోదు చేసి తుది జాబితాను ఈనెల 26వ తేది ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు. సమావేశంలో డిటి శివయ్య పాల్గొన్నారు.

## పరిపాలనపై కార్యదర్శులకు శిక్షణ



అమర్తలూరు, డిసెంబర్ 11, ప్రభాత వార్త : పంచాయితీ, సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించి పంచాయితీల ఆదాయాలను పెంచాలని ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ, సచివాలయ కార్యదర్శులకు పరిపాలనా, ఆదాయం పెంపు, క్యాష్‌లెస్ ట్రాన్‌సెక్షన్స్ పై సోమవారం శిక్షణ కల్పించారు. శిక్షణలో ఎంపిడివో షేక్ మహబూబ్ సుభాని పరిపాలన, ఆదాయం పెంపుపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈఓపిఆర్‌డి నరసింహారావు, ప్యాపర్రు కార్యదర్శి శాంతకుమారి, డేటా ఎంట్రీ ఆపరేటర్ వీరేంద్ర, శిక్షకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం ఎస్.పి.రాంబాబు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## కార్యదర్శులకు ఆటల పోటీల కిట్లు పంపిణీ

అమర్తలూరు, డిసెంబర్ 11, ప్రభాత వార్త : ప్రభుత్వం నిర్వహించే ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీల కిట్లను ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్, ఎంపిడివో షేక్ మహబూబ్ సుభాని, తహశీల్దార్



టి.మెహర్‌కుమార్ చేతుల మీదుగా పంచాయితీ, సచివాలయ కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ మండలంలోని 14సచివాలయ కార్యదర్శులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, షెటిల్‌బ్యాట్‌మెంట్ కిట్లను పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్‌డి నరసింహారావు పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి: డాక్టర్ రామచంద్రారెడ్డి



మాచర్ల, డిసెంబర్ 11 ప్రభాతవార్తః మండలంలోని విజయపురిసౌత్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మెకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని రూరల్ పోలీస్‌స్టేషన్లో సీఐ సమివుల్లాకు ఫిర్యాదు చేశారు. తమ పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తామని బెదిరిస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.

## సచివాలయాలకు కిట్స్ పంపిణీ



మాచర్ల, డిసెంబర్ 11 ప్రభాతవార్తః ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణ, మండల పరిధిలో స్పోర్ట్స్ కిట్లు వచ్చాయి. వీటిని ఆయా సచివాలయాలకు పంపిణీ చేశారు. పురపాలక సంఘ కార్యాలయ పరిధిలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మండల పరిషత్ కార్యాలయంలో వైసీపీ బూడిద శ్రీనివాస రావులు ఈ కిట్లను అందించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కమిషనర్ రమణబాబు, మేనేజర్ అఫ్జల్‌ఖాన్, ఎంపీడీవో సరోజినిదేవి, ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి: యరపతినేని

గురజాల, డిసెంబర్ 11 ప్రభాతవార్తః రాష్ట్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని



శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని 12, 13 వార్డుల్లో సోమవారం నిర్వహించిన బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటింటికి తిరిగి టీడీపీ మేనిఫేస్టోను వివరించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహాశక్తి పథకం ద్వారా చేకూరనున్న లబ్ధిని వివరించారు. టీడీపీ, జనసేన నేతలను కలుపుకుంటూ వార్డుల్లో తిరిగి మేనిఫేస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, కౌన్సిలర్ నేలవల్లి బొల్లయ్య, చాగంటి శ్రీనివాసరావు, కొట్టే శ్రీనివాసరావు, సీనియర్ నేత పులుకూరి కాంతారావు, శరమాల హనుమంతురావు, జనసేన నేతలు కటికం అంకారావు, బడిదల శ్రీనివాసరావు, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోటి దీపోత్సవం

గురజాల, డిసెంబర్ 11 ప్రభాతవార్తః పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో కార్తీక మాసం చివరి సోమవారంను పురస్కరించుకొని కోటి దీపోత్సవం నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు జరిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించారు.



## యువగళం పాదయాత్రలో డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్

గురజాల, డిసెంబర్ 11 ప్రభాతవార్తః ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా తుని నియోజకవర్గంలో జరుగుతున్న యువగళం పాదయాత్రలో టీడీపీ సీనియర్ నేత డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో కలిసి పాదయాత్రలో పాలుపంచుకున్నారు. పాదయాత్ర 3 వేల కి.మీ.లు పూర్తయిన సందర్భంగా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



## సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

విజయపురిసౌత్, డిసెంబరు 11 ప్రభాతవార్త: ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి ఛైర్మన్, పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, బాపట్ల, ప్రకాశం జిల్లాల వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఇంఛార్జి మరియు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మాచర్ల మండలంలోని విజయపురిసౌత్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే? కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లో వైఎస్సార్‌సీపీ జెండాను, సచివాలయంలో డిజిటల్ బోర్డును జడ్పీటీసీ మల్లుస్వామి, మండల నాయకులు బూడిద శ్రీను, తోటకూర పరమేశ్వరరావులు ఆవిష్కరించారు. అనంతరం మండల నాయకులు బూడిద శ్రీను, ఉప ఎంపీపీ సుజాత కోటిరెడ్డిలు ప్రతి ఇంటి గడపకు వెళ్లి రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన అభివృద్ధి మరియు సంక్షేమం గురించి ఇంటింటికీ వెళ్లి తెలియజేస్తూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన గూర్చి ఆధారాలతో ప్రజలకు తెలియజేసి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా జరిగిన ప్రయోజనాలను వివరించారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థలు, ఆసుపత్రుల్లో ఆధునికీకరణ గూర్చి వివరించారు. ఇంగ్లీషు పాఠశాలల్లో 6వ తరగతి నుంచే ఐఎఫ్‌సి ప్యానల్స్, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ వరకు విద్యావ్యవస్థలో తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులను తెలియజేశారు. అందరికీ ప్రభుత్వ వైద్యం అందుబాటులోకి వచ్చిందని, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, వ్యవసాయ యాంత్రీకరణ, ఆర్బికేల వంటి వ్యవస్థతోపాటు వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులు, పారదర్శకంగా పంట నమోదుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకందారుల యూనియన్ ఛైర్మన్ బూడిద సైదులు, ఉప ఎంపీపీ సుజాత కోటిరెడ్డి, మాచర్ల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ అప్పిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తంగిరాల రామిరెడ్డి, లాకా వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, సుబ్రహ్మణ్యం, నూకరాజు, ఆనంద్, రాంబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వాలంటీర్లు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## కార్తీక సోమవారం పూజలు

కొల్లూరు, డిసెంబర్ 11, ప్రభాత వార్త : మండల కేంద్రమైన కొల్లూరులోని కార్తీక మాసం 4వ సోమవారం సందర్భంగా స్వగృహంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి, కొల్లూరు మండల మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూధన్‌ప్రసాద్ కుఉటుంబ సమేతంగా మహా మృత్యుంజయ సహిత సహస్ర లింగార్చన హోమం జరిపారు.



## అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పాలకులకు పట్టవా?

తెనాలి, డిసెంబర్ 11, ప్రభాత వార్త : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చే ముందు నిర్వహించిన పాదయాత్రలో అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీలో విషయంలో సాచివేత దోరణి అనుసరించడం సరైన తీరు కాదని ఈ పాలకులకు అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పట్టవా అంటూ అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తమ ఆందోళనను సత్యాగ్రహ దీక్ష రూపంలో వ్యక్తం చేశారు. సోమవారం చినరావూరు పార్కు సమీపంలో గల బి.ఆర్.అంబేద్కర్ కాలేజీ సమీపంలో అగ్రిగోల్డ్ బాదితులు అసోసియేషన్ నాయకులు తమ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తక్షణమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని సంబంధిత ఖాతాదారులకు సొమ్ము చెల్లింపు విధానాన్ని వేగ వంతం చేయాలని తమ ఆందోళన ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధితుల సంఘం నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# క్రిమినల్ చట్టాల సవరణ బిల్లులకు కేబినెట్ ఆమోదం




న్యూఢిల్లీ, డిసెంబరు 11: కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెడుతున్న క్రిమినల్ చట్టాల సవరణ బిల్లులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అయితే హోంశాఖ స్థాయీసంఘం చేసిన రెండు సిఫార సులకు మాత్రం ఆమోదం తెలపలేదు. ప్రస్తుతం ఉన్న సవరణ బిల్లులతో యధావిధిగా ముందుకు పోవచ్చని హోంమంత్రి అమిత్‌షాకు అనుమతి నిచ్చింది. వ్యభిచారం, హోమోసెక్సువల్ సెక్స్‌లపై స్థాయీ సంఘం చేసిన సిఫారసులకు అటుప్రధాన మంత్రి మోడీ, ఇటు కేంద్ర కేబినెట్ రెండూ కూడా ఆమోదంతెలపలేదు. వ్యభిచారంశిక్షార్హమైన నేరంగా భారతీయ న్యాయసంహిత బిల్లులో పొందు పరచాలని యధావిధిగా కొనసాగించాలని స్థాయీ సంఘం సూచించింది. అయితే ఈ బిల్లులో ఈ అంశాన్ని సుప్రీంకోర్టు 2018లోనే కొట్టివేసింది. మహిళల పట్ల వివక్ష చూపించినట్లుగా ఉందని, లింగవివక్షవైపు దారితీస్తుందని, మహిళలను కించ పరిచినట్లుగా ఉందని ఈక్లాజ్‌ను తొలగించింది.

## నేడు లోక్‌సభకు రానున్న బిల్లులు

### వచ్చే వారం రాజ్యసభలో ప్రవేశపెట్టేందుకు నిర్ణయం

అలాగే స్థాయీ సంఘం మరో సిఫారసు కూడా చేసింది. చట్టసమ్మతంకాని ధోరణులు ఐపిసిలోని సెక్షన్ 377ప్రకారం శిక్షార్హమైన నేరంగా పరిగణిం చాలని సూచించింది. అయితే సుప్రీంకోర్టు హోమో సెక్సువల్ సెక్స్‌ను నేరంగా పరిగణించకూడదని ఈ క్లాజ్‌ను తొలగించింది.

ఇద్దరు వయోజనుల పరస్పర అంగీకారంతో జరిగే ప్రక్రియ అని సూచించింది. అయితే స్థాయీ సంఘం మాత్రం పురుషులు, మహిళలు, ట్రాన్స్ జెండర్‌లలో ఈ వైఖరికి పాల్పడితే శిక్షార్హమైన నేరంగా పరిగణించాలని సూచించింది. ప్రధాని కార్యాలయంతోపాటు ప్రధాని, కేబినెట్ ఈసిఫార సుకు అంగీకరించలేదు. అందువల్ల ఐపిసి సెక్షన్ 377ను తొలగించాల్సి వచ్చింది. ఇక వ్యభిచారం లేదా శృంగారం అన్న పదంపై సుప్రీంకోర్టు గతంలోనే తీర్పులు ఇచ్చింది. భార్యను భర్త తన సంపదగా భావిస్తారని, మహిళల స్వయం సంపత్తి, ఆత్మగౌరవాన్ని కాదని శిక్షార్హంగా చూపించలేమని గతంలోనే వెల్లడించింది.

అయితే వివాహం అనేది ఎంతో పవిత్రమైనదని, భారతీయ సమాజ సాంప్ర దాయాలను పరిరక్షిం చేందుకు లింగవివక్షను పారద్రోలాలని స్థాయీ సంఘం సూచించింది. ప్రధాని, ఆయన కార్యా లయం, ఇతర కేబినెట్ సభ్యులు మాత్రం ఇందుకు అంగీకరించారు. వ్యవస్థీ కృత నేరాలు, ఉగ్రవాదం వంటి వాటినిర్వచనాలపై కొన్ని సవరణలు మార్పులు కూడాచేసారు. మొత్తం ఈ మూడు బిల్లులు కూడా లోక్‌సభలో బుధవారం ప్రవేశపెడ తారని, లోక్‌సభ ఆమోదం పొందిన తర్వాత వచ్చే వారం రాజ్యసభకు వెళుతుందని తెలుస్తోంది. కొత్తక్రిమినల్ చట్టాల సవరణ బిల్లులపై ఎంతో వివాదం నడుస్తున్నప్పటికీ ఈ బిల్లులు శీతాకాల సమావేశాల్లోనే ఆమోదింపచేసుకునేందుకు అధికార పక్షం అవిరళ కృషిచేస్తోంది.



## టిఎంసి ఎంపి మహువా సుప్రీంకు అప్పీలు

న్యూఢిల్లీ, డిసెంబరు 11: టిఎంసి నేత మహువా మొయిత్రా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడంపై ఆమె సోమ వారం కోర్టులో పిటిషన్ వేశారు. ఆధారాల్లేకుండా వచ్చిన ఆరోపణలపై సరైన దర్యాప్తు చేయకుండానే తనపై చర్యలు తీసుకున్నారంటూ ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టాలని ఆమె సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరారు. ముడుపులు తీసుకుని అదానీ గ్రూపునకు వ్యతిరేకంగా పార్ల మెంట్‌లో ఆమె ప్రశ్నలు అడిగారంటూ అభియో గాలు వచ్చాయి.

ఆ అభియోగాలపై విచారణ జరిపిన పార్లమెంట్ ఎథిక్స్ కమిటీ నిజమేనని నివేదిక సమర్పించగా పార్లమెంట్‌లో చర్చ జరిగిన తర్వాత లోక్‌సభ స్పీకర్ డిసెంబర్ 8వ తేదీన మహువా లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. సస్పెన్షన్ ముందు వరకు ఆమె పశ్చిమబెంగాల్‌లోని కృష్ణానగర్ ఎంపిగా ఉన్నారు. క్యాష్ ఫర్ క్వరీ కేసుకు సంబంధించిన తీర్మానానికి అనుకూలంగా సభ్యులు ఓటు వేసిన తర్వాత లోక్ సభలో హై డ్రామా నడిచింది.

ఎంపిలు తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయడంతో మొయిత్రా పార్లమెంట్ నుండి బహిష్కరించబడ్డారు. అదే సమయంలో ఆమె సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ విపక్ష సభ్యులు పార్లమెంట్ నుంచి వాకౌట్ చేసారు. కేసు మూలాలను తీసుకోకుండానే ఎథిక్స్ కమిటీ నన్ను ఉరి తీయాలని నిర్ణయించింది. సాక్ష్యమివ్వడానికి వ్యాపారిని పిలవడానికి అది నిరాకరించింది. ఈ కేసులో ఇప్పటికే సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ పిఇ దాఖలు చేసింది అని ఆమె వేటు సందర్భంగా వ్యాఖ్యానించారు.

## ఇక ప్రతి వారం కేంద్రపథకాల ఫీడ్‌బ్యాక్

### నమో యాప్‌పై అప్‌లోడ్ చేయాలని బిజెపి హైకమాండ్



న్యూఢిల్లీ, డిసెంబరు 11: కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులనుంచి అభిప్రాయసేకరణ నేరుగా తీసుకో వాలని ప్రధాని మోడీ నిర్ణయించారు. ప్రతి శని వారం ప్రధానిమోడీ మన్‌కీబాత్‌తోపాటు వారి అనుభవాలను కూడా పంచుకుంటారు. బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు, రాష్ట్రయూనిట్ అధ్యక్షులు, పార్టీ తరపున ఎన్నికైన ముఖ్యమంత్రులకు ఈ సమాచారం తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో ప్రధాని నేరుగా సంభాషిస్తారని, ఆయన మనసులోని మాటనుకూడా వారికి తెలపడంతో పాటు వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటారన్నారు. ఇందు కోసం మూడువేలకుపైగా పబ్లిసిటి కమ్ ఎన్‌రోల్ మెంట్ వ్యాన్లను దేశవ్యాప్తంగా నడిపేందుకు నిర్ణయించారు. ఈ వీడియో వ్యాన్లు ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలగురించి వివరిస్తాయి. వారినికూడా ఈ లబ్దిపొందేందుకు ఎన్‌రోల్ చేసుకోవాలని ఆహ్వానిస్తాయి. జనవరి 2024 కల్లా దేశంలోని 2.70 లక్షల గ్రామాలను కవర్‌చేయాలని లక్ష్యం విధించారు. బిజెపి నాయకులకు ఇందుకు సంబం ధించి హోర్డింగ్‌లు, పోస్టర్లు వేయడం ద్వారా భారీ ఎత్తున ఈ పథకంపై అవగాహన పెంచేందుకు కృషిచేయాలని, యాత్ర వారిప్రాంతాలకు వెళ్లేసరికి అత్యధిక సంఖ్యలో లబ్దిదారులు వచ్చేటట్లు చూడా లని బిజెపి ఆదేశించింది.

వికసిత్ భారత్ వ్యాన్‌ల ద్వారా ఇప్పటికే కోటిమందికిపైగా చేరుకున్నామని పార్టీ నాయకులు జెపి నడ్డాకు వివరించారు. ఎక్కువగ్రామీణ ప్రాంతా ల్లోనే ఈ యాత్రలు ఏర్పాటుచేయాలని సూచిం చారు. అంతేకాకుండా ప్రధానిమోడీ నమో యాప్‌ను కూడా పథకాలకు సంబంధించి వన్‌స్టాప్ షాప్‌గా మారుస్తున్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికలకు వికసిత్ సంకల్ప్ యాత్రను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపికి మేలుజరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి బిజెపి రాజ్యసభ ఎంపి అనిల్‌జైన్‌ను ఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర యూనిట్లకు చేరువగా వెళ్లి ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి కేడర్ మొత్తం నమో యాప్‌ను సద్వి నియోగంచేసుకునేలా చూడాలని కోరారు. నమో యాప్ జాతీయ కన్వీనర్ కుల్‌జీత్‌సింగ్ చాహల్ కూడా ఇందుకు సంబంధించి అనిల్‌జైన్‌తో సమ న్వయం చేసుకుంటారు. వికసిత్ సంకల్ప్ యాత్ర ద్వారా వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను అప్‌లోడ్‌చేసేందుకు నమో యాప్‌ను వినియోగంచాలని ప్రధాని సూచించారు. బిజెపి క్షేత్రస్థాయి సైనికులు కూడా ప్రధానిమోడీతో నేరుగా సంప్రదించే వీలు ఈ యాప్‌తోనే వస్తుంది.

2024 ఎన్నికల ప్రచారంతోపాటు మొత్తంపార్టీ అనుబంధ విభాగాలను అప్రమత్తంచేయడంకోసం ఇపుడు కొత్తతరహా పబ్లిసిటీ వ్యాన్‌లతో కేంద్ర ప్రభుత్వపథకాలను ప్రచారంచేయడం ప్రధాన లక్ష్యంగా బిజెపినిర్ణయించింది.


## బిజెపి దగ్గరున్న లక్షకోట్ల నల్లధనం మాటేమిటి?

### థాకరే వర్గం నేత సంజయ్‌రౌత్ సూటిప్రశ్న

పూణె, డిసెంబరు 11: ఇండియా కూటమి నాయ కుడివద్ద 200 కోట్లు లభ్యం అయితే భారతీయ జనతాపార్టీ వద్దఉన్న నల్లధనం సుమారు లక్ష కోట్లకుపైబడి ఉంటుందని శివసేన థాకరే వర్గంనేత సంజయ్‌రౌత్ ఆరోపించారు. ఆదాయపు పన్నుశాఖ దాడులపై ఆయన మాట్లాడుతూ ఈ దాడులను కాంగ్రెస్ రాజ్యసభ ఎంపి, ధీరజ్‌సాహు, ఆయన డిస్టిలరీ బిజినెస్‌కుసంబంధించినవని ఈ వ్యాపారం మొత్తం ఆయన సంతానంపర్యవేక్షిస్తారని అన్నారు. ఇప్పటివరకూ 335 కోట్లు లెక్కలు లేని ధనాన్ని స్వాధీనంచేసుకున్నారు. బిజెపి ఇంటిపైకప్పులపైకి ఎక్కిమరీ ధీరజ్‌సాహు కేస్‌ను అదేపనిగా ప్రచారం చేస్తోందని, అదే ఎన్సీపీ నాయకుడు ప్రఫుల్ పటేల్‌కు సంబంధించి ఉన్న 400 కోట్ల కేసు గురించి ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించారు. తాను డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌కు ఇదే విషయమై లేఖరాయనున్నట్లు తెలిపారు. ముఖ్య మంత్రి ఏక్‌నాథ్‌షిండేకు వ్యతిరేకగా దాఖలయిన అనర్హత పిటిషన్లపై మాట్లాడుతూ అనేకమంది థాకరేవర్గం నుంచి వీడిన ఎమ్మెల్యేలు ఏక్‌నాథ్ షిండేతోపాటు వెళ్లారని, అధికార కూటమి నేతలు ఈ శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో సొంతపార్టీవారే ప్రస్తావించాలని తపనపడుతున్నారన్నారు. ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. అజిత్‌పవార్, జయంత్‌పాటిల్, దిలిప్ వాల్సే పాటిల్, సునీల్ తత్కరే వంటివారు షిండే సిఎం కావడం అంగీకరించరని, మహావికాస్ అగాడిప్రభుత్వంలోనే వారు ఈ అంశాన్ని ప్రస్తా వించారని సంజయ్‌రౌత్ గుర్తుచేసారు.



## భూటాన్ సరిహద్దుల్లోకి చొరబడిన చైనా




### ఓవైపు చర్చలు జరుగుతుంటే.. మరోవైపు గ్రామాలు, ఔట్‌పోస్టులు నిర్మాణం

న్యూఢిల్లీ, డిసెంబరు 11: పొరుగు దేశాల భూభాగాలను కబ్జాచేయడం చైనాకు వెన్నతో పెట్టిన విద్య. విస్తరణ కాంక్షతో రగిలిపోయే డ్రాగన్.. పక్క దేశాల ప్రాంతాలను తమవిగా చెప్పుకుంటూ జెండా పాతేయడం అలవాటుగా చేసుకుంది. భూటాన్‌తో సరిహద్దు వివాదంపై ఓపక్క చర్చలు జరుగు తుంటే.. తాజాగా, ఉత్తర భూటాన్‌లోని జకర్లుంగ్ వ్యాలీలో అనుమతి లేని నిర్మాణ కార్యకలాపాలను చైనా చేపట్టినట్టు ఉపగ్రహ ఫొటోలు బయట పెట్టాయి. అరుణాచల్‌ప్రదేశ్ నుంచి 50 కి.మీ. దూరంలో ఉన్న భూటాన్ తూర్పు సరిహద్దు.. ఈ ప్రాంతంలో చైనా చర్యలను అంగీకరించడం తప్ప థింపునకు వేరే మార్గం లేదని శాటిలైట్ ఫొటోలు సూచిస్తున్నాయి.

'ఇంతకుముందు పశువుల కాపరుల చర్యల ఆధారంగా ఒక ప్రాంతాన్ని తమదిగా చైనా వాదిం చేది.. కానీ, ఇవి మునుపెన్నడూ లేని చర్యలు.. ఏకపక్షంగా భూభాగాన్ని స్వాధీనం చేసుకుని, గ్రామాలు, సైనిక బ్యారక్‌లు, ఔట్‌పోస్టులతో స్థిర ఆవాసాలను ఏర్పాటు చేసుకుని ఆక్రమణకు పాల్ప డుతోంది' అని యూనివర్సిటీ ఆఫ్ లండన్‌లోని స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ (ఎస్ఒఎఎస్) టిబెటన్ చరిత్ర నిపుణుడైన ప్రొఫెసర్ రాబర్ట్ బార్నెట్‌కి అన్నారు. 'జకర్లుంగ్ బేయుల్ ఖెంపాజోంగ్‌కు ఆనుకొని ఉంది.. ఇది భూటానీలకు ముఖ్యమైన సాంస్కృతిక, మతపరమైన ప్రాంతం. సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన ఈ ప్రాంతం తమదేనంటూ చైనా ఇటీవల వివాదాస్పద వాదన తెరపైకి తెచ్చింది.. దీనిపై ప్రతిస్పందనకు సంబంధించి కొన్ని ఎంపికలు ఉన్నాయని తెలుసు' అని ఆయన పేర్కొన్నారు.

మాక్సర్ టెక్నాలజీ నివేదికలోని శాటిలైట్ ఫొటోలు జకర్లుంగ్ లోయలో చైనా భౌతిక ఉనికిని రెండేళ్లుగా ఎలా పెంచుకుందో చూపిస్తుంది. ఈ నెల 7వ తేదీనాటి చిత్రాలు.. నివాస గృహాలుగా కనిపించే కనీసం 129 భవనాలు, కొద్ది దూరంలో ఉన్న రెండో ఎన్‌క్లేవ్‌లో నిర్మాణంలో ఉన్న కనీసం 62 భవనాలను చూపుతున్నాయి. 2021 ఆగస్టుకు ముందు అక్కడ ఎటువంటి భవనాలు లేవని గత ఫొటోలు వెల్లడించడం గమనార్హం. 'ఈ గ్రామాలు కేవలం ఔట్‌పోస్టుకావు.. చైనా ప్రాదేశిక ఆశయా లకు మద్దతు ఇచ్చే సమగ్ర పర్యావరణ వ్యవస్థను ఏర్పరుచుకునే సమగ్ర భాగాలు.. భూటాన్ ప్రకృతి స్థలాకృతి మరింత దోహదం చేస్తుందని ఈ అభి వృద్ధి కార్యకలాపాల పూర్తిస్థాయి అని నొక్కి చెబు తుంది' అని డామియన్ సైమర్ చెప్పారు. తన భూభాగంలోకి చైనా చొరబాటన్లను భూటాన్ ముగించే ప్రయత్నంలో వారితో సంబంధాలను పెంచుకున్న సమయంలో కొత్త ఫొటోలు వెలుగు లోకి వచ్చాయి. ఈ యేడాది అక్టోబరులో విదేశాంగ మంత్రి తండిదోర్జీ భూటాన్‌కు తొలిసారిగా బీజింగ్‌కు వెళ్లారు. అదే నెలలో ప్రధానమంత్రి లోటే షెరింగ్ మాట్లాడుతూ..'ఇటువైపు భూటాన్, ఆవైపు చైనాను చూడాలని మేము ఆశిస్తున్నాం.. ప్రస్తుతం అది దగ్గరగా లేదు' అని వ్యాఖ్యానించారు.

విశేషమేమిటంటే షెరింగ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో.. బీజింగ్, థింపు భూమార్పిడికి అంగీకరించే అవకాశాన్ని తిరస్కరించలేదు. డోక్లామ్ పీఠభూమి మరింత దక్షిణాన ఉంది. నవంబరులో భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నంగ్యేల్ వాంగ్‌చుక్ భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ఉమ్మడి ప్రకటనలో కొనసాగుతున్న సరిహద్దు చర్చల వివరాలు పేర్కొనలేదు. అయినప్పటికీ ఇరుపక్షాలు 'ద్వైపాక్షిక సహకారం, పరస్పర ప్రయోజనాల ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై చర్చలు జరిపాయి.

ఇక, 2017లో భారత్, చైనా దళాల మధ్య రెండున్నర నెలలపాటు డోక్లామ్ వద్ద ప్రతిష్టంభన కొనసాగింది. డోక్లాం త్రికూడలిలో అక్రమంగా చైనా చేపట్టిన రహదారుల నిర్మాణాన్ని భారత సైన్యం అడ్డుకుంది. ఇది ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారితీసింది.



## అలాగైతే బందీలు ప్రాణాలతో ఉండరు..

### ఇజ్రాయెల్‌కు హమాస్ హెచ్చరిక

జెరూసలెం, డిసెంబరు 11: గాజాలో హమాస్ మిలిటెంట్ల లక్ష్యంగా ఇజ్రాయెల్ తీవ్రంగా విరుచుకు పడుతోంది. ఉత్తర గాజాలో భూతల పోరాటం ఉద్ధృతమైంది. దక్షిణ గాజాలో బాంబుల మోత మోగుతోంది. ఖైదీల విడుదల కోసం తాము చేసిన డిమాండ్లు నెరవేరకపోతే ఇజ్రాయెల్‌కు చెందిన బందీలు సజీవంగా గాజా నుంచి బయటపడలేరని హమాస్ బెదిరింపులకు పాల్పడింది. ఈ హెచ్చ రికల తర్వాత కూడా సోమవారం ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించింది.

'మా ఖైదీల విడు దల, చర్చలులేకుండా ఇజ్రాయెల్ బందీలు సజీవంగా తమ స్వదేశానికి వెళ్లలేరు' అని హమాస్ బెదిరించింది. గాజాలో హమాస్‌చెరలో 137 మంది బందీలు ఉండగా, 7వేల మంది పాలస్తీనీయులు ఇజ్రాయెల్ జైళ్లలోఉన్నారు. అక్టో బరు 7న హమాస్ ఉగ్రదాడి అనంతరం గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. హమాస్ మిలి టెంట్లు వెంటనే ఆయుధాలు విడిచిపెట్టి లొంగిపో వాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు హెచ్చరించారు. హమాస్ ముగింపుదగ్గరపడిందని ఆయన అన్నారు. ఓ వైపు కాల్పుల విరమణను చేపట్టాలని అంతర్జా తీయంగా ఒత్తిడి వస్తున్నా ఇజ్రాయెల్ విరమించడం లేదు. కాల్పుల విరమణ కోసం ఐక్యరాజ్యసమితిలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అమెరికా అడ్డుకోవడంతో ఇజ్రాయెల్ సైన్యం దాడుల్ని తీవ్రతరం చేసింది. ఈ పోరులో తీవ్రంగా ధ్వంసమైన అల్‌షిఫా ఆసుపత్రిలో ఇప్పటికీ 30వేల మంది ఆశ్రయం పొందుతున్నారని కొన్ని కథనాలు వెలువడ్డాయి. 'మా జీవితం నరకప్రాయంగా ఉంది. ఆహారం, నీరు, కరెంటు లేదు. అనారోగ్యంతో బాధపడు తోన్న చిన్నారులకు ఔషధాలు అందడం లేదు' అని ఓ వ్యక్తి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 2.4 మిలియన్ల గాజా జనాభాలో 1.9 మిలియన్ల మంది తమ ఇళ్లను వదిలి పారిపోయారు. అందులో దాదాపు సగం మంది పిల్లలే ఉన్నారని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది. వారిని దక్షిణ గాజాకు వెళ్లిపొమ్మన్న ఇజ్రాయెల్, ప్రస్తుతం అక్కడ కూడా దాడులు చేస్తుండడంతో శరణార్థుల రక్షణ ప్రమా దంలో పడింది. హమాస్ ఆరోగ్య శాఖ తెలిపిన లెక్కల ప్రకారం ఈ యుద్ధంలో ఇప్పటివరకు 17,900 మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందారు.

## పుతిన్‌కు నెతన్యాహు ఫోన్..

### ఇరాన్‌కు సహకారంపై అసంతృప్తి



టెల్ అవీవ్, డిసెంబరు 11: ఇరాన్‌కు రష్యా సహకారం అందించడంపై ఇజ్రాయెల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ మేరకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఐక్య రాజ్యసమితిలో ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా రష్యా ప్రతినిధులు మద్దతు తెలపడంపై నెతన్యాహు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్, హమాస్ కాల్పుల విరమణ పాటించాలని శనివారం ఐక్య రాజ్యసమితి తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ తీర్మానానికి రష్యా మద్దతు ఇవ్వగా, అమెరికా వీటో అధికారంతో అడ్డుకుంది. ఇరాన్‌కు రష్యా సహకారం అందించడంపై కూడా ఇజ్రాయెల్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇది ప్రమాదకరమైన సహకారమని పుతిన్‌తో నెతన్యాహు చెప్పినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై పుతిన్ స్పందిస్తూ, ఇరువురి మధ్య ఉద్రిక్తతలు తగ్గించేం దుకు రష్యా అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తుందని తెలిపారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దాన్ని ఖండించి తీరాలని పుతిన్ పేర్కొన్నట్లు మాస్కో తెలిపింది. ఉగ్రవాద చర్యలను ఎదుర్కొనే క్రమంలో సామాన్య పౌరులకు ఎలాంటి హాని కలగకుండా చూడాల్సిన అవసరం ఉందని అభి ప్రాయపడింది. అంతర్జాతీయ పర్యవేక్షణ బృందం గాజాలో పర్యటించి అక్కడి పౌరులకు అందుతున్న మానవతా సాయాన్ని పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని కూడా రష్యా విదేశాంగ శాఖ అభిప్రాయ పడింది.

మరోవైపు హమాస్ ఉగ్రవాదులకు నెతన్యాహు తీవ్ర హెచ్చరికలు చేశారు. హమాస్ ఉగ్రవాదులంతా వెంటనే ఆయుధాలు విడిచిపెట్టి లొంగిపోవాలని, పాలస్తీనియన్ గ్రూప్ ముగింపు దగ్గరపడిందని హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా పదుల సంఖ్యలో హమాస్ ఉగ్రవాదులు తమ బలగాల ఎదుట లొంగిపోయినట్లు ఆయన చెప్పారు. అయితే మిలిటెంట్లు లొంగిపోయినట్లు ఇజ్రాయెల్ ఇంత వరకు సాక్ష్యం చూపెట్టలేదు. మరోవైపు తమవారు లొంగిపోయినట్లు వస్తున్న వార్తలను హమాస్ తోసిపుచ్చింది.

## రాజ్యసభలో జమ్ముకాశ్మీర్ బిల్లులు ప్రవేశపెట్టిన అమిత్‌షా



న్యూఢిల్లీ, డిసెంబరు 11: పార్లమెంటు శీతకాల సమావేశాల్లోఎనిమిదోరోజు కీలకమైన బిల్లులు ప్రవేశపెట్టారు. జమ్ముకాశ్మీర్ రిజర్వేషన్ల సవరణ బిల్లు, జమ్ముకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లులు రాజ్యసభలో హోంమంత్రి అమిత్‌షా ప్రవేశపెట్టారు. అధికరణంరద్దును సవాల్‌చేస్తూ దాఖ లైన పిటిషన్లను విచారించిన సుప్రీం ధర్మా సనం కేంద్రనిర్ణయం రాజ్యాంగబద్ధమేనన్న తీర్పును వెలువరించడంతో అధికార ఎన్డీయేకు కొండంత ఊరట లభించింది. ఈ బిల్లులను రాజ్యసభలో చర్చకు ప్రవేశపెట్టి ఆమోదింపచేసుకునేందుకు అధికారపక్షం కసరత్తులు ముమ్మరంచేసింది. ఈ బిల్లులతోపాటే జలవనరుల స్థాయీ సంఘం నివే దిక, జలశక్తి గ్రాంట్ల డిమాండ్, జలవనరుల శాఖ, నదుల అభివృద్ధి, గంగా ప్రక్షాళణ కార్యాచరణ వంటివి గుమన్‌సింగ్ దామోర్‌ప్రవేశపెడతారు. ఇక జమ్ముకాశ్మీర్ బిల్లులపరంగాచూస్తే ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లతోపాటు నియామకాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు, వృత్తి నైపుణ్య సంస్థల్లో నివాసాలు వంటి వాటిపై చర్చలుంటాయి. ఈ రిజర్వేషన్ల బిల్లులో రెండో సెక్షన్‌ను సవరించారు. క్షీణించిన అణగారిన వర్గాలు (సామాజికకులాలు) అన్నది చేర్చారు. ఇతర వెనుకబడిన తరగతుల కేటగిరీలో వీటినిచేర్చారు. తర్వాత జమ్ముకాశ్మీర్ పునర్వ్యవ స్థీకరణ బిల్లు చర్చకు వస్తున్నది. హోంమంత్రి రాజ్యసభలో ఈబిల్లులపై చర్చకు ప్రవేశపెట్టారు.

## పంజాబ్ సరిహద్దుల్లో 95 డ్రోన్లు రికవరీ

చండీఘర్, డిసెంబరు 11: పంజాబ్‌ప్రాంతంనుంచి సుమారు 95 డ్రోన్లను స్వాధీనంచేసుకున్నట్లు బిఎస్‌ఎఫ్ పశ్చిమకమాండ్ డైరెక్టర్ జనరల్ యోగేష్‌బహాదూర్ ఖురానియా వెల్లడించారు. కీలక ప్రాంతాల్లో సిబ్బందిని పెంచి నిరంతరగస్తీవల్లనే ఇది సాధ్యం అయిందన్నారు. మత్తుమాదకద్రవ్యాల స్మగ్లింగ్‌ను అరికట్టాలంటే ముందు డ్రోన్లను రికవరీచేయాలని ఆదిశగానే బిఎస్‌ఎఫ్ కృషిచేసిందన్నారు. పశ్చిమకమాండ్ బిఎస్‌ఎఫ్ సరిహద్దు నిర్వహణలో కీలకంగాపనిచేస్తోంది. కాశ్మీర్, జమ్ము, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లోని భారత్ పాకిస్థాన్ సరిహద్దును పర్యవేక్షిస్తోంది. పంజాబ్, రాజస్థాన్, జమ్ము రాష్ట్రాల్లో డ్రగ్స్ స్మగ్లింగ్‌ను అరికట్టడం సవాల్‌గా మారిందని, ముందు డ్రోన్లను రికవరీచేస్తే ఈసమస్య మూలాన్ని అరికట్టవచ్చని అందుకే డ్రోన్లను రికవరీచేసినట్లు తెలిపారు. రాష్ట్ర పోలీసులు, బిఎస్‌ఎఫ్ సంయుక్త ఆపరేషన్‌లో 95 డ్రోన్లను స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. ముందు ఎక్కడెక్కడ ఈ అక్రమ లావాదేవీలు జరుగుతు న్నాయో వాటన్నింటినీ గుర్తించామని, తర్వాత అటుగా నిఘా పెంచితే డ్రోన్లు పట్టుబడ్డాయని ఆయన అన్నారు. అంతకుముందు బిఎస్‌ఎఫ్ బృందాలు కేవలం సరిహద్దు గస్తీకి మాత్రమే నియమించడం జరిగిందని ఇపుడు డ్రోన్ల రికవరీలో కూడా కీలకంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. సమగ్ర ప్రామాణిక ఆపరేషన్ వ్యవస్థతో వీటన్నింటినీ సాధించామన్నారు. సాంకేతిక, మానవనరుల వినియోగంతోడ్రోన్లు ఎక్కడినుంచి వస్తున్నాయన్నది గుర్తించి పట్టుకోగలిగామన్నారు. పెద్దడ్రోన్లు మూడు నుంచి ఐదు కిలోల డ్రగ్స్‌ను మోసు కొచ్చేవని, ఇపుడు రానురాను 500గ్రాముల బరువు మాత్రమే తీసుకొచ్చే చిన్న డ్రోన్లు కూడా వచ్చాయ న్నారు. చిన్న డ్రోన్లు కారుచౌకగా లభిస్తాయని, అంతే కాకుండా డ్రోన్‌ను కూల్చినా తక్కువ డేమేజి అవు తుందని అందువల్లనే చిన్న డ్రోన్లను గుర్తిం చడం కూడా కష్టమేనన్నారు. సరిహద్దుగ్రామాల్లో నివసి స్తున్న రైతులను ఆయన ప్రశంసించారు. వాళ్లే మాకు కళ్లు చెవులుగా పనిచేసారన్నారు. 755 కిలోల మత్తుఉత్పత్తులు, 15 రైఫిల్స్, 38 పిస్తోళ్లు డ్రోన్లనుంచి స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. అంతేకాకుండా 36మంది పాకిస్థానీయులను అరెస్టు చేసామని, సరిహద్దులమీదుగా చొరబడుతున్న తొమ్మిది మందినిమట్టుబెట్టినట్లు ఆయన తెలిపారు.

# మృత్యుంజయునికి విశేష అభిషేకాలు



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిటలాడింది. ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. ముఖ్యంగా సోమవారం ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తులు అభిషేకాల్లో పాల్గొనటానికి పరుగులు తీస్తుంటారు. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

# కార్తీక మాసం చివరి సోమవారం పోటెత్తిన భక్త జనం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం సందర్భంగా చివరి సోమవారం కావడంతో ఆలయం భక్త జనంతో నిండింది. శివనామస్మరణతో దద్దరిల్లింది. ఆలయం శివరాత్రిని మరపించింది. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తు తాకిడి అధికంగా చోటు చేసుకుంది. సాధారణంగానే శ్రీకాళహస్తీశ్వరాయలంలో సోమవారం గుక్కతిప్పుకునే వీలు లేని విధంగా రాహు కాలంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటారు. కార్తీక మాసం చివరి సోమవారం కావటంతో ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటుచేసుకుంది. ఓ వైపు భక్తుల తాకిడి మరో వైపు కోటి బిల్వార్చన, కుంకుమార్చనల వేద మంత్రాలతో దద్దరిల్లింది. మరో వైపు శివయ్య సన్నిధిలో దీపం వెలిగిస్తే మంచిదనే భావంతో మహిళలు కడలి తరంగాల్లా కదలి వచ్చారు. దాంతో వారికి సదుపాయాలు కల్పించటంలో ఆలయ ఇఓ కె.యస్.రామారావు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అం జూరు తారక శ్రీనివాసులు వారి సిబ్బంది పర్యవేక్షించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ

**ఎటు చూసినా శివనామస్మరణే:** సోమవారం శ్రీకాళహస్తి పట్టణం, ఆలయ పరిసరాల్లోని నాలుగుమాడావీధులు, సన్నిధివీధి, సువర్ణముఖి నది పరిసరాలు ఓంకార నాదం, శివనామస్మరణతో దద్దరిల్లాయి. వేకువ జామునుంచి కర్నాటక, తమిళనాడు నుంచి తరలి వచ్చిన భక్త జనం జీవనది సువర్ణముఖిలో వరదనీటిలో స్నానమాచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. నాలుగు గంటలకే ఇఓ కె.యస్.రామారావు ఆలయంలో గోపూజను పర్యవేక్షించారు. సిబ్బందికి బాధ్యతల్ని అప్పగించారు. గోపూజ అనంతరం భక్తుల్ని సర్వదర్శనానికి అనుమతించారు. కాగా ఐదుగంటల నుంచి స్వామి అమ్మవార్లకు ఆలయం తరఫున అభిషేకాలు ప్రారంభించారు. ఆయన ఆలయంలోని తిష్టవేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పర్యవేక్షించారు. ఇక ప్రసాదాల తయారి కేంద్రంలో సిబ్బందికి ముచ్చెమటలు పట్టాయి. అంచనాలకు మించి భక్తులు రావటంతో భారీ ఎత్తున ప్రసాదాల అమ్మకాలు జరిగాయి.

**ప్రసాదాలతో పాటు నిత్యాన్నదానం:** ఆలయానికి వచ్చిన భక్తులు ఇబ్బంది పడకుండా దేవస్థానం బస సదుపాయాలతో పాటు ఏర్పాటు చేసిన నిత్యాన్నదానం ఎంతో ఉపయోగకరంగా ఉంది. గతంలో ఒక్కపూట మాత్రమే అందించే సదుపాయాల్ని నేడు విస్తృతం చేశారు. మధ్యాహ్నం భోజనాలతో పాటు సాయంత్రం రాత్రి అల్పాహారం వసతి కల్పించారు. దాంతో భక్తులు ఎంతో సంతోష పడుతున్నారు. అయితే చుట్టుపక్కల వ్యాపారులు మాత్రం నొచ్చుకుంటున్నారు.

# భక్తితన్మయత్వంలో మల్లాది సోదరుల గానామృతం



దుర్గమ్మను కీర్తిస్తూ మల్లాది సోదరులు గానం చేస్తున్న దృశ్యం, తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌కు దుర్గమ్మ ప్రసాదం, మెమెంటో అందజేస్తున్న ఎంపి మిథున్ రెడ్డి

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** విజయవాడ నగర శాస్త్రీయ సంగీత ప్రియులకు మల్లాది సోదరుల గానామృతం భక్తితన్మయత్వంలో ఓలలాడించింది. మినిస్ట్రీ ఆఫ్ టూరిజం భాగస్వామ్యంతో దుర్గమ్మ ఆలయ నేతృత్వంలో నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో భాగంగా

**మాస శివరాత్రి ఉత్సవాలు:** కార్తీకమాసంలో ఏటా అమావాస్య ముందు వచ్చే చతుర్దశి తిథిన నిర్వహించే మాస శివరాత్రి ఉత్సవాలను దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున సాయం కాలం ఆలయ రాజగోపురం ముందు అన్న ప్రసాద వితరణ చేశారు.

**దుర్గమ్మ సన్నిధిలో వివిపిలు:** బెజవాడ దుర్గమ్మ ను సోమవారం లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ పెద్దిరెడ్డి మిధున్‌రెడి , తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లతో పాటు సినీ నటుడు వెంకటేష్, సైంధవ్ చిత్రబృందం దర్శించుకున్నారు. వారికి ఆలయమర్యాదలతో స్వాగతం పలికిన తరువాత దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసి, తదుపరి దుర్గమ్మ ప్రసాదం,శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



సినీ హీరో వెంకటేష్‌కు, చిత్రబృందానికి దుర్గమ్మ మెమొంటో అందిస్తున్న దృశ్యం

**చివరి కార్తీక సోమవారం భక్తుల రద్దీ :** దుర్గమ్మ ఆలయంలో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున దుర్గమ్మను దర్శించుకున్నారు. దుర్గమ్మకు అర్చకస్వాములు నిత్యోత్సవాలైన ఖడ్గమాల పూజ, కుంకుమపూజ, సుప్రభాతం, శాంతికళ్యాణాలను వేదోక్తంగా నిర్వహించారు. అదేవిధంగా పవిత్ర కార్తీకమాసంలో అర్చకస్వాములు లోకంసంక్షేమంగా వుండాలని ప్రార్థిస్తూ వేదోక్తంగా సహస్ర లింగార్చనను నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యా కాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

**నిత్యాన్నదానానికి లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన జి స్యూనారాయణ ఆయన కుటుంబ సభ్యులు సోమవారం విరాళంగా అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం చేయించిన తరువాత శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేసి వేదాశీర్వచనాలు పలికారు.



దాతలకు శ్రీ అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# రైతులను ఏం ఉద్ధరించారో బహిరంగ చర్చకు రెడీ

## మంత్రి 'కాకాణి'కి టిడిపి నేత బుచ్చయ్య చౌదరి ప్రతిసవాల్

### తుఫాన్ నష్టాన్ని రాష్ట్రప్రభుత్వమే భరించాలి

### రైతులకు తక్షణమే రూ.10వేల కోట్ల ఆర్థికసాయం ప్రకటించాలి



**అమరావతి, డిసెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** అసలు సిసలైన రైతుద్రోహి సిఎం జగన్‌అని, తన తప్పులు,అసమర్థతను ఇతరులపై నెడుతూ గోబెల్స్ ప్రచారానికి పాల్పడుతున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు ,ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి దుయ్యబట్టారు. నిన్నటివరకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి ఎవరో కూడప్రజలకు తెలియదని, కాకాణి గోవర్ధన్‌రెడ్డి లాంటి వ్యక్తి సవాల్‌కు తాను సిద్ధమని, దమ్ము,ధైర్యముంటే కాకాణి తాను చెప్పిన అంశాలపై తగిన ఆధారాలతో బహిరంగ చర్చకు రావాలని అన్నారు. ఆయనతో ప్రజల సమక్షంలో చర్చకు తాను సిద్ధమని మంత్రి కాకాణికి ప్రతిసవాల్ విసిరారు. సోమవారం బుచ్చయ్య చౌదరి టిడిపి జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆలుగడ్డకు ,ఉల్లిగడ్డకు తేడాతెలియని సిఎం జగన్ రైతుల్ని, వ్యవసాయాన్ని ఉద్ధరించారా కాకాణి? అంటూ నిలదీశారు. తుఫాన్‌కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంతమేర రైతులు నష్టపోయారో వ్యవసాయశాఖ మంత్రికి తెలుసునా?అని అన్నారు. తుఫాన్ ముందస్తు చర్యలు ,నష్టనివారణ చర్యలు తీసుకోవటంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. మరలా 18వతేదీన మరో తుఫాన్ ప్రభావం రాష్ట్రంపై పడుతుందని వాతావరణశాఖ హెచ్చరించిందని, అపుడు ఈ ప్రభుత్వం ఈసిఎం ఎలా స్పందిస్తారో ?చూడాలన్నారు.

**రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే మూడవస్థానం, కౌలురైతుల ఆత్మహత్యల్లో రెండోస్థానం:** రైతుల నుంచిధాన్యం సేకరించటంలో, సకాలంలో వారికి డబ్బులు చెల్లించటంలో కూడ జగన్‌రెడ్డి అతని ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. తేమశాతంపేరుతో, గోతాలు ,రవాణా ఖర్చుల ముసుగులో ధాన్యంరైతుల్ని దారుణంగా దోచుకున్నారన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ , పంటనష్టపరిహారం అందించటంలో విఫలమయ్యారన్నారు. మిగ్‌జాం తుఫాన్ వల్లజరిగిన నష్టాన్ని తక్కువగా చూపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మనకంటే చిన్న రాష్ట్రమైన తెలంగాణ కోటి టన్నుల ధాన్యం సేకరిస్తే, ధాన్యాగారంగా పిలవబడే ఆంధ్రప్రదేశ్ 36లక్షల టన్నులకు మించి సేకరించలేదన్నారు. మొన్నటికి మొన్న కూడ తూర్పుగోదావరి జిల్లా పలివెల గ్రామంలో ధాన్యం రైతులు ధర్నాచేశారన్నారు. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలో మూడవస్థానంలో ఉందని, కౌలురైతుల ఆత్మహత్యల్లో రెండోస్థానంలో నిలపడమేనా కాకాణి వ్యవసాయ రంగంలో సాధించామని చెబుతున్న పురోగతి? అని ప్రశ్నించారు. కాకాణి నోటికొచ్చినట్టు మాట్లాడితే అబద్ధాలు నిజాలు అవుతాయనుకుంటున్నారన్నారు. తుఫాన్‌వల్ల జరిగిన నష్టాన్ని జగన్‌రెడ్డి ప్రభుత్వమే భర్తీ చేయాలని, నష్టపరిహారంగా ప్రభుత్వం తక్షణమే రాష్ట్ర రైతాంగానికి రూ.10వేల కోట్ల ఆర్థికసాయం అందించాలని అన్నారు. కూలిపోయిన ఇళ్లకు రూ.5లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలన్నారు. చనిపోయిన పశువులు, ఇతర జంతువులకు కూడ తగిన నష్టపరిహారంఅందించాలని డిమాండ్ చేశారు. మరలా పంటలు వేసుకోవటానికి అవసరమైన విత్తనాలను ఉచితంగాఅందించాలన్నారు. వాణిజ్య పంటలు కోల్పోయిన రైతులకు తమ అధినేత చంద్రబాబు కోరినవిధంగా తక్షణమే పరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. టిడిపి ప్రభుత్వం రాగానే రైతాంగానికి, వ్యవసాయానికి అండగా నిలుస్తుందన్నారు.అవసరమైతే రైతుల అప్పుల్ని రీషెడ్యూల్ చేయించి,వడ్డీమాఫీ చేసే బాధ్య తను టిడిపి ప్రభుత్వం తీసుకుంటుందని బుచ్చయ్య చౌదరి వెల్లడించారు.

# పుంగనూరు అభివృద్ధిలో సిఎం చొరవ శ్లాఘనీయం:మంత్రి పెద్దిరెడ్డి

## అభివృద్ధి సంక్షేమం దిశగా రాష్ట్రం పయనం

### నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ప్రత్యేక ఏర్పాట్లు

**రొంపిచర్ల, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** పుంగనూరు అభివృద్ధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి చొరవ శ్లాఘనీయమని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలో రూ.10కోట్లతో పూర్తయిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అంకితం చేసారు. రాష్ట్రం కష్టకాలంలో వున్నప్పటికీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళులా ముందుకు సాగుతోందన్నారు. అభివృద్ధిలో పుంగనూరు చరిత్రలో నిలచేలా చర్యలు తీసుకొన్నామన్నారు. ప్రజలు, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలనే వుద్దేశ్యంతో కోట్లాది రూపాయలు వెచ్చించి విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోనే మంచినీటి సమస్యను అధిగమించేందుకు ఇప్పటికే ప్రతి గ్రామంలోనూ ఓవర్‌హెడ్‌ట్యాంకు నిర్మించామనీ, త్వరలో ఇంటింటికీ కొళాయి ఏర్పాటు చేసే కార్యక్రమానికి రూపకల్పన జరగుతోందన్నారు. పుంగనూరు దాహార్తీ, సాగునీటి అవసరాల కోసం ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి తన సొంత నియోజకవర్గం నుంచి నీరందిస్తామని తెలిపి గొప్ప మనస్సును చాటుకొన్నారని గుర్తు చేసారు. కులం, మతం, ప్రాంతం ఆఖరికీ రాజకీయ పార్టీలను చూడకుండా పారదర్శక పాలన ఆయన సొంతమన్నారు. రాబోయే ఎన్నికల్లో గతం కంటే అధిక సీట్లతో వైకాపా ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేసారు. పెండ్లికనుమ వద్ద రూ. 3.3కోట్లు, బండకిందపల్లి వద్ద రూ. 3.29కోట్లతో నిర్మితమైన విద్యుత్ సబ్‌స్టేషన్లను ప్రారంభించారు. అదే విధంగా రూ. 15లక్షలతో నిర్మించిన 3స్వచ్ఛమంచినీటి కేంద్రాలు, రూ. 20.80లక్షలతో నిర్మించిన 3వైఎస్సార్, 2ఆర్‌బికే, గ్రామసచివాలయం, అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు, రూ. 1.20కోట్లతో నిర్మించిన షాదీమహల్‌ను మంత్రి పెద్దిరెడ్డి ప్రారంభించారు.



ప్రారంభోత్సవం చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

# మీ పార్టీ అధ్యక్షుడిని మార్చినా గెలుపు అసాధ్యం: అచ్చెన్నాయుడు ట్వీట్

**అమరావతి, డిసెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా అధిష్టానం నిర్ణయాలపై తెదేపా సీనియర్‌నేతలు స్పందించారు. ఈమేరకు సోమవారం పొద్దుపోయాక ట్వీట్ చేశారు.. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు స్పందిస్తూ వైకాపా అసెంబ్లీ అభ్యర్థులను కాదు కదా..స్వయంగా ఆ పార్టీ అధ్యక్షుడిని మార్చినా గెలుపు అసాధ్యం 'అనిపేర్కొన్నారు. ఇంకా మూడు నెలలో గడువు ఉందని అచ్చెన్నాయుడు పోస్ట్ చేశారు.

## ఎంతమందిని మార్చినా ఫలితం సున్నా: నరేంద్ర

టిడిపి సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర కూడ స్పందించారు. మీ ప్రభుత్వాన్ని మార్చాలని ప్రజలు డిసైడ్‌అయిన తర్వాత మీరు ఎంతమందిని మార్చినా ఫలితం సున్నా అని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేకత ఉందని అభ్యర్థులను మార్చుకుంటూ పోతేపులివెందులతో సహాయమొత్తం 151 మందిని మార్చాల్సిందే అని నరేంద్ర ట్వీట్ చేశారు.



ఉపాధ్యాయుడిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

# జగన్‌రెడ్డి.. ఇప్పటికైనా మేలుకో..

## ఉపాధ్యాయుల్ని ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి తెచ్చావ్..

### ఆత్మహత్య యత్నం చేసిన మల్లేష్‌కు సునీత పరామర్శ

**అనంతపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో** పిల్లలకు చదువులు చెప్పి.. సమాజంలో గౌరవ ప్రదంగా బతుకుతున్న ఉపాధ్యాయుల్ని ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి సీఎం జగన్‌రెడ్డి తీసుకొచ్చాడని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎస్ రద్దు చేయకుండా వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం చేస్తున్న వేదింపులు తాళలేక ఆత్మహత్యాయత్నం చేసిన ఉపాధ్యాయుడు బోయ మల్లేష్‌ను ఆమె పరామర్శించారు. ప్రభుత్వాసుపత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఆత్మహత్యాయత్నంకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యంచెప్పి వారికి 50వేలు ఆర్థిక సహాయం ప్రకటించగా ఆ సహాయాన్ని కూడా అందుకోకుండా బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులంటే సమాజంలో ఒక గౌరవం ఉండేదని, కానీ జగన్ రెడ్డి వచ్చిన తర్వాత వారితో చేయరాని పనులు చేయిస్తూ అవమాన పరిచారన్నారు. మీరు మీ ఎమ్మెల్యేలు దోచుకున్నట్టుగా సామాన్య, ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి ఉండదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికైనా జగన్‌రెడ్డి మేల్కొని ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇప్పుడున్న కష్టాలు చూసి కుంగిపోవద్దని, వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమని, మీ అందరికీ న్యాయం చేస్తామన్నారు.

# సమస్యల పరిష్కారానికి ఆత్మహత్యాయత్నం సరికాదు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో** .ప్రభుత్వ, ఉపాధ్యాయులకు తమకు ఏదైనా సమస్య ఉన్నప్పుడు ఆత్మహత్యయత్నం సరికాదని, రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓ టుతోనే సమస్య పరిష్కారం అవుతుందని సిపిఐ రాష్ట్రకార్యదర్శికె.రామకృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆత్మహత్యయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయ బోయ మల్లేష్‌ను సోమవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు సిపిఎస్‌నురద్దు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సిపిఎస్‌ను రద్దు చేయకుండా ప్రభుత్వ ఉపాధ్యాయుల ఉద్యోగులను తీవ్రంగా మోసం చేసిన సంగతితెలిసిందేఅన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు సి.నారాయణ స్వామి, నగర అధ్యక్షులు ఎస్.శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడిని పరామర్శిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

# వరదలపై విష ప్రచారాలను మానండి

## ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాలపై పచ్చ ప్రతికలు కొన్ని విష ప్రచారం చేస్తున్నాయని వెంటనే ఇలాంటి విష రాతలు మానుకోవాలని ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా వత్సవాయి మండలం మంగొల్లులో సోమవారం ఏర్పాటుచేసిన వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఉదయభాను పాల్గొని ప్రసంగించారు. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేయటం తగదన్నారు. తుఫాను వలన నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సిఎం ఇప్పటికే తగిన కార్యాచరణ రూపొందించారన్నారు. ప్రజలకు మంచిచేస్తుంటే ఓర్వలేక పచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని, రాబోవు ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.



వై ఏపి నీడ్స్ జగన్ సభలో ప్రసంగిస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

**సంక్షేమ సారథి జగనన్న:** రాష్ట్ర సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టి, విప్లవాత్మక సంస్కరణలతో తనదైన శైలిలో పరిపాలన చేస్తున్నారని జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. సోమవారం జగ్గయ్యపేట పట్టణంలోని 13వ సచివాలయంలో విప్ ఉదయభాను ఆదేశాలతో ఏర్పాటుచేసిన వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ప్రజలను కలుసుకుని ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల కరదీపికలను వైఎస్ఆర్‌సిపి నాయకులు, కౌన్సిలర్లతో కలిసి పర్యటించిన రాఘవేంద్ర పంపిణీచేశారు. కోట్లాది రూపాయల నిధులతో విశేషమైన అభివృద్ధి పనులు జరుగుతుండగా కళ్ళముందు కన్పిస్తుండగా అభివృద్ధి పనులు జరుగటంలేదని విమర్శలు చేయటం ఏమాత్రం సముచితం కాదన్నారు. కాగా కార్యక్రమంలో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాసరావు, ఎస్‌టి విభాగం జగ్గయ్యపేట అధ్యక్షులు లాహోరి బద్దూనాయక్, సచివాలయ కన్వీనర్లు వెన్నా ప్రశాంత్, వెంకన్న, సుజాత తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అలాగే ఉదయభాను ఏర్పాటుచేసి కొనసాగిస్తున్న రాజన్న ఉచిత భోజన శిబిరంలో 132వ రోజు సోమవారం కోడెబోయిన యామిని ప్రియ, షేక్ హబీబాల వితరణతో 1800ల మంది క్షుద్బాధను తీర్చారు.

# వైఎస్సార్సీ అధిష్ఠానం సంచలన నిర్ణయం: 11 నియోజకవర్గాల్లో ఇన్‌చార్జీల మార్పు

**విజయవాడ.డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల ముందు వైకాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలు ఆ పార్టీ క్యాడర్‌లో అలజడిని కలిగిస్తున్నాయి.ప్రస్తుతం వైకాంగ్రెస్ పార్టీ బలీయంగా ఉన్న ఎస్సీ నియోజకవర్గ ఇన్‌చార్జీలను ఆకస్మికంగా మార్చడం ఆ పార్టీ వర్గాలను ఆశ్చర్య చికితులను చేస్తోంది.ఏకంగా ఒక్కటి కాదు రెండు కాదు 11 శాసనసభా నియోజకవర్గాల్లో ఇన్‌చార్జులను మారుస్తున్నట్లు పార్టీ రాష్ట్రకార్యనిర్వాహక వర్గాలు ప్రకటించాయి.ఇది కొంత మంది నేతల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీసింది.11 నియోజకవర్గాల ఇన్‌చార్జీలను పేర్లు పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి,విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. వచ్చే ఏడాది మార్చి తరువాత జరుగనున్న సార్వత్రిక ఎన్నికలు లక్ష్యంగా కొన్ని నిర్ణయాలను వైకాంగ్రెస్ అధిష్టానం తీసుకుంది.అందులో భాగంగా మంగళగిరికి అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఆళ్ళ రామకృష్ణారెడ్డి ఉండగానే ఆపో్ 2 చైర్మన్ గంజి చిరంజీవికి అప్పగించింది.ఇందుకు సంబందించిన ప్రకటన వెలువడి,వెలువడక ముందు ఆర్కే ఎంఎల్ఏ పదవికి రాజీనామా చేసారు.ఈ విషయమే సంచలనం అనుకుంటుంటే ప్రతిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జీగా బాలసాని కిరణ్‌కుమార్, కొండెపికి మంత్రి ఆదిమూలపు సరేష్, వేమూరు వరికూటి అశోక్‌బాబు,తాడికొండకు మేకతోటి సుచరిత,. సంతనూతలపాడు మేరుగు నాగార్జున, చిలకలూరిపెటకు మల్లెల రాజేష్‌నాయుడు,గుంటూరు వెస్ట్‌కు విడదల రజని,అద్దంకి పాణెం హనిమిరెడ్డి, రేపల్లెకు ఈవూరి గణేష్,గాజువాక నియోజకవర్గం బాధ్యతలను వరికూటి రామచంద్రరావుకు అప్పగించారు.ఈ పర్యాయం బీసీ సామాజిక వర్గానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటున్నందున సీఎం జగన్ ఈ మార్పు చేసారని సజ్జల వివరించారు.ఈ నిర్ణయం సీఎం జగన్ స్వయంగా తీసుకున్నారా ? పార్టీలోని పెద్దల నివేదికల ఆధారంగా తీసుకున్నారా? అనే చర్చ ప్రస్తుతం అధికార పార్టీ వర్గాల్లో నెలకుంది.ఈ క్రమంలో గాజువాక ఇన్‌చార్జీ తిప్పల దేవన్‌రెడ్డి ఆళ్ళగడ్డ బాటలోనే పార్టీకి రాజీనామా చేసి అజ్ఞాతంలోకి వెళ్ళినట్లు కీలక సమాచారం! మంత్రులు మెరుగు నాగార్జున,ఆదిమూలపు సురేష్‌లో తమకు వేరే నియోజకవర్గాల ఇన్‌చార్జీలుగా ఎందుకు నియమించారనే అంశంపై అధిష్టానాన్ని ముక్కుసూటిగానే ప్రశ్నించినట్లు సమాచారం.

# ఆర్టీసి బస్సులో ప్రయాణించిన కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి



నగరంలో ఆర్టీసి బస్సులో ప్రయాణం చేస్తున్న కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు రాలు, కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి ఆర్టీసి బస్సులో ప్రయాణించారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు రోజుల క్రితం మహాలక్ష్మీ పథకంలో భాగంగా ఉచిత ఆర్టీసి బస్సు పథకాన్ని మహిళలకు అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో రేణుకాచౌదరి బస్సులో ప్రయాణించారు. సోమవారం గాంధీభవన్ నుంచి మహిళలతో కలిసి బస్సులో ప్రయాణం చేశారు. ఉచిత పథకాన్ని ఆమె మహిళలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ వాళ్లని చూస్తే జాలి వేస్తోందని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ నేతలు ఇక విశ్రాంతి తీసుకోవాలని వ్యాఖ్యానించారు. తమకు రాని ఆలోచనలు కాంగ్రెస్ పార్టీ వస్తున్నాయని బిఆర్ఎస్ నేతలు కుళ్లుకొంటు న్నారన్నారు. ఉచితబస్సు వల్ల మహిళలకు, విద్యార్థినులకు ఎంతో ఉపయోగమన్నారు. ప్రభుత్వం వచ్చి రెండు రోజులు కాకముందే విమ ర్శలు మొదలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తుం దన్నారు. ఉచితాలు ప్రజల సంక్షేమం కోసమని, దానివల్ల సోమరిపోతులు అవ్వడం ఉండదన్నారు.

# సినీపరిశ్రమపై వారంలో నివేదిక ఇవ్వండి

## సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** తెలంగాణలో తెలుగు చలనచిత్ర పరిశ్రమపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా చిత్ర పరిశ్రమకు సంబంధించిన స్థితిగతులపై అధ్యయనంచేసి వారంలో నివేది కను సమర్పించాలని అధికారులకు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించినట్లు తెలియవచ్చింది.

కాగా సినిమా టోగ్రఫీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయనకు చిత్ర పరిశ్ర మకు చెందిన నటులు, నిర్మాతలు, దర్శకులు ఎవరూ కనీసం శుభాకాంక్షలు కూడా తెలియలేదని మంత్రి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. కేవలం దిల్ రాజు మాత్రమే శుభాకాంక్షలు తెలపగా, మిగిలిన వారెవ్వరూ తనను పట్టించు కోలేదని వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది.

**సిఎం దృష్టికి ఫిల్మ్ ఫెస్టివల్: నిర్మాత కల్యాణ్**

హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను నిర్వహించమని తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డిని కోరనున్నట్లు నిర్మాత సి కల్యాణ్ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ నూతన సీఎం రేవంత్‌రెడ్డిని సినీ పరిశ్రమ తరపున తప్పకుండా వెళ్లి కలుస్తామన్నారు. హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ జరగడం లేదని చెప్పారు.

ఈ నేపథ్యంలోనే ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించాల్సిన ఆవశ్యకత, అవసరాన్ని సీఎంకు వివరిస్తామని పేర్కొన్నారు. చిత్ర పరిశ్ర మ అభివృద్ధి కోసం కొత్త ప్రభుత్వ సహకారం అవసరమన్నారు. ఈ దిశగా అందరం కలసి కృషి చేస్తామని వెల్లడించారు.

# రెవెన్యూ శాఖ బలోపేతంతోనే భూసమస్యలకు పరిష్కారం

## నవీన్‌మిట్టల్‌తో డిప్యూటీ కలెక్టర్ల సంఘం భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** రెవెన్యూ శాఖ బలోపేతంతోనే భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనీ డిప్యూటీ కలెక్టర్ల సంఘం నేతలు పేర్కొన్నారు. ఈ శాఖ పటిష్టంగా అమలైతే రైతులు, ప్రజల ఇబ్బందులు తీరతాయాన్నరు. ఈమేరకు సోమవారం సంఘం నూతన కార్యవర్గం అధ్యక్ష కార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ, ఎన్ఆర్ సరిత, అసోసియేట్ ప్రసిడెంట్ డి.చిన్న వెంకట స్వామి రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగులు, రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నవీన్ మిట్టల్‌కు వివరించారు. క్షేత్ర స్థాయిలో రెవెన్యూ వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందనీ, భూ పరిపాలన వ్యవస్థను వికేంద్రీకరణ చేయాలని పేర్కొన్నారు. ప్రజలు, రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా క్షేత్ర స్థాయిలో అధికారులకు అధికారాలను కల్పించాలని కోరారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ తాము లేవనెత్తిన సమస్యల పరిష్కారంపై నవీన్ మిట్టల్ సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రమాదేవి, విజయకుమారి, పద్మప్రియ, అర్చన, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్, నవీన్ తదిరులు పాల్గొన్నారు.

# క్రిమినల్ కేసు ఉన్నంత మాత్రాన పాస్‌పోర్టు రెన్యువల్ చేయకపోవడం సరికాదు

## వారం రోజుల్లో జారీ చేయండి: హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** క్రిమినల్ కేసు ఉన్నంత మాత్రాన పాస్‌పోర్టు రెన్యూవల్‌ను నిలిపివేయడం సరికాదని వారం రోజుల్లో సదరు వ్యక్తికి పాస్ పోర్టు రెన్యూవల్ చేయాలని రిజినల్ పాస్ పోర్టు అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద ఉత్తర్వులు జారీ చేశారు. నగరానికి చెందిన రావికంటి వెంకటేశం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించి న్యాయమూర్తి ఈ ఉత్తర్వులు జారీ చేశారు. క్రిమినల్ కేసు ఉన్నంత మాత్రాన విదేశాలకు వెళ్లాలనే పిటిషనర్ స్వేచ్ఛను హరించడం సమంజసం కాదని తీర్పులో న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఈ కేసులో పిటిషనర్ తరపున న్యాయవాది పి లక్ష్మారెడ్డి వాదించారు.

# సీజన్ల వారీగా సాగు ప్రణాళికలు

## రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు

## వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** తెలంగాణలో వానాకాలం, యాసంగి సాగు సీజన్ల వారీగా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు. సచివాలయంలో సోమవారం వ్యవసాయ శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రణాళికలకు తగినట్లుగా వివిధ పంటల సమయం, ఎరువులు, విత్తనాలు తదితర వాటికి సంబంధించి రైతుల్లో అవగాహన కల్పించి వారిని సాగుకు సమాయుత్తం చేయాలన్నారు.

ప్రధానంగా రాష్ట్రంలో నకిలీ, నాసిరకం విత్తనాలను నియంత్రించడంపై దృష్టి సారించాలని చెప్పారు. పంటల సాగు విషయంలో రైతులు ఇబ్బం దులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

వ్యవస్థలోను, శాఖా పరంగా ఉన్న లోపాలను సవరించుకుని, సమస్యలను అధికమించి రైతుల సంక్షేమం, వారి ఆదాయం పెంచే దిశగా చర్యలు తీసుకోవా లన్నారు. తెలంగాణలో నేల అన్ని రాకాల పంటలకు అనుకూలంగా ఉం టుందని పేర్కొన్నారు. బహుశా దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలోనూ ఇటు వంటి ప్రత్యేకత లేదని స్పష్టం చేశారు.

అధికారులు అందరూ సమన్వ యంతో పనిచేసి వ్యవసాయ ఉత్పత్తులను పెంచి తమ శాఖకు మంచి పేరు తేవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సిఎంఓ కార్యదర్శి శేషాద్రి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు ఘనంగా ఏర్పాట్లు

## ● గిరిజన సంక్షేమ మంత్రి సీతక్క




సోమవారం మాసాబ్‌టాంక్ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

**హైదరాబాద్/ములుగు, డిసెంబరు 11 ప్రభాతవార్త:** వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలో జరగనున్న మేడారం సమ్మక్క, సారక్క జాతరను ఘనంగా నిర్వహిం చాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క (దనసరి అనసూయ) అన్నారు. ఈ జాతరకు జాతీయ పండుగ హోదా కోసం కృషి చేస్తామని వెల్లడిం చారు. తద్వారా రాష్ట్ర నిధులకు కేంద్ర నిధులు తోడైతే మరింత ఘనంగా జరపవచ్చని పేర్కొ న్నారు. ఈ మేరకు మాసాబ్‌టాంక్ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లా డుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, తాగునీటి లభ్యత, స్నాన ఘాట్లు తదితర అంశాలపై చర్చించారు. ఇంత క్రితం జాతరకు రెండు నెలల ముందే జరిగే కోయ గిరిజన ఇలవేల్పుల సమ్మేళనం ఈసారి జాతర సమయంలోనే జరిగేటట్లు చూడాలని తెలిపారు. తద్వారా భక్తులకు గిరిజన సంస్కృతి, వైభవం గురించి తెలు స్తుందని చెప్పారు. వచ్చే వారం ఏటూరునాగారం లోని ఐటీడీఏ అధికారులు అందరితో సమీక్షా నిర్వహించి జాతర పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ తన తల్లివంటిదని, ఈ శాఖ ఉద్యోగులు తనను సోదరిలా భావించి తమ సమస్యలను ఎప్పుడైనా చెప్పుకోవచ్చునని భరోసా ఇచ్చారని తెలిపారు. ఈ సమా వేశంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్‌చోంగ్తు, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సొంత సంస్థ డైరెక్టర్ సంతకాన్ని ఫోర్జరీ చేసి అడిషనల్ డైరెక్టర్లుగా చలామణి

## రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో ఇద్దరిపై కేసు నమోదు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 11, ప్రభాతవార్త:** తాము పనిచేస్తున్న సంస్థ డైరెక్టర్ పని నిమిత్తం అమెరికాకు వెళ్లడం అవకాశంగా తీసుకున్న ఇద్దరు ఉద్యోగులు డైరెక్టర్ సంతాన్ని పోర్టరీ చేసి తమకు తాము అడిషనల్ డైరెక్టర్లుగా ఛలామణి అవుతూ సంస్థను మోసం చేశారు. అమెరికా నుంచి తిరిగి వచ్చిన డైరెక్టర్ విషయం గమనించి రాయదుర్గం పోలీసులకు పిర్యాదు చేయగా, ఇద్దరు ఉద్యోగుల మీద కేసు నమోదైంది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... మణికొండ చిత్రపురి కాలనీలో ఉర్విన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఉర్విన్ ల్యాబ్స్ డైరెక్టర్ రఘు కుమారి పనినిమిత్తం 2022 సెప్టెంబరులో అమెరికాకు వెళ్లి 2023 ఏప్రిల్‌లో తిరిగి వచ్చారు. కాగా డైరెక్టర్ రఘు కుమారి అమెరికాలో ఉన్న సమయంలో సదరు సంస్థలో అపరేషన్స్ బాధ్యతలు నిర్వహించే స్వామీజీ, రవికుమార్‌లు డైరెక్టర్ రఘుకుమారి సంతకాన్ని పోర్జరీ చేసి అడిషనల్ డైరెక్టర్లుగా ఛలామణి అయ్యారు. ఈమేరకు 2022 డిసెంబరులో ఆర్‌ఓసీలో సైతం అడిషనల్ డైరెక్టర్లుగా నమోదు చేసుకున్నారు. కాగా స్వామీజి, రవికుమార్‌ల కారణంగా సంస్థకు 3కోట్ల రూపాయల నష్టం రావడంతో విచారించిన డైరెక్టర్ రఘుకుమారి తన సంతకాన్ని పోర్జరీ చేసిన విషయం గుర్తించింది. దీంతో రాయదుర్గం పోలీసులను ఆశ్రయించి, పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు డైరెక్టర్ రఘుకుమారి సంతకాన్ని పోర్జరీ చేసిన స్వామీజి, రవికుమార్‌ల మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రంగారెడ్డి మదర్ డెయిరీ పాలకవర్గం రద్దు

## సహకార శాఖ కీలక నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తి దారుల పరస్పర సహకార సంఘం మదర్ డెయిరీ పాలకవర్గాన్ని రద్దు చేస్తూ సహకార శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబరు నెలలో డైరక్టర్ల పదవులకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, వాటిని జరపకుండా పాలకవర్గం ఏకపక్షంగా వ్యవహరించిందనే ఆరోపణలు వచ్చాయి. అలాగే సహకార చట్టం ప్రకారం ప్రతీ ఏడాది సెప్టెంబరు 30 లోగా మహజన సభను నిర్వహించాల్సి ఉంటుంది. ఇందులో ఆడిట్ నివేదికలు వంటి కీలకమైన వాటికి ఆమోదం పొందాలి. ఇటువంటి వాటితో పాటు, ప్రధానంగా డైరక్టర్ల పదవులకు ఎన్నికలు జరపకుండా పాలకవర్గం ఉదాశీనవైఖరి అవలంబించదని దాని పరిధిలోని పలువురు పాల ఉత్పత్తిదారుల సంఘాలకు చెందిన అధ్యక్షులు సహకార శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో సహకార శాఖ ఉన్నతాధికారులు ఇబ్రహీంపట్నం సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఎన్ సరస్వతిని విచారణ అధికారిగా నియమించారు. ఈ విచారణలో పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘానికి చట్ట విరుద్ధంగా ఎన్నికలు జరపకుండా పాలకవర్గం నిబంధనలు ఉల్లంఘనకు పాల్పడినట్లు తేల్చారు. ఈ నేపథ్యంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం పాలకవర్గాన్ని రద్దు చేస్తూ రంగారెడ్డి జిల్లా సహకార శాఖ అధికారి ఎన్ ధాత్రిదేవి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మదర్ డెయిరీ ఛైర్మన్‌తో సహా మొత్తం డైరక్టర్లు తమ పదవులను కోల్పోయారు.

# 'రైతుబంధు' వేస్తాం.. 24 గంటల ఉచిత కరెంటు ఇస్తాం

## ఆర్టీసిని నిర్వీర్యం చేసిన గత ప్రభుత్వం

## కార్మికుల సంక్షేమం, సంస్థను పరిరక్షణే ధ్యేయం

## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గత ప్రభుత్వం ఆర్టీసిని పూర్తిగా నిర్వీర్యం చేసిందని..కార్మికుల సంక్షేమాన్ని, సంస్థను పరిరక్షించడమే ధ్యేయంగా ముందుకు సాగుతామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జిల్లాలోని పార్టీ కార్యాలయంలో ఆయన సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. కార్మికుల సంక్షేమంతో పాటు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 97 డిపోలు, 42వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతి నిత్యం 45 లక్షల మంది ప్రయాణికులు 35 లక్షల కిలోమీటర్ల మేర ఆర్టీసి బస్సులు తిరుగు తున్నాయ న్నారు. బిఆర్ ఎస్ మాజీమంత్రి రైతు బంధు ఎప్పుడు వేస్తా రని ప్రశ్నిస్తు న్నారని, వారి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో డిసెంబర్ చివరి వారంలో వేసిందని తాము కూడ అటు ఇటుగా కచ్చితంగా రైతుబంధు రైతుల ఖాతాల్లో వేసి తీరుతా మన్నారు. రాష్ట్రంలోని ఆర్థిక పరి స్థితిని ప్రజలకు వివరి స్తామన్నారు. రైతు బంధుతో పాటుగా రైతులకు 24 గంటలు కరెంటు ఇచ్చి తీరుతామన్నారు. బీసీ బంధుపై సమీక్ష నిర్వహించి పున: పరిశీలన చేస్తామన్నారు. ప్రగతిభవన్‌కు నేరుగా వచ్చి ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని తెలిపారు.



మీడియాతో మాట్లాడుతున్న రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు**

**గజ్వేల్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు రోజుల్లోనే రెండు గ్యారంటీలను అమలు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సోమవారం మంత్రి హోదాలో తొలిసారి గజ్వేల్‌కు వచ్చిన పొన్నం ప్రభాకర్‌ను గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం తూంకుంట నర్సారెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తామని, ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు అందిస్తామన్నారు.

# ప్రజావాణిలో స్వీకరించిన వినతులను పరిష్కరిస్తాం

## హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

**ప్రభాతవార్త-సుబేదారి:** ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం కోసం వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని సమావేశాపు హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 55 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ వై.వి గణేష్, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సోమవారం హనుమకొండలో నిర్వహించిన ప్రజావాణిలో వినతులను తీసుకుంటున్న కలెక్టర్

# సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## జమ్ముకశ్మీర్‌లో 370 రద్దు ప్రతిష్టాత్మక నిర్ణయం

## దేశ ప్రజలు ఏకకంఠంతో స్వాగతించారు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** దేశంలోని అన్ని రాష్ట్రాలతో పాటుగా జమ్ముకశ్మీర్ లోనూ సమానమైన అభివృద్ధి జరగాలి, ప్రజలకు హక్కులు, అధికారులుండానేది మోడి సంకల్పనం అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాన్ని, సామాజికంగా, ఆర్థిక పరంగా, మౌలికవసతులు కల్పించి అందరికి న్యాయం జరగాలని అంబేద్కర్ రాసాసి రాజ్యాంగం అమలు కావాలని, బడుగు, బలహీన వర్గాలకు హక్కులుండాలని అన్ని వర్గాలకు దేశంలో ఇతర ప్రాంతాల్లోని ప్రజలు పొందుతున్న హక్కులు వారికి కూడా అందాలని, అన్నింటికి మించి శాంతి సామరస్యాలు వెల్లివిరియాలని, ఉగ్రవాదం కూకటి వేళ్లతో పెకిలించాలనేది మోడి ఆలోచన అన్నారు. శ్రీనగర్ లాల్ చౌక్‌లో త్రివర్ణ పతకాం ఎగరాలంటే పోలీసుల పహార లేకుండా సాధ్యమయ్యేది కాదని, కానీ ఈ రోజు స్వచ్ఛందంగా మన దేశ జెండాలు ఎగురవేస్తున్నారన్నారు. 370 రద్దు తరువాత పాక్ ఉగ్రవాద నెట్ వర్క్ కనుమరుగు అయిందన్నారు. ప్రభుత్వ అధికారులు తిరగాలంటే భయపడే పరిస్థితి నుంచి విదేశీ టూరిస్టులు ఎలాంటి భద్రత లేకుండా తిరుగుతున్నారన్నారు. ఇంతకంటే మంచి మార్పు ఇంకా ఏం కావాలన్నారు. అద్భుతమైన మార్పు జమ్ముకశ్మీర్‌లో కనబడుతుందన్నారు. ఈమార్పును చూసి యావత్ ప్రపంచం నివ్వెరపోతుందన్నారు. మోడి ప్రభుత్వం తీసుకున్న ఈ మార్పుతోనే ఇది సాధ్యమైందన్నారు. రాళ్ళ, తుపాకులు పట్టిన కశ్మీర్ యువత చేతుల్లో కంప్యూటర్లు పెట్టి వారిలో మార్పు తీసుకురావాలన్న మోడి సంకల్పనాకి సుప్రింకోర్టు సమర్థించడం సంతోషంగా ఉందన్నారు.

రాహుల్‌గాంధీ అత్యంత సన్నిహితుడు కాంగ్రెస్ ఎంపి ధీరజ్‌సాహుకు సంబంధించిన వ్యాపారాలపై ఆదాయపు పన్నుశాఖ అధికారులు చేసిన దాడుల్లో సోమవారం వరకు రూ.351కోట్లు భయటపడ్డాయన్నారు. ఇది దేశ చరిత్రలోనే ఓ సంచలనం అన్నారు. ఇంత పెద్ద ఎత్తున అక్రమ డబ్బు పట్టుబడిన సందర్భాల్లో ఇదే ఎక్కువ అన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు ఆర్థిక సహాయం అందించిన వ్యక్తి సాహు అన్నారు. డబ్బులు లెక్క పెట్టేందుకు మిషన్లు పనిచేయడం లేదన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల కోసం వీటిని పోగేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఆదాయపు పన్ను శాఖ అధికారులను తాను అభినందిస్తున్నారన్నారు. సోషల్ మీడియాలో తాను పవన్‌కళ్యాణ్‌ను ఏదో అన్నట్లు తప్పుడు ప్రచారం వస్తుందన్నారు. దీన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. అలాంటి మాటలే జరగలేదని, ఎవరో ఏదో రాసి పెడితే ఎలా అంటూ ప్రశ్నించారు.

# సెంట్రల్ స్కాలర్‌షిప్‌కు అర్హులైన విద్యార్థులు రెన్యువల్‌కు దరఖాస్తు చేసుకోవాలి

## ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నుంచి సెంట్రల్ సెక్టార్ స్కాలర్ షిప్ స్కీమ్ ఆఫ్ నేషనల్ స్కాలర్‌షిప్ ఆఫ్ ద మినిస్ట్రీ ఆఫ్ హ్యూమన్ రీసోర్స్ డెవలప్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి దరఖాస్తు చేసుకోవ డానికి అర్హులైన విద్యార్థులు తమ దరఖాస్తులను రెన్యూవల్ చేసుకోవాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. ఇందుకు సంబంధించి అర్హులైన విద్యార్థులు రాష్ట్రంలో 9068 మంది ఉన్నారని కేంద్రం తెలిపిందన్నారు. కానీ వారిలో ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంకు సంబంధించి ఇప్పటి వరకు కేవలం 3148 మంది మాత్రమే సెంట్రల్ స్కాలర్‌షిప్ కోసం తమ దరఖాస్తులను రెన్యూవల్ చేసుకున్నారని తెలిపారు. అర్హులైన మిగిలిన విద్యార్థులు ఇప్పటికీ ఎన్ఎస్‌పీ పోర్టల్‌లో తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేసుకోవడానికి కేంద్ర విద్యా శాఖ అవకాశం కల్పించిందని తెలిపారు. కావున అర్హులైన విద్యార్థులు తమ రెన్యూవల్ దరఖాస్తులను అప్‌లోడ్ చేయాలని సూచించారు.

# హామీలను నెరవేర్చని మాజీ సిఎంపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## మాజీ సిఎం కెసిఆర్, మాజీమంత్రి హరీశ్‌రావులపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి హోదాలో భద్రాచలంలో పర్యటించి ఇచ్చిన హామీలు నెరవేర్చని మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావుపై, తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక హామీలు ఇచ్చి భద్రాచలం వాసులను మోసం చేసిన హరీశ్‌రావులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని భద్రాచలం వాసి పూనెం ప్రదీప్‌కుమార్ సోమవారం భద్రాలం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ .. భద్రాచలం శాసనసభ నియోజకవర్గంలోని భద్రాచలం పట్టణానికి మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రి హోదాలో 2016వ సంవత్సరంలో వచ్చి రామాలయ అభివృద్ధికి రూ.100 కోట్లు, అదేవిధంగా 2022వ సంవ త్సరం జూన్ 17వ తేదీన వరదల సమయంలో భద్రాచలంలో ప్రాంతం గోదావరి ముంపుకు గురికాకుండా కరకట్టల నిర్మాణం కోసం ముంపు కాలనీల పునరావాసం కోసం రూ.1000 కోట్లు తక్షణమే ఇస్తామని, వరద ముంపు నుండి భద్రాచలం రామాలయాన్ని, ఈ ప్రాంత ప్రజలను కాపాడుతానని ఇచ్చిన హామీ నెరవేర్చకుండా మోసం చేశాడని అన్నారు.

అదేవిధంగా తెలంగాణ ఉద్యమ సమయంలో భద్రాచలంలో పర్యటించిన ప్రస్తుత సిద్ధిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే భద్రాచలం జిల్లా కేంద్రంగా చేస్తామన్నారు. ఇతర అనేక హామీలు ఇచ్చి ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఈ ప్రాంత గిరిజన, గిరిజనేతరులను అవమానపరిచారని అసహనం వ్యక్తం చేశారు. అదేవిధంగా డిసెంబర్ 12, 2014లో హైద్రాబాద్‌లో జరిగిన గిరిజన దస్సులో అప్పటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతి పేద గిరిజన కుటుంబానికి మూడు ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వడం జరుగుతుందని, 12 శాతం రిజర్వేషన్‌లను గిరిజనులకు అమలు చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మా ఆదివాసీ బిడ్డలను, ఆదివాసీనైన నన్ను, మా సమాజాన్ని అవమానపరిచాడని ఆవేదన చెందారు.

భద్రాచలం ప్రాంత గిరిజన, గిరిజనేతర ప్రజలను, శ్రీసీతారామచంద్రస్వామి వారిని మోసం చేసి ఇచ్చిన హామీలను నెరవేర్చని వీరిపై తక్షణమే అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# నేటినుంచి టి20ల్లో స్టాప్ క్లాక్ రూల్!



**న్యూఢిల్లీ:** పరిమిత ఓవర్ల క్రికెట్‌కు ఉన్న ఆదరణను కాపాడుతూనే ఈఫార్మాట్లలో వేగం పెంచే దిశగా అడుగులు వేస్తున్న అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఈనెల 12నుంచి పొట్టిఫారానమట్‌లో కొత్త నిబంధన అమలుకు తెచినచంది. విండీస్ ఇంగ్లండ్ జట్లమధ్య ప్రారంభం అయ్యే ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌నుంచి ఐసిసి స్టాప్‌క్లాక్ అనే నిబంధన తెచ్చింది. ఈ నిబంధన వచ్చే ఏడాది ఏప్రిల్ వరకూ ప్రయోగాత్మకంగా అమలులో ఉంటుందని ఐసిసి ఇటీవల వెల్లడించింది. స్టాప్ క్లాక్‌రూల్ పురుషుల వన్డే, టి20 ఫార్మాట్లలో అమలులో ఉంటుంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఓవర్‌కు ఓవర్‌కు మధ్య అధిక సమయం వృధా అవుతుందని భావిస్తున్న ఐసిసి ఈ ఫారానమట్లలో మరింత వేగం పెంచేందుకు ఓవర్‌కు ఓవర్‌కు మధ్య 60 సెకన్లసమయాన్ని మాత్రమే గ్యాప్‌టైమ్‌గా ఫిక్స్ చేసింది. బౌలింగ్ జట్టు ఈసమయంలోపే మరుసటి ఓవర్‌వేసేందుకు బౌలర్‌ను దించాల్సి ఉంటుంది. రెండుసార్లు ఈనిర్దిష్ట వ్యవధి దాటితే మూడోసారికి బౌలింగ్ జట్టుకు ఐదు పరుగులు పెనాల్టీగా విధిస్తారు. ఈ పరుగులు బానయటింగ్ టీమ్ స్కోరుకు చేరతాయి. ఫీల్డ్ అంపైర్లు స్టాప్ క్లాక్‌తో ఈ సమయాన్ని నిర్ధారిస్తారు. నవంబరు 21న అహనమదాబాద్‌లోజరిగిన బోరునడ సమావేశంలో స్లాప్ క్లాక్ నిబంధన అమలుపై ఐసిసి నిర్ణయం తీసుకుంది.

# అండర్19 ప్రపంచకప్ షెడ్యూలు విడుదలచేసిన ఐసిసి



**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా వేదికగా వచ్చే ఏడాది జనవరి 19నుంచి ఫిబ్రవరి 11వరకూ జరిగే అండర్19 క్రికెట్ ప్రపంచకప్ 2024 షెడ్యూలును ఐసిసివిడుదలచేసింది. ఈ మెగా టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్‌జనవరి 20న తమ తొలిమ్యాచ్ ఆడుతుంది. బ్లోంఫొటీన్ వేదికగా జరిగే ఈమ్యాచ్‌లో యంగ్ ఇండియా బంగ్లాదేశ్‌తో తలపడుతుంది. ఆ తర్వాత భారత్ జనవరి 25,28 తేదీల్లో ఐర్లాండ్, అమెరికా జట్లతో తమ తొలి రౌండ్ మానయచ్‌లు ఆడుతుంది. జనవరి 19న జరిగే టోర్నీ ఆరంభ మ్యాచ్‌లో ఐర్లాండ్, యుఎస్‌ఎ జట్లు తలపడతాయి. 16 జట్లు నాలుగుగ్రూపులుగా విభజించిన ఈటోర్నీలో మొత్తం 41 మ్యాచ్‌లు జరుగుతాయి. గ్రూప్ ఏలో భారత్, బంగ్లాదేశ్, ఐర్లాండ్, యుఎస్‌ఎ జట్లు ఉండగా గ్రూప్‌బిలో ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్,స్కాట్లాండ్ జట్లు, గ్రూప్‌సిలో ఆస్ట్రేలియా, శ్రీలంక, జింబాబ్వే, నమీబియా జట్లు గ్రూప్‌డీలో ఆఫ్ఘనిస్తాన్,పాకిస్థాన్,న్యూజిలాండ్,నేపాల్ జట్లు పోటీపడనున్నాయి. తొలుత ఈటోర్నీని శ్రీలంకలో నిర్వహించాలని ఐసిసి భావించింది.అయితే ఆదేశ క్రికెట్‌బోర్డులో నెలకొన్న అనిశ్చితి కారణంగా ఐసిసి వేదికను దక్షిణాఫ్రికాకు మార్చింది.

# విరుష్క బంధానికి ఆరేళ్లు!



**ముంబయి:** విరాట్‌కోహ్లీ అనుష్కశర్మ అంటే ప్రపంచక్రికెట్‌లో పరిచయం అక్కర్లేని జంట. ఇద్దరూ వివాహ బంధంతో ఒక్కటయి నేటికి ఆరేళ్లు పూర్తయ్యాయి. ఇద్దరిప్రేమకు ప్రతిరూపంగా 2021 జనవరి 11న వీరికి వామికా కుమార్తె జన్మించింది. 2013లో ఒక షాంపూయాడ్‌లో మొదటిసారికలుసుకున్నారు. అప్పటినుంచి మంచి మిత్రులుగా కొనసాగారు. తర్వాత వీరిద్దరి మైత్రి ప్రేమగా మారింది. కొన్నినెలలపాటు ఈ ప్రేమజంట విహరించింది. చివరకు ఇరుకుటుంబాలను ఒప్పించి పెద్దల ఆశీర్వాదంతో 2017 డిసెంబరు 11న వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్‌తో వివాహ బంధంలోకి ప్రవేశించారు. నేటితో ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా జంటకు సంబంధించిన ఫోటోలు విడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. ఇద్దరిఫ్యాన్స్‌తోపాటు కోహ్లీ దంపతులకు శుభాకాంక్షలు కూడా వెల్లువెత్తాయి. ఇపుడు విరుష్క జంటపేరు నెట్టింట్లో జోరుగాట్రెండింగ్‌లో ఉంది. ఐపిఎల్‌ఫ్రాంచైజీ రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుకూడా విరుష్క దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపింది.

# ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌గా ట్రావిస్ హెడ్




**దుబాయి:** వనేనడప్రపంచకప్‌లో అదరగొట్టిన ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ నవంబరు నెలకుగాను ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డుకు ఎంపికయానయరు. భారత పేసర్ మహ్మద్‌షమీ ఆసీస్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్‌లు కూడా ఈ అవార్డురేసులో ఉండగా చివరకు హెడ్ విజేతగా నిలిచాడు. 2023 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా ఛాంపియన్‌గా నిలవడంలో ట్రావిస్ కీలక పాత్రపోషించాడు. చేతికి వేలి గాయం కారణంగా టోర్నీలో మొదటి సగం మానయచ్‌లకు దూరంగా ఉన్నా తర్వాత జట్టులో కీలకంగా మారాడు. ముఖనయంగా సెమీ ఫైనల్ ఫైనల్ మ్యాచ్‌ల్లో అద్భుతంగా ఆడాడు. సెమీస్‌లో దక్షిణాఫ్రికాపై 62 పరుగులుచేసి ఆతడు తుదిపోరులో కూడా సత్తా చాటాడు. భారత్ ఇన్నింగ్స్‌లో కీలకమైన రోహిత్‌శర్మ క్యాచ్‌ను అందుకున్నాడు. 241 పరుగుల లక్ష్యఛేదనలో 47/3 స్కోరుతో కష్టాల్లో పడిన ఆసీస్‌ను ట్రావిస్ హెడ్ 120 బంతుల్లో 137 పరుగులుచేసి ఆదుకున్నాడు. దీనితో ఏడు ఓవర్లుమిగిలి ఉండగానే ఆస్ట్రేలియా విజయం సాధించింది. మహిళల క్రికెట్‌లో బంగ్లాదేశ్ యువ స్పిన్ సంచలనం నహిదా అక్తర్ నవంబరునెలకుగాను ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డుకు ఎంపికైంది. ఈ అవార్డును గెలుచుకున్న మొట్టమొదటి బంగ్లాదేశ్ మహిళాక్రికెటర్‌గా రికార్డు సృష్టించింది. బంగ్లా టాప్ ఆర్డర్ బ్యాటర్ ఫర్గానా పాక్ స్పిన్నర్ సాదియా ఇక్బాల్‌ను వెనక్కినెట్టి, నహీదా ఈఅవార్డును సాధించింది.

# భారత్‌తో ఐదు టెస్ట్‌మ్యాచ్‌లకు ఇంగ్లండ్ జట్టు రెడీ




**ముంబయి:** భారత్‌లో వచ్చే ఏడాది జనవరి 25నుంచి మార్చి 11 వరకూ జరిగే ఐదు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌కోసం 16 మంది సభ్యుల జట్టును ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు ప్రకటించింది. ఈజట్టుకు సారధిగా బెన్‌స్టోక్స్‌ను ఎంపికచేసిన ఈసిబీ ముగ్గురు అన్‌క్యాప్డ్ ప్లేయర్లకు ఛాన్స్ ఇచ్చింది. పేస్‌బౌలర్ గస్ అట్కిన్సన్, ఆఫ్ స్పిన్నర్ టామ్ హార్లీ, ఆఫ్ స్పిన్నర్ షోయబ్‌బషీర్‌లకు ఛాన్స్ ఇచ్చింది. గాయం కారణంగా గత కొంతకాలంగాజట్టుకు దూరంగా ఉన్న జాక్ లీచ్ భారత్‌తో సిరీస్‌తో టెస్ట్‌క్రికెట్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వఉన్నాడు. ఈ సిరీస్‌కోసం భారత జట్టునుప్రకటించాల్సి ఉంది. జట్టుపరంగా బెన్‌స్టోక్స్, రెహాన్ అహ్మద్, జేమ్స్ ఆండర్సన్,గస్ అట్కిన్సన్, జానీ బెయిర్‌స్టో, షోబయ్ బషీర్, హ్యారీబ్రూక్, జాక్ నరకాలే,బెన్‌డకెట్, బెన్‌ఫోక్స్, టామ్ హార్లీ, జాక్ లీచ్, ఒల్లీపోప్,ఓలీ రాబిన్సన్, జోరూట్, మార్క్‌వుడ్‌లు ఎంపికయానయరు. తొలిటెస్టు జనవరి 25నుంచి 29వరకూ హైదరాబాద్‌లోను, రెండో టెస్ట్ ఫినరబవరి 2నుంచి ఆరువరకూ విశాఖలోను, మూడవ టెస్టు ఫిబ్రవరి 15నుంచి 19వరకూ రాజ్‌కోట్‌లోనూ నాలుగో టెస్ట్ ఫిబ్రవరి 23నుంచి 27వరకూ రాంచీలోను, ఐదో టెస్ట్ మార్చి 7-11వరకూ ధర్మశాలలోను జరుగుతాయి.

# సెలెక్టర్ కావడంకోసం అన్నిఫార్మాట్లకు గుడ్‌బై



**కరాచి:** వన్డేప్రపంచకప్‌లో పాకిస్థాన్‌క్రికెట్ జట్టు దారుణంగా పేలవ ప్రదర్శన ఇచినచంది. లీగ్‌స్టేజ్‌కే పరిమితం కావడంతో పాక్‌క్రికెట్ బోర్డు ప్రక్షాళనకు దిగింది. బాబర్ ఆజమ్ తన కెప్టెన్సీకి రాజీనామాచేసాడు. సెలక్షన్ కమిటీనికూడా పిసిబి మార్చేసింది. అయితే సెలక్షన్ కమిటీలోకి సభ్యుల ఎంపికపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. ఫిక్సింగ్ ఆరోపణలతో శిక్ష అనుభవించిన మాజీ కెప్టెన్ సల్మాన్‌భట్‌ను తీసుకోవడం మాజీలకు నచ్చలేదు. తాజాగా ఒక ఆటగాడు సెలక్షన్ కమిటీలోకి వచ్చేందుకు అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. 38 ఏళ్ల అసద్ షాఫిక్ అన్ని ఫార్మాట్లక్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. దీనితో ఆతడిని సెలక్టర్‌గా నియమించేందుకు పిసిబికి సులువయింది. మైదానంలోకి రావాలన్న ఆసక్తి తగ్గుతున్నదని, అంతర్జాతీయ క్రికెట్‌కు ఫిట్‌నెస్ కూడా ఉండాలి. దీనితో వీడ్కోలు పలకాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపాడు. జాతీయ జట్టు సెలక్టర్‌గా బాధ్యతలుచేపడుతుండటం ఆనందంగా ఉందని, కఠినమైన సవాళ్లను ఎదుర్కొనాల్సి వస్తున్నదని, వాటన్నింటికీ సిద్ధంగా ఉంటానని అసద్ చెప్పాడు. జట్టునుంచి 2020లో తప్పించిన తర్వాత దేశవాళీ క్రికెట్‌లో ఆడటం ఆపలేదు. జట్టులో అవకాశం వస్తుందన్న ఆశతో ఉన్నానని అన్నాడు. ఇప్పటికే నా వయసు 38 ఏళ్లని క్రికెట్‌నుంచి పక్కకు వైదొలగాలని ఇతరులనుంచి చెప్పించుకోవడంకంటే ఆనిర్ణయమే బెటర్ అనిపించింది. 2010లో స్పాట్ ఫిక్సింగ్ ఉదంతం పాక్‌క్రికెట్‌కు క్లిష్టమైన రోజులని అన్నాడు. మిస్బా నాయకత్వంలో పాక్‌క్రికెట్‌కు క్లీన్ ఇమేజ్ దక్కిందని గర్వంగా చెపుతానని అన్నాడు. అసద్ పాక్ తరపున 77 టెస్టులు, 60 వన్డేలు, 10 టి20లు ఆడాడు. మూడు ఫార్మాట్లలో కలిపి ఆరువేలకుపైగా పరుగులు సాధించాడు.

# ఆపిల్‌కు మరో ఎగ్జిక్యూటివ్ గుడ్‌బై!



**వాషింగ్టన్, డిసెంబరు 11:** అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం ఆపిల్ నుంచి మరో కీలక ఎగ్జిక్యూటివ్ వైదొలగనున్నట్లు తెలిసింది. ఐఫోన్, ఆపిల్ వాచ్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన టాంగ్ టాన్, కంపెనీ నుంచి నిష్క్రమించనున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఫిబ్రవరి నుంచి ఆయన అందుబాటులో ఉండక పోవచ్చునని విశ్వసనీయ వర్గాలను ఉలంకిస్తూ నివేదిక వెలువడింది. టాంగ్ టాన్ నిష్క్రమణ ఆపిల్‌కు పెద్ద ఎదురుదెబ్బగా పలువురు టెక్ నిపుణులు అభివర్ణిస్తున్నారు. ప్రస్తుతం కంపెనీలో ఆయన ప్రొడక్ట్ డిజైన్ విభాగానికి ఉపాధ్యక్షుడి హోదాలో పనిచేస్తున్నారు. ఆపిల్ ఉత్పత్తుల విక్రయాల్లో ఐఫోన్, ఆపిల్ వాచ్‌లదే కీలక వాటా. కంపెనీ ఆదాయంలో దాదాపు సగం వీటి అమ్మకాల నుంచే వస్తోంది. టాంగ్ టాన్ వీటి రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. అలాగే ఎయిర్‌పాడ్స్ డిజైన్‌లోనూ ఆయన తోడ్పాటు చాలా ముఖ్యమైందని కంపెనీ వర్గాలు తెలిపారు. ఆయన కృషి వల్లే కంపెనీ వృద్ధిలో వాచ్, ఎయిర్‌పాడ్స్ కీలకంగా మారాయని వెల్లడించాయి. టాంగ్ టాన్ నేతృత్వంలోని ప్రొడక్ట్ డిజైన్ విభాగం ఉత్పత్తుల ఫీచర్లను నిర్ణయించడంలో చాలా కీలకంగా వ్యవహరించేదని కంపెనీలోని కొందరు వ్యక్తులు తెలిపారు. వాటి ఆకారం, లుక్ దగ్గరి నుంచి ఇంజినీరింగ్ వరకు అన్నీ టాంగ్ బృందమే నిర్ణయించేదని పేర్కొన్నారు. టచ్ ఐడి, ఫేస్ ఐడి, డిస్‌ప్లే వంటి హార్డ్‌వేర్ టెక్నాలజీస్ విభాగాధిపతి స్టీవ్ హోటెలింగ్ కూడా కంపెనీ నుంచి బయటకు వెళుతున్నారని తెలిపింది. ఇలా తక్కువ వ్యవధిలోనే ఇద్దరు ఉన్నతోద్యోగులు వైదొలగడం ఆపిల్‌కు పెద్ద ఎదురుదెబ్బ అని పలువురు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.


# 70వేలకు చేరుకున్న సెన్సెక్స్

**ముంబై, డిసెంబరు 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఆద్యంతం తీవ్ర ఊగిసలాట మధ్య చలించాయి. చివరకు లాభాలతో ముగిసాయి. రెండు ప్రధాన సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ సోమవారం కూడా సరికొత్త జీవన కాల గరిష్టాలకు చేరాయి.



ఉదయం సానుకూలంగా ప్రారంభమైనప్పటికీ, గరిష్టాల వద్ద లాభాల స్వీకరణతో సూచీలు తీవ్ర ఒడుదుడుకుల్లో కదలాడాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలూ మార్కెట్లపై ప్రభావం చూపాయి. ఉదయం సెన్సెక్స్ 69,925.63 పాయింట్ల వద్ద సానుకూలంగా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 70,057.83 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్టానికి చేరింది. ఈ సూచీ 70వేల కీలక మైలురాయిని దాటడం ఇదే తొలిసారి. చివరకు సెన్సెక్స్ 102.93 పాయింట్లు పెరిగి 69,928.53 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 27.70పాయింట్లు పెరిగి 20,997.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.39 వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, యుపిఎల్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఆటో, అదానీపోర్ట్స్, ఎల్‌టిఐఎమ్, ఐటిసి, కోల్ ఇండియా, ఎన్టీపీసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, గ్రాసిమ్ ఇండియా, టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హిండాల్కో, ఏసియన్ పెయింట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో డాక్టర్ రెడ్డీస్, యాక్సిస్ బ్యాంకు, సిప్లా, ఐషర్‌మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బిపిసిఎల్ , ఒఎన్‌జిసి, హిందుస్థాన్ యూనిలీవర్, విప్రో, మారుతి సుజుకి, బజాజ్ ఫిన్ సర్వ్, దివీస్ ల్యాబ్స్, అపోలో హాస్పిటల్, బ్రిటానియా, సన్‌ఫార్మా వంటి కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇటీవల స్టాక్ ఎక్చేంజీల్లో లిస్ట్ అయిన 'ఇండియన్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ' పేరు విలువ సోమవారం బిఎస్‌ఇలో 20శాతంర్యాలీ చేసి రూ.85.02 వద్ద అప్పర్ సర్క్యూట్‌కి చేరింది. ఐపిఒ ఇష్యూ ధర రూ.32తో పోలిస్తే షేరు విలువ ఇప్పటి వరకు 165శాతం పెరగడం విశేషం. పిఎం కుసుమ్ పథకం కింద రుణాలిచ్చేందుకు ఐఆర్ఇడిఎ ప్రత్యేకంగా ఓ్రిటైల్ డివిజన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడమే ఈ ర్యాలీకి కారణంగా తెలుస్తోంది.

# డాలర్ల ట్రేడింగ్‌కు ఆర్‌బిఐ రెడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** దేశీ ఆర్థిక వ్యవస్థను నిర్వహించడంలో ఆర్‌బిఐ పాత్ర ఎనలేనిది. పలు ఆర్థిక సంస్థలను నియంత్రిస్తూ, ఇండియాను వృద్ధిపథంలో నడిపించడానికి అలుపెరుగని పోరాటం చేస్తుంది అనడంలో సందేహం లేదు. అయితే కొన్ని నిర్ణయాలు కఠినతరమైనా, క్లిష్ట పరిస్థితుల్లో తీసుకోక తప్పడం లేదు. స్వదేశీ సంస్థలను కంట్రోల్ చేయడమే కాకుండా విదేశీ మారక ద్రవ్యాన్ని కూడా ఆర్‌బిఐ నియంత్రిస్తూ ఉంటుంది. ఆర్థిక వ్యవస్థలో విదేశీ కరెన్సీ సర్క్యులేషన్ రిజర్వ్ బ్యాంకు కనుసన్నల్లోనే జరుగుతుంది. సాధ్యమైనంత వరకు వాటిని ఖర్చుపెట్టడాన్ని అడ్డుకుంటూ, విదేశీ ద్రవ్య నిల్వలు పెంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తుంది. అయితే అనుకోని పరిస్థితుల్లో రూపాయి విలువ క్షీణిస్తున్న సమయంలో మాత్రం వెంటనే రంగంలోకి దిగుతుంది. సరిగ్గా ఇప్పుడు అదే చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. డాలరుతో పోలిస్తే భారత్ కరెన్సీ విలువ జీవిత కాల కనిష్టానికి చేరింది. దీంతో రూపీ నష్టాన్ని పరిమితం చేసేందుకు యుఎస్ డాలర్లను ఆర్‌బిఐ విక్రయించాలని చూస్తున్నట్లు మీడియా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఆ పని చేయవచ్చని వ్యాపార వర్గాలు భావిస్తున్నాయి. ఇదే సమయంలో సోమవారం చాలా ఆసియా కరెన్సీలు క్షీణించగా, రూపీ నష్టాలు అదుపులోకి వస్తాయని భావించే వారూ ఉన్నారు. గతంలో నవంబరు 10న 83.42 వద్ద రూపాయి జీవితకాల కనిష్టాన్ని నమోదుచేసింది. అయితే ఈ స్థాయి వద్ద రూపాయి విలువను ఆర్‌బిఐ కాపాడే ప్రయత్నం చేస్తుంటుంది అని ఓ ప్రైవేట్ బ్యాంకుకు సంబంధించిన విదేశీ మారక ద్రవ్య ప్రతినిధి తెలిపారు.

# దిగిరానున్న ఉల్లి ధరలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** పెరిగిన ఉల్లి ధరలు త్వరలోనే దిగొస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. జనవరిలో కిలో ఉల్లి ధర రూ.40 దిగువకు చేరుతుందని ఆశిస్తున్నట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం కిలో ఉల్లి సగటు ధర రూ.57.02గా ఉంది. ఇటీవలి కాలంలో ఉల్లి ధరలు బాగా పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం గత వారం కీలక నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. ఉల్లి ఎగుమతులను వచ్చే యేడాది మార్చి వరకు నిషేధించింది. దేశంలోని అనేక ప్రాంతాల్లో కిలో ఉల్లి ధర రూ.80 దాటింది. మండీల్లో రూ.60పైనే పలుకుతోంది. దీంతో కేంద్రం రంగంలోకి దిగి చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ధరలు ఎప్పుడు దిగొస్తాయని మీడియా అడిగిన ప్రశ్నకు బదులిస్తూ రోహిత్ కుమార్ సింగ్ పై విధంగా స్పందించారు. 'కొంతమంది కిలో ఉల్లి ధర రూ.100 దాటుతుందని అంటున్నారు. కానీ రూ.60 దాటదని మేం చెబుతూ వస్తున్నాం. సోమవారం ఉదయం దేశవ్యాప్తంగా సగటు ధర రూ.57.02గా ఉంది. ఇది రూ.60 దాటదు. ఎగుమతులపై నిషేధం వల్ల రైతులపై ఎలాంటి ప్రభావం ఉండదు. కొంతమంది వ్యాపారులు బంగ్లాదేశ్, భారత్ మార్కెట్ల మధ్య ఉన్న ధరల వ్యత్యాసాన్ని సాకుగా చూపి రైతులను మధ్యపెడుతు న్నారు. దీని వల్ల వ్యాపారులే నష్టపోతారు' అని రోహిత్ కుమార్ సింగ్ అన్నారు. జులై నుంచి ఉల్లి ధర పెరుగుదల రేటు రెండంకెల్లో నమోదవుతోంది. అక్టోబర్‌లో ఇది 42.1 శాతం వద్ద నాలుగేళ్ల గరిష్టానికిచేరింది. ఈ యేడాది ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 4 మధ్య దేశం నుంచి 9.75 లక్షల టన్నుల ఉల్లి ఎగుమతి అయింది. బంగ్లాదేశ్, మలేషియా, యుఎఇ మన ఉల్లిని అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో ఉల్లి సాగు విస్తీర్ణం తగ్గిందనే వార్తలు వెలువడిన ప్పటి నుంచి దేశంలో ధరలు పెరుగుతూ వస్తున్నాయి. దీన్ని కట్టడి చేయడం కోసమే కేంద్రం పలు చర్యలకు ఉపక్రమించింది.



# కొత్త వ్యాపారంలోకి కోకా-కోలా..

**వాషింగ్టన్, డిసెంబరు 11:** అమెరికాకు చెందిన దిగ్గజ బెవరేజెస్ తయారీ సంస్థ కోకా-కోలా భారత మార్కెట్లపై భారీగా దృష్టిసారించింది. ఈ క్రమంలో అనేక కొత్త ఉత్పత్తులను విడుదల చేస్తోంది. కోకా-కోలా ఇండియా తాజాగా ఆల్కహాలిక్ బెవరేజెస్ మార్కెట్లోని వ్యాపారాన్ని టార్గెట్ చేసింది. దీనికి ముందు దేశంలో టీ బ్రాండ్ విడుదల చేసింది. అయితే ప్రస్తుతం లెమన్-డౌ ఉత్పత్తి పైలట్ టెస్టింగ్‌తో ఆల్కహాల్ మార్కెట్లోకి దూసుకుపోవాలని నిర్ణయించింది. రెడీ టు డ్రింక్ ఆల్కహాల్ విభాగంలో వ్యూహాత్మక విస్తరణపై కంపెనీ దృష్టిసారించింది. లెమన్-డౌ భారతదేశంలో కోకా-కోలా మొట్టమొదటి ఆల్కహాలిక్ పానీయాల సమర్పణను సూచిస్తుంది. కంపెనీ తొలుత దీనిని గోవా, మహారాష్ట్రలోని కొన్ని




ప్రాంతాల్లో పైలట్ విక్రయాలను మొదలుపెట్టింది. ఆల్కహాలిక్ కాక్‌టైల్ లెమన్-డౌ దీనికి 'చుహై' అని కూడా పిలుస్తారు. ఇది జపాన్ నుంచి ఉద్భవించింది. భారతీయ ఆల్కహాల్ పంపిణీ, తయారీ రంగాలలోని సంక్లిష్టతలను గుర్తిస్తూ, కోకాకోలా భారీ నియంత్రణ, పన్నుల కారణంగా క్రమంగా మార్కెట్లోకి ప్రవేశించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

## వాణిజ్యం

# స్టాక్ మార్కెట్లలో అదానీ దూకుడు..

**ముంబై, డిసెంబరు 11:** ఈ యేడాది ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న అదానీ గ్రూప్ ఎట్టకేలకు తిరిగి నిలదొక్కుకోగలిగింది. అంతర్జాతీయ స్థాయిలో భారీ పెట్టుబడులను ఆకర్షిసూనత, ముందుకు దూసుకువెళ్తోంది. తాజాగా తమ కంపెనీల భవిష్యత్ ప్రణాళికను గ్రూప్ చైర్మన్ గౌతమ్ అంబానీ వెల్లడించారు. మల్టీ బిలియనీర్ గౌతమ్ అదానీ కంపెనీల ర్యాలీ స్టాక్ మార్కెట్లో కొనసాగుతోంది. దేశంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం వివిధ రంగాల్లో తమ కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టనున్నట్లు గౌతమ్ అదానీ తెలిపారు. మొత్తం 7 లక్షల కోట్ల మేర ఇన్వెస్ట్ చేయాలని చూస్తున్నట్లు చెప్పారు. రాబోయే 10యేళ్లలో ఎనర్జీ సొల్యూషన్స్‌లో భారీగా పెట్టుబడి పెట్టేందుకు తమ ప్రణాళికను



ఇటీవల ప్రకటించారు. ఈ మేరకు స్టాక్ ఎక్చేంజీ ఫైలింగ్‌లో వివరాలు వెల్లడించారు. పర్యావరణ హితంగా తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని చూస్తున్నట్లు చెప్పారు. 2025 నాటికి కార్బన్-న్యూట్రల్ పోర్ట్ కార్యకలాపాలను జాతీయ ప్రమాణంగా సెట్ చేస్తామని ఎక్స్‌లో తెలిపారు. '2040 నాటికి ఎపిసెజ్‌ను నికర జీరోగా నిలపాలని భావిస్తున్నాం. పర్యావరణ అనుకూల పరివర్తనలో భాగంగా అన్ని క్రేన్లను విద్యుదీకరించడం, డీజిల్ ఆధారిత వాహనాలను బ్యాటరీ బేస్డ్ ఐటివిలుగా మార్చడం వంటి చర్యలు తీసుకోనున్నాం. ఇందుకుఅదనంగా 1000ఎండబ్ల్యూ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని ఇన్‌స్టాల్ చేయాలని చూస్తున్నాం'అని సోషల్ మీడియా పోస్ట్‌లో వెల్లడించారు. గుజరాత్‌లోని కచ్ వద్ద తమ సంస్థ అభివృద్ధి చేస్తున్న ప్రపంచంలోని అతిపెద్ద గ్రీన్ ఎనర్జీ పార్క్‌కు సంబంధించిన ప్రణాళికలను కూడా ఆయన పంచుకున్నారు. ఎడారిలో 726 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో చేపట్టనున్న ఈప్రాజెక్ట్, అంతరిక్షం నుంచి కూడా కనిపిస్తుందన్నారు. 20 మిలియన్ల గృహాలకు కరెంట్ సరఫరా చేసేవిధంగా 30జిడబ్ల్యూ విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు చెప్పారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14